www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

శనివారం | 19-8-2017 | పేజీలు: 14 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 125 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, కృష్ణపక్షం; తిథి: ద్వాదశి ఉ. 7.18, త్రయోదశి తె. 4.38 వరకు; నక్షత్రం: పునర్వసు రా. 7.09 తదుపరి పుష్యమి వర్జ్యం: ఉ. 8.06-9.34, మ. 2.33-4.02; దుర్ముహూర్తం: ఉ. 6.03-6.53; అమృతఘడియలు: సా. 4.57-6.25; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.03; సూర్యాస్తమయం: 6.35 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

• సముద్రంలా ఆలమట్టి..



రెండు చోట్లా ప్రవహించేంది కృష్ణమ్మే! కానీ ఒక చోట పరవళ్లు తొక్కుతూ సముద్రాన్ని తలపిస్తున్న కృష్ణానది... మరో చోట వెలవెలబోతూ ఎడారిలా కనిపిస్తోంది. కర్ణాటకలో కృష్ణానదిపై నిర్మించిన ఆలమట్టి ప్రాజెక్టు నిండుకుండను తలపిస్తోంది. 129 టీఎంసీల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో 128.17 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది. మరోపక్క.. మన శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు నీరు లేక వెలవెల బోతున్నాయి.

కంటైనర్‌పై కలకలం

నంద్యాల బరిలో వైసీపీ హైడ్రామా

- సీఎం కోసం వెళ్తున్న ప్యాంట్రీ కార్
- ఆహార పదార్థాలు, సామగ్రి తరలింపు
- అందులో వంద కోట్లున్నాయన్న వైసీపీ
- వాహనం అడ్డుకుని అక్కడే బైఠాయింపు
- తనిఖీ చేయాల్సిందేనని నేతల పట్టు
- తాళం పగలగొట్టి సిబ్బంది తనిఖీలు
- చివరికి లోపల ఏమీ లేదని నిర్ధారణ
- వైసీపీ హల్‌చల్‌పై తెలుగుదేశం గుస్సా
- విపక్ష నేత జగన్‌పై చర్యలకు డిమాండ్



సీఎం ఫుడ్ కంటైనర్‌ను తనిఖీ చేస్తున్న పోలీసులు

అమరావతి/కర్నూలు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నంద్యాల రాజకీయం రోజురోజుకూ రాజుకుంటోంది. ఓటింగ్ తేదీ దగ్గరకొచ్చేకొద్దీ 'నోటింగ్' వ్యవహారం రచ్చకెక్కుతోంది. శుక్రవారం తెల్లవారుజామున నుంచి రాత్రి దాకా ఒకదానిని మించి మరొక డ్రామా నడిచింది. ఓటర్లకు డబ్బు పంచుతున్నారని శుక్రవారం ఉదయాన్నే వైసీపీకి చెందిన 47 మందిని పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై ఇరు పార్టీలకు చెందిన నేతల మధ్య విమర్శలు, వాదోపవాదాలు సాగుతుండగానే... రాత్రి మరో హైడ్రామాకు తెర లేచింది. "సీఎం ఇంటి నుంచి నంద్యాలకు కోట్లకు కోట్లు డబ్బు తరలిస్తున్నారు. అదిగో కంటైనర్! వెంటనే పట్టుకోండి" అంటూ వైసీపీ నేతలు హల్‌చల్ సృష్టించారు. అమరావతి నుంచి నంద్యాలకు వెళ్తున్న ఏపీ-16 జడ్ 0363 నంబరు ఫుడ్ కంటైనర్‌ను నంద్యాలకు 18 కిలోమీటర్ల దూరంలో... గాజులపల్లె మెట్ట వద్ద అడ్డుకున్నారు. అందులో ముఖ్యమంత్రి వందకోట్లకు పైగా డబ్బు పంపిస్తున్నారంటూ రోడ్డుపై బైఠాయించారు. నినాదాలు

మిగతా 11వ పేజీలో...

సీఎం భద్రతతో ఆటలా?

తప్పుడు సమాచారం ఎవరిచ్చారు?.. ఫిర్యాదుకు నిఘా విభాగం నిర్ణయం

11


వేడెక్కిన ప్రచారం

నంద్యాలలో నేడు, రేపు సీఎం చంద్రబాబు పర్యటన

11

కొనసాగుతున్న జగన్ ప్రచారం

జోరుగా కాంగ్రెస్ పాదయాత్రలు



ఏడాదిలో అంతటా ఎల్ఈడీలే

13 వేల గ్రామాల్లో 40 లక్షల వీధి దీపాలు లక్ష్యం

14

'సెట్' అయిన కౌన్సెలింగ్

షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి

ఈనెల 28 నుంచి పీజీఈసెట్

సెప్టెంబర్ 2 నుంచి పీఈసెట్, 4 నుంచి ఎడ్‌సెట్ కౌన్సెలింగ్

బీసీఐ జాబితా రాగానే లాసెట్‌కూ

14

హాఫ్ పే లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్!

'స్థానిక' టీచర్లకు తీపి కబురు

14

ఆర్టీసీ కార్మికులకు సమైక్య లీవు

ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

'ఔట్ సోర్సింగ్'కూ 1న జీతాలు

14

'తుంగ'లో దొంగాట

- తుంగ బేసిన్‌లో కర్ణాటక జల దోపిడీ
- ప్రాజెక్టు ఎగువన భారీగా లిఫ్టులు
- అదనంగా 90 టీఎంసీల వాడకం
- మనకు నికర జలాలకూ దిక్కులేదు
- శ్రీశైలం, సాగర్ ప్రాజెక్టులు వెలవెల

అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): కృష్ణా జలాలను కర్ణాటక ఒడిసిపట్టేస్తోంది. తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలను పణంగా పెట్టి జలదోపిడీకి పాల్పడుతోంది. కృష్ణా నదిపై ఉన్న ఆ రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ నీటితో కళకళలాడుతున్నా తెలుగురాష్ట్రాలకు చుక్క నీటిని వదలడం లేదు. ఆలమట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు ఎగువ, దిగువన పెద్ద ఎత్తున లిఫ్టులు

మిగతా 2వ పేజీలో...

• చెలరేగిన వరాహాలు

వృద్ధురాలిని కిందపడేసి.. స్వైరవిహారం



మదించిన వరాహాలు పైకి లంఘించాయి. కిందపడేసి, కోరపళ్లతో కొరికి, కండని బయటకులాగేశాయి. ఎముక లగూడులాంటి శరీరంతో పోరాడలేక..వాటి దాడికి నిస్సహాయంగా ఎర అయ్యిందా పండుటాకు. నెల్లూరు జిల్లా కావలిలో కలవరపెట్టిన దారుణమిది!



2



వర్షంలోనే పోలవరం ప్రాజెక్టును సందర్శించిన పార్లమెంటరీ కమిటీ సభ్యులు

నవ్యాంధ్రకు పోల'వరమే'

- ఏపీ నీటి నిర్వహణ భేష్.. సీఎం చర్యలు ఆదర్శప్రాయం
- 2019కి సమృద్ధిగా సాగునీరు..పార్లమెంటరీ కమిటీ ప్రశంసలు
- 2 రోజుల పర్యటనకు రాష్ట్రానికి .. బాబుతో కమిటీ సభ్యుల భేటీ
- పోలవరం, పట్టిసీమ పనుల సమీక్ష.. జరుగుతున్న తీరుపై సంతృప్తి

అమరావతి/పోలవరం, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టుతో నవ్యాంధ్ర దశ..దిశ మారిపోతుందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ హుకుం సింగ్ వ్యాఖ్యానించారు. ఇదే వేగంతో పనులు కొనసాగితే 2019కి ప్రాజెక్టు పూర్తవుతుందని, అప్పటికి దేశంలో ఎక్కడైనా నీటి ఎద్దడి ఉంటుందేమో కానీ ఏపీకి మాత్రం పోలవరం ద్వారా సమృద్ధిగా సాగు నీరు

మిగతా 2వ పేజీలో...



ఇన్ఫోసిస్‌కు కుదుపు

సీఈవో సిక్కా రాజీనామా

- వ్యక్తిగత దాడి భరించలేకేనని లేఖ
- నారాయణమూర్తిని తప్పుబట్టిన బోర్డు
- 52 వారాల కనిష్ఠ స్థాయికి ఇన్ఫీ షేరు
- రూ.22 వేల కోట్ల సంపద ఆవిరి

ప్రతిష్ఠాత్మక ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్‌లో ముసలం పుట్టింది. సంస్థ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి, సీఈవో సిక్కా నడుమ గత కొంతకాలంగా సాగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం ఒక్కసారిగా భగ్గుమంది. సంస్థ నుంచి నిష్క్రమిస్తున్నట్లు సిక్కా ప్రకటించారు. తాజా పరిణామాలకు నారాయణమూర్తే బాధ్యుడని బోర్డు నిందించింది. దీనిపై సరైన సమయంలో స్పందిస్తానని మూర్తి ప్రకటించారు.

13

బేరం కుదిరితే.. జాబొచ్చినట్టే!



- ఎయిడెడ్ స్కూళ్లలో యథేచ్ఛగా పోస్టుల వేలం
- అటెండర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ పోస్టు వరకు బేరాలే
- 8 నుంచి 25లక్షలు వసూలు
- కరస్పాండెంట్లతో విద్యాశాఖ అధికారుల కుమ్మక్కు
- ప్రహసనంగా కమిటీలు,పరీక్షలు

అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఎయిడెడ్ స్కూల్లో ఉద్యోగం కావాలా? విద్యార్హతలు, మెరిట్‌లతో పనేలేదు. ఇక్కడ అందరికీ ఒకటే సూత్రం. ఎంత ముట్టజెప్పగలరనేదే ప్రధాన అర్హత. ఈ మొత్తాన్నిబట్టే పోస్టు స్థాయి మారుతుంది. రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో బోధన, బోధనేతర పోస్టుల అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. అటెండర్ నుంచి స్కూల్ అసిస్టెంట్ స్థాయి వరకు అన్ని రకాల పోస్టులను వేలంపెట్టి మరీ విక్రయిస్తున్నారు. ఒక్కో కేటగిరీకి ఒక్కో రకమైన రేటును నిర్ణయించుకొని మరీ జేబులు నింపుకుంటున్నారు. కనిష్ఠంగా రూ.8 లక్షలతో ప్రారంభించి గరిష్ఠంగా రూ.25 లక్షల వరకు బేరసారాలు కుదుర్చుకుంటున్నట్లు తెలుస్తోంది. బేరం కుదరగానే రూ.5 లక్షలు

మిగతా 14 వ పేజీలో...

పదోన్నతి కావాలా.. మరి మాకేంటి?

50వేలు సమర్పిస్తేనే ఫైలు కదిలేది

ఎయిడెడ్ టీచర్ల నుంచి విద్యా శాఖ సిబ్బంది వసూళ్లు

14



ప్రకృతి పరవశం



నీటిని ముద్దాడేందుకా... అన్నట్లుగా దిగి వస్తున్న మేఘమాల! చుట్టూ పచ్చటి కొండలు... నీటిపై పడవల సయ్యాటలు! తాడిపూడి జలాశయం సుందర దృశ్యమిది!

అలా అలా వంపులు తిరిగిన పిల్ల కాల్వ... పచ్చదనానికి నిర్వచనంలా రకరకాల పైరు పంటలు... చుట్టూ కొండలు! పశ్చిమ గోదావరి జిల్లా తాడిపూడి గ్రామ సమీపంలోని దృశ్యమిది!

నవ్యాంధ్రకు పోల'వరమే'!

(మొదటి పేజీ తరువాయి)

అందుతుందన్నారు. జలవనరులపై ఏర్పాటైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రెండు రోజుల పర్యటనకుగాను శుక్రవారం రాష్ట్రానికి వచ్చింది. రాష్ట్రంలోని ప్రాజెక్టులను కమిటీ పరిశీలించనుంది. ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లే ముందు కమిటీ సభ్యులు విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో సీఎంని కలిశారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ.. సమర్ధ నీటి వినియోగం, నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన చర్యలు భేషుగ్గా ఉన్నాయని ప్రశంసించారు. ఈ దిశగా సీఎం చంద్రబాబు చేపడుతున్న చర్యలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని అన్నారు. పోలవరం నిర్మాణ ప్రగతి, పట్టిసీమతో నదుల అనుసంధానం చేపట్టిన తీరు బాగున్నాయని పేర్కొన్నారు. నదుల అనుసంధాన ప్రక్రియ నుంచి డ్రిప్ ఇరిగేషన్ వరకు రాష్ట్రంలో జల వనరుల సమర్ధ వినియోగానికి చేపట్టిన చర్యలను కమిటీ సభ్యులకు సీఎం స్వయంగా వివరించారు. పోలవరం ప్రాజెక్టు పనుల్లో ప్రగతిని, ప్రాజెక్టు స్థలాన్ని వర్చువల్ ఇన్‌స్పెక్షన్ ద్వారా స్థాయీ సంఘం సభ్యులకు చూపించారు. ప్రతి సోమవారం ఇలాగే వర్చువల్ సమీక్షను నిర్వహిస్తున్నానని, ప్రతి నెలా మూడో సోమవారం ప్రాజెక్టు స్థలానికి వెళ్లి ప్రత్యక్షంగా పనులను పరిశీలిస్తున్నానని సీఎం తెలిపారు. సీఎం పర్యవేక్షణపై కమిటీ ఛైర్మన్ హుకుంసింగ్, సభ్యులంతా సంతృప్తి వ్యక్తం చేశారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా పోలవరం నిర్మాణాన్ని వేగంగా చేస్తున్నామని సీఎం తెలిపారు. పోలవరం రాష్ట్రానికి జీవనాడి అన్న సీఎం, ఆ ప్రాజెక్టును పూర్తి చేయడానికి సంపూర్ణ సహకారం అందించాలని స్థాయీ సంఘానికి విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక దేశంలోనే తొలిసారిగా రెండు నదులను అనుసంధానిస్తూ పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టామని అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టి 8నెలల్లో ఎలా పూర్తి చేసిందీ వివరించారు. పట్టిసీమ నుంచి గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు తరలించిన తీరును, ఈ ఖరీఫ్ సీజన్‌లో ఆ ప్రాజెక్టుతో కలిగిన ప్రయోజనాలను ఎంపీలకు తెలియజేశారు. నదుల అనుసంధానంతోనే రాష్ట్రాల మధ్య జలవివాదాలకు తెరపడుతుందని అభిప్రాయపడ్డారు. నదుల అనుసంధాన ప్రక్రియ సఫలం కావడానికి కృషి చేయాలని పార్లమెంటరీ కమిటీకి విజ్ఞప్తి చేశారు. పురుషోత్తపట్నం ప్రాజెక్టు పనుల పురోగతిని, జల సంరక్షణకోసం చేపట్టిన చర్యలనూ వివరించారు. దేశవ్యాప్తంగా భూగర్భ జలాల పెంపుపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో సమర్ధ నీటి వినియోగం ద్వారా కోటి ఎకరాల్లో ఉద్యాన పంటలు పండించాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. కోటి ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించాలన్న లక్ష్యాన్నీ వెల్లడించారు. దేశంలోనే అత్యధికంగా ఏపీలో ఐదు లక్షల పంట కుంటల తవ్వకాన్ని చేపట్టామన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో భూగర్భ జలాలు, వర్షపాత వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకొని అందుకు అనుగుణంగా నీటి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం చెప్పారు.



సీఎం చంద్రబాబుతో సమావేశమైన పార్లమెంటరీ కమిటీ సభ్యులు

పాపి కొండలు తప్పక చూడండి

కమిటీ సభ్యులకు సీఎం శుక్రవారం ఉదయం అల్పాహార విందు ఇచ్చారు. అనంతరం సభ్యులందరినీ శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఛైర్మన్ హుకుంసింగ్‌కు వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను ఇచ్చిన సీఎం, మిగిలిన సభ్యులకు బుద్ధుడి మెమెంటోను అందించారు. అనంతరం సభ్యులతోపాటు పోర్టికో వరకు వచ్చి కమిటీ సభ్యులను సాదరంగా సాగనంపారు. పోలవరం ప్రాజెక్టు సందర్శనతోపాటు పాపికొండలనూ తప్పకుండా చూసి రావాలని కమిటీ సభ్యులకు సీఎం సూచించారు. పాపికొండలు చూస్తే తిరిగి రావాలనిపించదని, ఆ ప్రాంతం అంత సుందరంగా ఉంటుందని తెలిపారు. పార్లమెంటరీ కమిటీలో వివిధ పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు సభ్యులుగా ఉన్నారు. ఛైర్మన్ హుకుంసింగ్ నేతృత్వంలోని ఈ కమిటీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన మాగంటి మురళీమోహన్, రాపోలు ఆనందభాస్కర్ కూడా ఉన్నారు.

పోలవరం, పట్టిసీమను సందర్శించిన కమిటీ

పార్లమెంటరీ కమిటీ సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు పోలవరం ప్రాజెక్టును చేరుకొని, పనులను పరిశీలించారు. క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు నమూనా ద్వారా గోదావరి ప్రవహించే తీరు, గోదావరిపై పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న తీరును నీటిపారుదల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్, ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణ పురోగతిపై ఫొటో ప్రదర్శనను కమిటీ సభ్యులు తిలకించారు. వ్యూపాయింట్ ద్వారా పనులను పరిశీలించి స్పిల్‌వేలో కాంక్రీట్ పనులు, గేట్ల తయారీ పనులను పరిశీలించారు. అనంతరం పట్టిసీమ పథకాన్ని సందర్శించారు. గోదావరి మాతకు కమిటీ సభ్యులు పూలతో పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ విలేకరులతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పక్కా ప్రణాళికతో పట్టుదలగా పనులు పూర్తి చేయిస్తున్నారని కితాబిచ్చారు. స్పిల్ వే గేట్ల తయారీ పనులను పరిశీలించిన కమిటీ ఛైర్మన్ కాంట్రాక్ట్ ఏజెన్సీని, ఇంజనీర్లను అభినందించారు. కమిటీ వెంట ఏలూరు ఎంపీ మాగంటి బాబు, తదితరులు ఉన్నారు.



బంగారంలాంటి భక్తి

ఏడుగురు పెద్దలు... ఒక పాప! పాపను పక్కనపెడితే పెద్దలందరి మెడలో ఇంతేసి బంగారు గొలుసులు... వాటికి పెద్దపెద్ద వెంకన్న, భూదేవి, శ్రీదేవి డాలర్లు! ఒక్కో గొలుసు బరువు కనీసం పది తులాలకు పైనే ఉంటుంది! ఇలా భారీ ఆభరణాలు ధరించి, శ్రీవారిని దర్శించుకున్న సుభాష్ సోనీ కుటుంబానిది మధ్యప్రదేశ్‌లోని రత్లాం. వారిది బంగారు వ్యాపారం. తిరుమల బాలాజీ అంటే ఎనలేని భక్తి. 1970 నుంచి ప్రతి మూడు నెలలకోసారి శ్రీవారిని దర్శించుకుంటున్నారు. సోనీ కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయాస్తమాన సేవల్లో పాల్గొన్నారు.

- తిరుమల



లోకం తీరు



మా పరికరాలు సరిగ్గా పనిచేయడం లేదు అందుకే వాళ్లను నియమించుకున్నాం!!

ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
అనంతపురం	21.8	31.8
చిత్తూరు	23.3	34.2
హైదరాబాద్	23.9	26.1
కడప	24.0	31.0
గుంటూరు	24.0	28.0
విశాఖపట్నం	26.0	28.2
విజయవాడ	26.4	27.7

బంగాళాఖాతంలో అల్పపీడనం

- రెండు రాష్ట్రాలకు భారీ వర్షసూచన

విశాఖపట్నం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఒడిశాకు ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అల్పపీడనంపై ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. దీని ప్రభావంతో కోస్తాలో రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. కోస్తా, తెలంగాణ, రాయలసీమల్లో వర్షాలు కురిశాయి. రానున్న ఇరవై నాలుగు గంటల్లో తెలంగాణ, కోస్తాల్లో విస్తారంగా, రాయలసీమలో పలుచోట్ల వర్షాలు కురుస్తాయి. కోస్తా, రాయలసీమల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం వున్నదని వాతావరణ శాఖ తెలిపింది.



రాహుల్‌కు ఏమీ తెలియదు

రాహుల్ గాంధీకి ఆరెస్సెస్ గురించి ఏమీ తెలియదు. సంఘ్‌ను అర్థం చేసుకోవడానికి ఆయన ఎన్నడూ ప్రయత్నించలేదు. అంతేకాదు ఆయనకు భారత దేశ చరిత్ర కూడా తెలియదు. ప్రస్తుత సమాజం ఆరెస్సెస్ వెంట ఉంది. సంఘ్ కూడా నిరంతరం విస్తృతమవుతోంది. మరోవైపు కాంగ్రెస్ రోజురోజుకీ పతనమవుతోంది.

- మన్మోహన్ వైద్య, ఆరెస్సెస్ నేత

చెవి కణజాలంతో శుక్రకణాల సృష్టి!

లండన్, ఆగస్టు 18: ఈ మధ్య కాలంలో పురుషులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్లో ప్రధానమైనది సంతానలేమి. సాధారణంగా 500 మంది మగాళ్లలో ఒకరు పరిమితికి మించి ఎక్స్ లేదా వై క్రోమోజోమ్‌తో పుడతారు. దాంతో వారిలో శుక్రకణాల ఉత్పత్తికి అంతారాయం ఏర్పడుతుంది. ఆ సమస్యను అధిగమించేందుకు యూకేలోని ఫ్రాన్సిస్ క్రిక్ ఇనిస్టిట్యూట్ శాస్త్రవేత్తలు చెవి కణజాలంతో శుక్రకణాలను సృష్టించారు. ల్యాబ్‌లో ఆ కణాలను ఎలుకల్లో ప్రవేశపెట్టి ఆశాజనక ఫలితాలు రాబట్టామని పరిశోధకులు తెలిపారు. ఎలుకల వృషణాల్లో శుక్రకణాలను ప్రవేశపెట్టి ఆడ ఎలుకతో సంభోగం చెందించినపుడు శుక్రకణాలు ప్రభావవంతంగా పనిచేశాయని, ఆడ ఎలుకలు గర్భం దాల్చాయని వివరించారు.

రొమ్ము కేన్సర్‌కు సరికొత్త ఔషధం

హ్యూస్టన్, ఆగస్టు 18: రొమ్ము కేన్సర్ వ్యాధి చికిత్సకు ఉపయోగపడే సమర్థవంతమైన అణువును శాస్త్రవేత్తలు కనుగొన్నారు. హార్మోన్ థెరపీ లాంటి సంప్రదాయ చికిత్సలతో లాభం లేక ఇబ్బంది పడుతున్న రోగులకు ఈ ఔషధం ఉపయుక్తంగా పనిచేస్తుందని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ సౌత్ వెస్టర్న్ సిమన్స్ కేన్సర్ సెంటర్ పరిశోధకుల బృందం వెల్లడించింది. ఈఆర్ఎక్స్-11 అనే కొత్త అణువుతో ప్రత్యేక విధానం ద్వారా రొమ్ముల్లో కేన్సర్ కణితులను తొలగించవచ్చని తెలిపింది. ఈస్ట్రోజన్ గ్రాహక కేన్సర్ కణాలోని ప్రొటీన్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ అణువు దాడి చేస్తుందని బృందంలో సభ్యుడైన ఇండో అమెరికన్ శాస్త్రవేత్త చెప్పారు.


నెల తక్కువ బిడ్డల్ని కాపాడే కృత్రిమ గర్భసంచి

మెల్‌బోర్న్, ఆగస్టు 18: నెలల నిండకుండా ముందుగానే జన్మించిన నవజాత శిశువుల్ని కాపాడేందుకు శాస్త్రవేత్తలు కృత్రిమ గర్భసంచిని ఆస్ట్రేలియాకు చెందిన వర్సిటీ ఆఫ్ వెస్టర్న్ ఆస్ట్రేలియా, జపాన్‌కు చెందిన టోహోకు యూనివర్సిటీ పరిశోధకులు రూపొందించారు. ముందుగానే పుట్టిన గొర్రె పిల్లలపై వారం పాటు ఎక్-వివోయుటెరిన్ ఎన్విరాన్‌మెంట్(ఈవీఈ) చికిత్స అందించి చేసిన పరిశోధనలు ఫలించాయని, ఎలాంటి అంటువ్యాధులు లేకుండా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నాయని శాస్త్రవేత్తలు వివరించారు.

చెత్త తీసుకెళ్లారా? లేదా?

- ఎప్పటికప్పుడు చెప్పేసే 'ఆర్ఎఫ్ఐడీ'
- ఇంటింటికీ కార్డు.. డ్యాష్‌బోర్డుకు లింకు
- పశ్చిమలో శ్రీకారం చుట్టిన పంచాయతీరాజ్

అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ప్రతి రోజూ పారిశుధ్య కార్మికులు మీ ఇంటికి వచ్చి చెత్తను తీసుకెళ్తున్నారా? ఎప్పుడైనా రోజుల తరబడి రాకపోతే స్థానిక అధికారులకు చెప్పిన ఫలితం ఉండడం లేదా? ఇకపై ఏ అధికారి చుట్టూ తిరిగి మీరు విసుగు చెందనవసరం లేదు!! ఏ ఒక్క రోజు చెత్తను తీసుకెళ్లకపోయినా నేరుగా ఉన్నత స్థాయి నుంచే స్పందన రానుంది. ఆ స్థాయిలో కదలిక తెచ్చే ఆ ఆయుధం పేరే 'రేడియో ఫ్రీక్వెన్సీ గుర్తింపు కార్డు (ఆర్ఎఫ్ఐడీ)'. దీనిని పల్లెల్లోని ఇంటి గోడకు అంటిస్తారు. చెత్త సేకరణకు ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికుడు చెత్త తీసుకోగానే తన ఫోన్‌తో స్కాన్ చేయడం ద్వారా ఆ సమాచారాన్ని రికార్డు చేయాలి. నిర్దిష్ట రేడియో ఫ్రీక్వెన్సీ ద్వారా అది నేరుగా సీఎం డ్యాష్‌బోర్డుకు లింక్ అవుతుంది. దీంతో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా ప్రజలు అధికారుల చుట్టూ తరగాల్సిన పని లేకుండా నేరుగా ఉన్నతాధికారులే స్థానిక అధికారులపై ఒత్తిడి తెస్తారు. పశ్చిమ గోదావరి జిల్లా ఐ.పంగిడి గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ శుక్రవారం ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తొలి విడతలో వర్మికంపోస్టు తయారు చేస్తున్న 400 గ్రామ పంచాయతీల్లో ఈ పద్ధతిని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి గ్రామంలో, ప్రతి రోజు ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించాల్సిన బాధ్యతను గ్రీన్ అంబాసిడర్లకు అప్పగించింది. వీరికి ఉపాధి హామీ నుంచి వేతనం చెల్లిస్తారు. ప్రతి రోజు పక్కాగా చెత్త సేకరిస్తున్నారా? గ్రామాలు శుభ్రంగా ఉంటున్నాయా? అన్నదాన్ని నిరంతరం పరిశీలించేందుకు పంచాయతీరాజ్ శాఖ ఈ వినూత్న కార్యక్రమానికి నాందిపలికింది. ఈ ఆర్ఎఫ్ఐడీపై సీఎం చంద్రబాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేశ్‌ల ఫోటోలుంటాయి. ప్రతి ఇంటికి ఈ ఐడీ కార్డును ఫిక్స్ చేస్తారు. ఎప్పటికప్పుడు ఉన్నతస్థాయికి సమాచారం చేరవేయడంతో పారిశుధ్యం విషయంలో ఏ మాత్రం అలసత్వం లేకుండా చర్యలు తీసుకునేందుకు వీలు కలగనుంది. ప్రయోగాత్మకంగా తొలుత 400 గ్రామాల్లో అమలు చేశాక.. క్రమంగా రాష్ట్రమంతా విస్తరించాలని పంచాయతీరాజ్ శాఖ భావిస్తోంది.



మిసెస్ ఏషియా పసిఫిక్‌గా తెలుగు వనిత



బోయిన్‌పల్లి/హైదరాబాద్: భాగ్యనగరంలోని బోయిన్‌పల్లి ప్రాంతానికి చెందిన సుధా జైన్ బుధవారం బ్యాంకాక్‌లో జరిగిన మిసెస్ ఏషియా పసిఫిక్ పోటీలలో నంబర్‌వన్ రన్నర్ అప్‌గా నిలిచారు. శుక్రవారం ఆమె నగరానికి చేరుకున్నారు. సంప్రదాయ కుటుంబంలో నుంచి వచ్చి కుటుంబ బాధ్యతలను నెరవేరుస్తూ ఆలస్యంగా ఈ ఫీల్డ్‌లోకి వచ్చి కూడా మిసెస్ పసిఫిక్ రన్నర్ అప్‌గా నిలవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజులలో మిసెస్ వరల్డ్‌గా నిలిచే దిశగా తాను కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వృద్ధురాలిపై పందుల దాడి

కావలి (క్రైం), ఆగస్టు 18: నెల్లూరు జిల్లా కావలిలో పట్టపగలే పందులు చెలరేగిపోయాయి. ఓ పండుముసలి వృద్ధురాలిపై క్రూరంగా దాడిచేశాయి. కావలి పట్టణంలోని కళుగోళమ్మపేటలో ఉంటున్న బీబీజాన్ ఇళ్లలో పాచిపనులు చేసుకొని జీవిస్తోంది. శుక్రవారం మధ్యాహ్నం పనులు ముగించుకొని ఇంటిదారి పట్టింది. రోడ్డుపక్కన పిల్లలను ఈనిన పంది పక్కగా పోతుండగా.. అది ఒక్కసారిగా బీబీజాన్ పైన పడింది. అక్కడే ఉన్న మరో పంది కూడా దాడి చేసింది. బలిష్టమైన వాటి ధాటికి తట్టుకోలేక బీబీజాన్ కిందపడిపోయింది. బాధతో కేకలు పెడుతున్న ఆమెను చుట్టుముట్టాయి. భయంతో కేకలు పెడుతూ.. వాటిని చేతులతో తరమడానికి బీబీజాన్ ప్రయత్నించింది. లేవబోయినప్పుడల్లా.. పందులు ఆమెను కిందపడేసి.. ఎక్కడంటే అక్కడ కొరికేశాయి. ఆమె ధరించిన చీరనంతా చింపేసి.. చివరకు ముఖంపైనా పదునైన కోరపళ్లను దించాయి. అటుగా వెళతున్న వారు.. అది గమనించి ముందుకొచ్చారు. కర్రలతో పందులను తరిమికొట్టారు. బీబీజాన్‌ని కావలి ఏరియా ఆస్పత్రికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు. నిజానికి, కావలి ప్రాంతంలో పందుల దాడి ఉదంతాలు కొత్తకాదు. ఇదే ప్రాంతానికి చెందిన రాజానరేశ్ అనే యువకుడిని గతంలో పందులు వెంటపడి కొరికేశాయి.



వర్సిటీ ప్రహరీ శంకుస్థాపనలో సుజయ్

గిరిజనాభివృద్ధికే వర్సిటీ ఏర్పాటు

- మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు

కొత్తవలస రూరల్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): గిరిజనుల అభివృద్ధి కోసమే విజయనగరం జిల్లాలో గిరిజన యూనివర్సిటీని ఏర్పాటుకు కేంద్రం ముందుకొచ్చిందని, వర్సిటీ కోసం భూమిలిచ్చిన వారందరికీ ప్రభుత్వం న్యాయం చేస్తుందని మంత్రి ఆర్వీ సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. కొత్తవలస మండలం అప్పన్నదొరపాలెం వద్ద సుమారు రూ.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన వర్సిటీ ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం మంత్రి శంకుస్థాపన చేశారు.

యాద్గిర్ ఫ్యాక్టరీని ప్రారంభించిన ప్రభు

గుంతకల్లు, ఆగస్టు 18: అనంతపురం జిల్లా గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని యాద్గిర్ (కర్ణాటక)లో నిర్మించిన రైల్ కోచ్ ఫ్యాక్టరీని రైల్వే మంత్రి సురేశ్ ప్రభు శుక్రవారం ప్రారంభించారు. ఢిల్లీలోని రైల్ భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కేవలం రెండేళ్ల వ్యవధిలో రూ.80.92 కోట్లతో ఈ రైల్ కోచ్ ఫ్యాక్టరీని పూర్తి చేశామని మంత్రి తెలిపారు.

ఉప రాష్ట్రపతి పీఎస్‌గా యువరాజ్

అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడి పీఎస్‌గా ఎన్. యువరాజ్ నియమితులయ్యారు. గతంలో వైజాగ్ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన ఆయన అనంతరం కేంద్ర సర్వీసులకు వెళ్లారు. వెంకయ్యనాయుడు కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు వ్యక్తిగత పీఎస్‌గా కూడా పని చేశారు. కాగా వెంకయ్యకు కార్యదర్శిగా ఐ.వి.సుబ్బారావు నియమితులైన విషయం తెలిసిందే.

ఏపీ ఆరోగ్య శాఖకు ఫిక్కీ అవార్డు

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య విషయంలో వినూత్న పద్ధతులు అవలంబించిన ఏపీ ఆరోగ్య శాఖకు, విజయవాడకు చెందిన రమేశ్ ఆస్పత్రికి ఫిక్కీ అవార్డులు దక్కాయి. జాతీయ స్థాయిలో ఫిక్కీ హీల్ పేరుతో ప్రకటించిన అవార్డులను కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ చేతుల మీదుగా పోతినేని రమేశ్ బాబు, ఏపీ ప్రభుత్వం తరపున అరుణ్‌కుమార్ అందుకున్నారు. చికిత్స పొంది వెళ్లిన రోగులను 6వారాల పాటు ఫోన్ ద్వారా, ఇంటికి వెళ్లి తమ బృందం కలవడం, ఇతర మార్గాల ద్వారా వైద్యసహాయం అందించడం ద్వారా రెండోసారి అదే సమస్యతో రాకుండా 329పేరుతో చేపట్టిన కార్యక్రమం వల్ల రమేశ్ ఆస్పత్రికి ఈ అవార్డు దక్కింది. వెబ్ అప్లికేషన్ ద్వారా 67 ఆస్పత్రుల్లోని పరిశుభ్ర పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం వల్ల ఏపీ ప్రభుత్వానికి ఫిక్కీ అవార్డు సొంతమైంది.



ఫిక్కీ అవార్డు అందుకుంటున్న రమేశ్ ఆస్పత్రి యాజమాన్యం

'తుంగ'లో దొంగాట

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసి భారీగా కృష్ణమ్మను మళ్లించేసుకుంటున్న కర్ణాటక తాజాగా తుంగభద్ర బేసిన్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేస్తోంది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టుల్లోకి నీరు రావడానికి ఉన్న మార్గాలన్నీ మూసుకుపోయాయి. ఫలితంగా తెలుగు రాష్ట్రాల్లోని కృష్ణా ఆయకట్టు మనుగడే ప్రశ్నార్ధకంగా మారింది. తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటకతో పాటు, తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు కూడా నీటిని వాడుకోవాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పరిధిలో కర్ణాటక వాటా 230 టీఎంసీలు. ఏపీ వాటా 70 టీఎంసీలు, తెలంగాణ వాటా 14.5 టీఎంసీలు. అయితే తుంగభద్ర నుంచి కర్ణాటక ప్రభుత్వం తమకు కేటాయించిన 230 టీఎంసీల పరిమితికి మించి అదనంగా 90 టీఎంసీలను వాడుకుంటున్నట్టు జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. వాస్తవానికి నికర జలాల కోటా పరంగా మూడు రాష్ట్రాల వాడకం పూర్తయిన తర్వాతనే కర్ణాటక ఈ 90 టీఎంసీలను వాడుకోవడానికి ట్రైబ్యునల్ అవకాశం ఇచ్చింది. అయితే, తద్విరుద్ధంగా దిగువ రాష్ట్రాలకు నికర జలాలు రాకముందే కర్ణాటక అదనపు నీటిని వాడేస్తోంది. తుంగభద్ర ప్రధాన కాల్వలపైన, ఎగువ ప్రాంతంలోని తుంగ, భద్ర నదులపై అనేక లిఫ్టు స్కీంలను ఏర్పాటు చేసి కర్ణాటక భారీగా నీటిని మళ్లిస్తోంది. ఈ కారణంగానే ఈ ఏడాది ఇప్పటిదాకా తుంగభద్ర ప్రాజెక్టులోకి చెప్పుకోదగ్గ నీటి ప్రవాహం రా లేదు.

కర్ణాటక సర్కార్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ప్రాజెక్టులపై ఎన్ని ఫిర్యాదులు చేసినా కేంద్రం కానీ.. కేంద్ర జల సంఘం కానీ చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. వాస్తవానికి నదులపై కేంద్ర జల సంఘానికి.. నదీ జలాలపై రాష్ట్రాలకు అధికారం ఉంటుందని ఏపీ జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు. నదులపై నిర్మించే ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు, చెక్‌డ్యామ్‌లు, ఇతర మళ్లింపులు ట్రైబ్యునల్ ఆదేశాలకు లోబడే ఉన్నాయా లేదా పరిశీలించే అధికారం కేంద్ర జల సంఘానికి ఉందని జల వనరులశాఖ అధికారులు వివరిస్తున్నారు. ట్రైబ్యునల్ ఆదేశాలకు లోబడి ప్రాజెక్టులను నిర్మించకుంటే వాటిని పడగొట్టే అధికారం కేంద్ర జల సంఘానికి ఉందని వారు తెలిపారు. అయితే.. కేంద్ర జల సంఘం ఇప్పటిదాకా తన అధికారాలను వినియోగించిన దాఖలాలు లేవు. ఈ ఏడాది తెలంగాణలోని జూరాల వరకైనా కృష్ణా జలాలు వచ్చాయని, కేంద్ర జలసంఘం జోక్యం చేసుకొని కర్ణాటకను కట్టడి చేయకుంటే భవిష్యత్తులో కర్ణాటక సరిహద్దులు దాటి ఒక్క చుక్క కృష్ణా జలాలు కిందకు రావని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీగా వరద వచ్చి కర్ణాటకకు ముప్పు వాటిల్లుతుందనుకున్న సమయంలోనే ఆ రాష్ట్రం దిగువకు నీళ్లు విడిచిపెడుతుందని అధికారులు వివరించారు.

కర్ణాటకలోని కృష్ణా నది ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు

ప్రాజెక్టు	సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)
ఆలమట్టి	129.72	128.19	3003	3003
నారాయణపూర్	37.65	28.06	2055	7850
తుంగభద్ర	100.86	52.35	4988	947

తెలుగురాష్ట్రాల్లోని ప్రాజెక్టుల్లో నిల్వలు

జూరాల	9.66	6.23
శ్రీశైలం	215.81	20.37
నాగార్జునసాగర్	312.05	115.78
పులిచింతల	45.77	3.55

తిరుపతిలో మహాప్రస్థానానికి తానా విరాళం

అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలో మహాప్రస్థానం అభివృద్ధికి తానా రూ.30లక్షల విరాళం ఇచ్చింది. అమెరికాలో ఏపీ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరాం, తానా అధ్యక్షుడు సతీష్ వేమన ముఖ్యమంత్రి చంద్రబాబును శుక్రవారమిక్కడ కలిసి చెక్ అందించారు. అత్యున్నత ప్రమాణాలతో గ్యాస్ ఆధారిత స్మశాన వాటికను గోవిందధామం పేరుతో తిరుపతిలో నిర్మించారు. తానా బృందంతో పాటు గోవిందధామం నిర్వాహకులు టెంకాయల దామోదరం, వేమూరి జయప్రసాద్, నాగేశ్వర్‌రావు, హేమచందర్ కూడా సీఎంను కలిశారు. మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన మహాప్రస్థానంలో అత్యాధునిక సదుపాయాలు, పచ్చదనంతో ఉంటుందని తెలిపారు. పురుషులకు, మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన దీని నిర్మాణ వివరాలు, ప్రత్యేకతలను సతీష్ వేమన సీఎంకు వివరించారు. మహాప్రస్థానం ప్రారంభ కార్యక్రమానికి రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

శ్రీశైలం అభివృద్ధికి కేంద్రం నుంచి రూ.50 కోట్లు

అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం పుణ్యక్షేత్రం అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని పర్యాటక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర పర్యాటక శాఖ నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి సెక్రటరీ మీనా, ఏపీటీడీసీ ఎండీ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం పుణ్యక్షేత్రం అభివృద్ధికి రూ.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధంచేసి కేంద్రానికి అందించామని మీనా తెలిపారు. తమ ప్రతిపాదనకు కేంద్రం సానుకూలత వ్యక్తం చేసిందని, వెంటనే రూ.50 కోట్లు విడుదల చేసేందుకు సుముఖత వ్యక్తం చేసిందన్నారు.

కరువు ప్రాంతాల్లో తక్షణ చర్యలు: సీపీఐ

అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రభుత్వ ప్రదాన కార్యదర్శికి వివరించారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలో రామకృష్ణ బృందం సీఎస్ దినేశ్‌కుమార్‌ను కలిసింది. రాష్ట్రంలో కరువు పరిస్థితుల పరిశీలనకు ఈ నెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకూ వివిధ ప్రాంతాల్లో సీపీఐ నాయకులు పర్యటించారు. తమ పర్యటనలో గుర్తించిన అంశాలను సీఎస్‌కు వెల్లడించారు. ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హోదాపై టీడీపీ-బీజేపీ మోసం:సీపీఎం

ప్రత్యేక హోదాపై బీజేపీ, టీడీపీ రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు ఆరోపించారు. దేశమంతా జీఎస్టీ అమలులోకి వస్తున్నందున పరిశ్రమలకు ప్రత్యేక రాయితీలు ఉండవు కనుక ప్రత్యేక హోదాకు ప్రాధాన్యం లేదని మంత్రులు ప్రజలను మభ్యపెట్టారని మండిపడ్డారు. గతంలో ప్రత్యేక హోదా ఉన్న జమ్మూకశ్మీర్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, సిక్కిం సహా ఈశాన్య రాష్ట్రాలకు చెందిన 4,284 పరిశ్రమలకు 2017 జూలై 1 నుంచి 2027 మార్చి 31 వరకు.. జీఎస్టీలో భాగంగా చెల్లించవలసిన సీజీఎస్టీ, ఐజీఎస్టీ మొత్తాలను బడ్జెట్ నుంచి నిధులు మంజూరు చేస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయించిందన్నారు.

'గల్లా' వివాహ రిసెప్షన్‌కు సీఎం

తిరుపతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): తిరుపతిలోని అమరరాజా ఆడిటోరియంలో శుక్రవారం జరిగిన మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి, అమరరాజా సంస్థల ఛైర్మన్ రామచంద్రనాయుడుల మనవడు.. డాక్టర్లు రమాదేవి, వరప్రసాద్‌ల కుమారుడు విక్రమాదిత్య, అంకిత వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు.



విలీన చర్చల్లో..మళ్లీ ప్రతిష్టంభన!

- కుదరని సయోధ్య
- ఉపముఖ్యమంత్రీ కావాలి..
- ప్రధాన కార్యదర్శి పదవీ నాకే
- పదవులపై పన్నీర్ పట్టు
- సీఎం పళనిస్వామి ససేమిరా
- 21 లేదా 22న విలీనం?



చెన్నై, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): అన్నాడీఎంకేలోని రెండు వర్గాల విలీన ప్రక్రియలో మళ్లీ ప్రతిష్టంభన ఏర్పడింది. అంతా సాఫీగా సాగిపోతోందనుకున్న తరుణంలో మాజీ సీఎం ఒ.పన్నీర్ సెల్వం.. ఉపముఖ్యమంత్రి పదవితో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి కూడా తనకివ్వాలని పట్టుబట్టడంతో ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి తలపట్టుకున్నారు. ఫలితంగా ఉభయపక్షాల మధ్య సయోధ్య కుదరలేదు. శుక్రవారం ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన చర్చలు ఎలాంటి ఫలితాలివ్వలేదు. చెన్నైలోని శ్రీరామచంద్రా మెడికల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తన తల్లిని పరామర్శించేందుకు పన్నీర్ శుక్రవారం మధ్యాహ్నం అక్కడకు వెళ్లారు. అదే సమయంలో సీఎం తరపున సీనియర్ మంత్రులు వేలుమణి, తంగమణి ఆయనతో భేటీ అయ్యారు. రెండు గంటల పాటు అక్కడే చర్చించారు. అనంతరం వారు ముఖ్యమంత్రి పళనిస్వామి వద్దకు వచ్చి వివరాలు తెలిపారు. పన్నీర్ సైతం తన నివాసంలో తన వర్గ నేతలతో ఐదు గంటల పాటు మంతనాలు జరిపారు. ఇరువర్గాల మధ్య చర్చలు సాఫీగా సాగిపోతుండడంతో ఈపీఎస్-ఓపీఎస్ జయ సమాధి వద్దకు వెళ్లి అంజలి ఘటించి, విలీనమవుతున్నట్లు ప్రకటించాలని కూడా నిర్ణయించారు. ఆ మేరకు సమాధిని పుష్పాలతో సుందరీకరించారు. జయ సమాధి నుంచి నేరుగా ఓపీఎస్‌ను పార్టీ ప్రధాన కార్యాలయానికి తీసుకెళ్లాలని ఈపీఎస్ నిర్ణయించడంతో అక్కడా హడావుడి నెలకొంది. సాయంత్రం 5 నుంచి 9.45 గంటల వరకూ తన వర్గ నేతలతో భేటీ అయిన పన్నీర్ తుదినిర్ణయం తీసుకోలేకపోయారు. సీఎంతో భేటీ అయిన మంత్రులు కూడా తమ దారిన తాము వెళ్లిపోయారు. ఏదేమైనా 21 లేదా 22న కలిసిపోతామని రెండు వర్గాలూ చెబుతున్నాయి.

అంత మంచోడివా!

- 23న సీబీఐ ముందుకు వెళ్లాల్సిందే!
- కార్తీ చిదంబరానికి సుప్రీంకోర్టు ఆదేశం



చెన్నై, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): "మీరు సీబీఐ ముందు హాజరు కారా? అంటే... అంత మంచివాడినని అనుకుంటున్నారా?" అని కార్తీ చిదంబరాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ నెల 23న సీబీఐ ముందు హాజరు కావాలని ఆదేశించింది. తనతోపాటు ఒక న్యాయవాదిని కూడా తీసుకెళ్లవచ్చని... అయితే, సీబీఐ అధికారులు కార్తీని ప్రశ్నించేటప్పుడు న్యాయవాది పక్కనే ఉన్న మరో గదిలో ఉండాలని స్పష్టం చేసింది. తన తండ్రి చిదంబరం కేంద్ర మంత్రిగా ఉండగా చేసిన 'మేళ్ల'కు ప్రతిఫలంగా కార్తీ చిదంబరం కంపెనీల్లోకి అక్రమ పెట్టుబడులు తరలి వచ్చాయన్నది సీబీఐ ఆరోపణ. దీనిపై సీబీఐ కేసు మే నెలలో నమోదు చేసింది. కార్తీ చిదంబరం నివాసంలో తనిఖీలు కూడా నిర్వహించింది. ఈ కేసులో విచారణకు హాజరుకావాలని జూలై 21న కార్తీకి సమన్లు కూడా జారీ చేసింది. కార్తీపై లుక్‌ఔట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. అయితే... మద్రాసు హైకోర్టు ఈ నోటీసులపై, కార్తీ హాజరుపై మద్రాసు హైకోర్టు స్టే విధించింది. దీనిపై సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. శుక్రవారం జస్టిస్ జేఎస్ ఖేహర్, జస్టిస్ చంద్రచూడ్‌లతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది.

'అప్పుడు ఇప్పుడు' దర్శకుడు, హీరో అరెస్టు

- హీరోయిన్‌పై అత్యాచారయత్నం
- గెస్ట్‌హౌస్‌లో బంధించి వేధింపులు
- సోదరుడి సాయంతో విజయవాడ పోలీసులకు ఫిర్యాదు

విజయవాడ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సినిమా చాన్స్ అని ఆశల పల్లకి ఎక్కించారు! భీమవరం నుంచి అడుగులు వేస్తే సినీ రంగంలో తిరుగులేని పయనం సాగుతుందని నమ్మించారు!! తీరా గడప దాటి బయటకొచ్చాక వేధింపులు మొదలుపెట్టారు. కాదన్నందుకు కారుతో ఢీ కొట్టేశారు. ఇదీ 'అప్పుడు ఇప్పుడు' చిత్ర కథానాయకుడు సృజన్, దర్శకుడు చలపతి చేసిన ఘనకార్యం. బాధితురాలి ఫిర్యాదుతో వాళ్లిద్దరూ ఇప్పుడు కటకటాల వెనక్కి వెళ్లారు. కడప జిల్లాకు చెందిన ఓ యువతి హైదరాబాద్‌లో ఉంటోంది. 'అప్పుడు ఇప్పుడు' దర్శకుడు చలపతి, హీరో సృజన్ కలిసి హీరోయిన్ అవకాశం కల్పిస్తామని ఆమెను నమ్మించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో షూటింగ్ ప్రారంభమవుతుందని చెప్పారు. హైదరాబాద్ నుంచి వీరంతా రెండు కార్లలో బయలుదేరారు. విజయవాడ సమీపాన నిడమానూరు గ్రామంలో టిఫిన్ చేయడానికి ఆగారు. ఆ సమయంలో చలపతి, సృజన్ కలిసి ఆమెపై చేయి వేశారు. దీంతో హీరోయిన్ తన కారులో ముందుగా వెళ్లిపోవడానికి సిద్ధమైంది. దీన్ని గమనించిన వాళ్లిద్దరూ కారులో వేగంగా వెళ్లి ఆమె కారును ఢీ కొట్టారు. గాయాలపాలైన ఆమెను విజయవాడలోని రెండు ప్రైవేటు ఆస్పత్రులు తిప్పి చికిత్స చేయించారు. కొత్త కారు కొనిస్తామని హామీ ఇచ్చారు. బాధితురాలు పోలీసుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అనంతరం తమ కారులో భీమవరం తీసుకెళ్లారు. అక్కడ ఓ గెస్ట్‌హౌస్‌లో బంధించి చిత్రహింసలు పెట్టారు. అత్యాచారం చేసేందుకు యత్నించారు. చివరికి ఈ నెల 15న బాధితురాలు తన సోదరుడికి ఫోన్ చేసి భీమవరం పిలిపించింది. అతడి సహాయంతో బయటపడిన ఆమె ఆ రోజు సాయంత్రం విజయవాడ చేరుకుని విజయవాడ పటమట పోలీసులకు ఫిర్యాదు చేసింది. చలపతి, సృజన్ కలిసి మద్యం తాగి తనపై అత్యాచారయత్నం చేశారని అందులో పేర్కొంది. ఈ ఘటనపై అనేక రకాల పుకార్లు రావడంతో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. దర్శకుడు చలపతి, హీరో సృజన్‌లను శుక్రవారం అరెస్టు చేశారు.

సంక్షేమ పాఠశాలల్లో 200 పోస్టులు

అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 200 బోధనా సిబ్బంది పోస్టుల సృష్టికి అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 137 సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో 200 మంది బోధనా సిబ్బందిని నియమిస్తారు. సాంఘిక సంక్షేమ విభాగం 411మంది బోధనా సిబ్బంది కోసం ప్రభుత్వానికి ప్రతిపాదించగా ప్రస్తుతానికి 200 పోస్టులకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి హేమ మునివెంకటప్ప శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.



వీర్రాజు (ఫైల్)

పెళ్లి చేసిన 3 గంటలకే..

- వధువు తండ్రి మృతి..

నల్లజర్ల, ఆగస్టు 18: . అల్లారుముద్దుగా పెంచుకున్న కుమార్తెకు వివాహం చేసిన తండ్రి... 3గంటల వ్యవధిలోనే గుండెపోటుతో మరణించాడు. పశ్చిమ గోదావరి జిల్లాలోని నల్లజర్లలో ఈ విషాద ఘటన జరిగింది. నల్లజర్లకు చెందిన యల్లాల వీర్రాజు(40)కు పెద్ద కుమార్తె చాముండేశ్వరికి అంబటి సత్యనారాయణతో గురువారం తెల్లవారుజామున 3గంటలకు వివాహం జరిగింది. అంతలోనే ఉదయం 6గంటల సమయంలో వీర్రాజు లోబీపీతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.

కర్ణాటకలో 'వేమన జయంతి'!

- ఏటా జనవరి 29న నిర్వహణకు నిర్ణయం

బెంగళూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): తెలుగు భాషలో మహాకవిగా పేరొంది 15వ శతాబ్దంలోనే సందేశాత్మకమైన పద్యాలను రచించిన యోగి వేమన జయంతిని ఘనంగా జరపాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. ఏటా జనవరి 29న వేమన జయంతిని ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తామని కన్నడ సాంస్కృతిక శాఖమంత్రి ఉమాశ్రీ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ వేమన జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపేందుకు రూ.69 లక్షలు కేటాయించినట్లు ప్రకటించారు.

మృత్యుశకటం!

వాహనాలను మృత్యుశకటాలుగా మార్చి మారణహోమం సృష్టించే ఐఎస్‌ఐఎస్ కలాపు దుర్మార్గానికి స్పెయిన్‌లో గురువారం నాటి ఉగ్రఘాతుకం ఒక కొనసాగింపు. బార్సిలోనాలోని లాస్ రాంబ్లాస్ వీధులు పర్యాటకులతో కిటకిటలాడుతున్న సమయంలో ఈ దాడి జరిగింది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు కొందరు ఇరాక్ సిరియాలలో, ఇరాక్‌లలో యుద్ధాలు చేస్తుండవచ్చును కానీ, ఈ యుద్ధక్షేత్రాలకు ఆవల ఈ సంస్థ తరఫున 'స్వచ్ఛంద సైనికులు'గా పనిచేస్తున్నవారు వాహనాలతో బహిరంగ ప్రదేశాలను రక్తక్షేత్రాలుగా మార్చేస్తున్నారు. జనంతో కిటకిటలాడుతున్న ఒక వీధిలో, అప్పటిదాకా పక్కగా నిలిపివున్న ఒక వాహనం, ఒక్కసారిగా వేగం పుంజుకొని, ప్రాణభయంతో పరుగులు తీస్తున్నవారిని కూడా వదలకుండా కసితీరా తొక్కి చంపేస్తున్న ఇటువంటి సంఘటనలు చూస్తున్నప్పుడల్లా హృదయం ద్రవించిపోతూ ఉంటుంది.

రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఒకేమారు జరిగిన ఈ ఉగ్రదాడులు, క్షేత్రస్థాయిలో ఇస్లామిక్ స్టేట్‌తో పోరాడటం కంటే బహిరంగప్రదేశాల్లో దాని దాడుల నుంచి తట్టుకొని నిలబడటం మరింత కష్టమని తెలియచెబుతున్నాయి. కాంబ్రిల్స్‌లో ఉగ్రవాదులు తలపెట్టిన ఆత్మాహుతి యత్నం ఫలించివుంటే మరణాలు మరింత అధికంగా ఉండేవి. గత మూడేళ్లకాలంలో పశ్చిమదేశాల్లో ఈ తరహా వాహనదాడులు ఓ 15 వరకూ జరిగి వుంటాయి. మరణాల లెక్కలటుంటే, వాహనాలు ఆయుధాలుగా మారిపోయిన ఈ విధానమే మరింత భయపెడుతున్నది. గత ఏడాది జూలైలో ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో బాస్టిల్లే డే వేడుకల్లో ఒకే ఒక్క వ్యక్తి భారీ ట్రక్కుతో 90 మంది పౌరులను తొక్కి చంపి, వందలమందిని గాయపర్చడం ఇస్లామిక్ స్టేట్‌కు ఎంతో విజయోత్సాహాన్నిచ్చింది. ఈ దారుణాన్ని అది తన కార్యకర్తలకు మార్గదర్శనం చేసేందుకు తరచుగా వాడుకుంటూ వుంటుంది. ఎంతమంది పోలీసులు ఉన్నా, ఎన్ని భద్రతా వలయాలున్నా ఆయుధం అక్కరలేని ఈ విధానం ద్వారానే మానవహననం సులభంగా చేయవచ్చునని, ఈ విధానం ద్వారా ఆశయసాధనకు కట్టుబడమని ఐఎస్ ఎప్పటికప్పుడు ఉద్బోధిస్తున్నది. ఎప్పుడో 2004లో 190 మందిని చంపివేసిన మాడ్రిడ్ ఘటన తప్ప స్పెయిన్ ఉగ్రవాదుల లక్ష్యంగా చేసుకున్నది లేదు. యూరప్‌లోని మిగతాదేశాల్లో, ముఖ్యంగా ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, బ్రిటన్‌లలో ఈ తరహా వాహనదాడులు జరిగాయి కానీ, స్పెయిన్ జోలికి ఐఎస్ పోలేదు. ఇస్లామిక్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న అమెరికా సారథ్యంలోని నాటో సంకీర్ణ బలగాల్లో స్పెయిన్ ఒక చిన్నసైజు భాగస్వామి. ఇరాక్, సిరియాల్లో ఐఎస్‌పై యుద్ధంలో స్పెయిన్ ఇతోధికంగా సహాయపడుతున్నది. కానీ, ఇంతకాలం అగ్రభాగస్వాములమీదే తన ఆగ్రహాన్ని గురిపెట్టిన ఐఎస్ ఇప్పుడు స్పెయిన్‌ను కూడా తన జాబితాలో చేర్చినట్టు ఈ ఘటన తెలియచెబుతున్నది. ఫ్రాన్స్, బ్రిటన్‌ల మాదిరిగా కాక, స్పెయిన్ నుంచి ఐఎస్ తరఫు యుద్ధానికి పోయినవారూ, తిరిగి స్వదేశానికి వస్తున్నవారూ తక్కువ సంఖ్యలో ఉండటం కూడా ఈ తరహా అంతర్గత దాడులు జరగకపోవడానికి ఒక కారణం కావచ్చు. అద్భుతమైన రోమన్ కట్టడాలు, అందమైన సముద్రతీరం ఉన్న బార్సిలోనాను ఏటా లక్షలాది మంది పర్యాటకులు సందర్శిస్తారు. అక్కడ దాడి జరపడం ద్వారా ప్రపంచదేశాల నుంచి వచ్చిన పర్యాటకుల వెన్నులో వణుకు పుట్టించగలిగింది ఐఎస్. తన ప్రాభవం ఇంకా ముగిసిపోలేదంటూ ప్రపంచానికి తన ఉనికిని చాటిచెప్పగలిగింది. ఇరాక్, సిరియాల్లో క్షేత్రస్థాయి యుద్ధంలో ఐఎస్ సొంతంగా ఓడిపోవడం, ఓటమి చిహ్నాలు కనిపించగానే అదేపనిగా కడి పిలుపుమేరకు యుద్ధక్షేత్రాల్లోని వారంతా స్వదేశాలు పట్టడం చూసినప్పుడు, యుద్ధంలో సాధించవలసిన లక్ష్యాన్ని ఇకపై వీరంతా తమ దేశాల్లో నడివీధుల్లో నెరవేర్చే పనిలో ఉంటారని ప్రత్యేకంగా చెప్పుకోనక్కరలేదు.

తనిఖీలు, నిఘాలు, అత్యున్నత సాంకేతిక సంపత్తి ఉన్నప్పటికీ ఈ తరహా వాహనదాడుల నుంచి తమ పౌరులను రక్షించడం ఏ దేశ భద్రతా వ్యవస్థకైనా ఎంతో కష్టం. పండుగలూ, వేడుకలూ జరుగుతున్న సందర్భాల్లో వాహనాలు రాకుండా కొన్ని ప్రాంతాల్లో అడ్డంకులు ఏర్పాటు చేయగలరేమో కానీ, సాధారణ రోజుల్లో వీధుల్లో వాహనాలు తిరగకుండా నిలువరించడం అసాధ్యం. ప్రాణానికి తెగించిన ఒక వ్యక్తి తన కారుని ఆయుధంగా మార్చి నలుగురిని చంపాలని అనుకుంటే ఏ వ్యవస్థలూ ఆ దాడిని నిలువరించలేవు. కుటుంబీకులు, ఇరుగుపొరుగువారు, బంధుమిత్రులు సహకారం లేనిదే ఆటువంటి వ్యక్తులను ముందుగానే గుర్తించడం, నిలువరించడం సాధ్యం కాదు. ఇరాక్, సిరియాల్లో ఇస్లామిక్‌స్టేట్ చావుదెబ్బతిన్న నేపథ్యంలో, ఇప్పుడు స్పెయిన్ దాడి తరహాలో మరిన్ని దాడులు జరిగే అవకాశాలు లేకపోలేదు. ముఖ్యంగా యూరప్ ఇందుకు మానసికంగా సిద్ధపడక తప్పదు. మరింత ఆధునాతనమైన సాంకేతిక వ్యవస్థలు, నిఘా విధానాల వినియోగం వల్ల ముప్పు తగ్గవచ్చునేమో కానీ, పూర్తిగా తొలగిపోదు. ఇస్లామిక్‌స్టేట్‌పై యుద్ధంముగిసిపోలేదని, సుదీర్ఘయుద్ధానికి పాశ్చాత్య సమాజం సిద్ధం కావలసిందేనని బార్సిలోనా ఘటన చెబుతున్నది.

కరపత్రం | వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

ఉద్దానం సమస్యలపై సదస్సు

శ్రీకాకుళం జిల్లాలో పలాస, వజ్రపుకొత్తూరు, మందస, సోంపేట, కంచిలి, కవిటి, ఇచ్ఛాపురం మండలాల వరకు విస్తరించిన జీడి, కొబ్బరి తోటలతో కూడి సముద్ర తీర ప్రాంతమైన ఉద్దానం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. కొబ్బరి, జీడి రైతాంగం తమ పంటలకు సరైన గిట్టుబాటు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారు. శ్రీకాకుళంలో సుమారు 2 లక్షల ఎకరాల్లో జీడి మామిడి పంటలు సాగుచేస్తున్న సన్న చిన్నకారు రైతులు దళారులు (షావుకారులు) నిర్ణయించిన ధరకే తెగనమ్ముకోవలసిన దుస్థితిలో ఉన్నారు. దానికితోడు తుఫాన్‌ల మూలంగా జీడి, కొబ్బరి రైతాంగానికి వెయ్యి కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. వీరి గురించి ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వమే కొబ్బరి, జీడి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గిట్టుబాటు ధరకే తీసుకొని ఉంటే రైతులు కోలుకునే వారు. కొబ్బరి ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉంటే ప్రజలకు ఉపాధి అవకాశాలు లభించి ఉండేవి.

జిల్లాలో 70 వేల కుటుంబాలు ప్రత్యక్షంగాను, మరో 90 వేల మంది పరోక్షంగాను మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్నారు. రూ.800 కోట్ల వార్షికాదాయం ఉన్న మత్స్య వ్యాపారాన్ని ప్రభుత్వం సవ్యంగా పట్టించుకొని ఉంటే, మత్స్యకారుల జీవితాలు మెరుగుపడి ఉండేవి. ప్రతి ఏడాది నాలుగు నెలలు మాత్రమే పని ఉండడంతో అధిక సంఖ్యలో మత్స్యకారులు ఇతర ప్రాంతాలకు, రాష్ట్రాలకు వలసపోతున్నారు. ప్రభుత్వం జెట్టీలు, హార్బర్లు, మరపడవల పంపిణీ, వేట కొరకు డీజిల్ సబ్సిడీ పెంపు వగైరా సంక్షేమ కార్యక్రమాల ద్వారా మత్స్యకారులను ఆదుకోవాలి. దానికితోడు కిడ్నీ వ్యాధి 2015లో 4,500 మందిని బలితీసుకుందని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. దశాబ్దకాలంగా సుమారు 34వేల మంది కిడ్నీ వ్యాధుల బారిన పడ్డారు. వారిలో 10వేల మంది ఆ వ్యాధి కారణంగా మరణించారు. ఉద్దానంలోని పలు సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆగస్టు 20న ఉదయం 10 గంటలకు శ్రీకాకుళం జిల్లా ఉద్దానంలోని బొడ్డపాడులో కొబ్బరి, జీడి రైతాంగంతో పాటు మత్స్యకారుల సమస్యలు, కిడ్నీ వ్యాధి తీవ్రతపై సదస్సు నిర్వహిస్తోంది. ఈ సదస్సులో డి. వెంకట్రావు, ఎ. రాష్ట్రపతి, నంబి నర్సింహయ్య, కర్నాటక వీరాంజనేయులు, విమలక్క, మండిన త్రినాథ్, అనురాధ, నరేష్, అడ్డి మాష్టారు, దాసరి శ్రీరాములు, కె. ఈశ్వర్‌రావు, కె.రాజేష్ తదితరులు పాల్గొంటారు.

– ఆంధ్రప్రదేశ్ రైతు-కూలి సంఘం, శ్రీకాకుళం జిల్లా కమిటీ

నిర్మాణాత్మక దేశభక్తుడు

■ రామచంద్ర గుహ




గతానుగతం

దేశభక్తి, తీవ్ర జాతీయవాదం మధ్య తేడా గురించి ఇటీవల తరచూ ఆలోచిస్తున్నాను. రచయిత, సాంఘిక సంస్కర్త, రాజకీయ కార్యకర్త అయిన బలరాజ్ పురి స్మారకోపన్యాసం వెలువరించేందుకు జమ్మూకు వెళ్ళాను. ఆ సందర్భనే ఆ నా ఆలోచనలకు ప్రేరణ అయింది.

నేడు మన దేశంలో వీర దేశభక్తులు చాలా మంది వున్నారు. పాకిస్థాన్ లేదా చైనానో (కొన్ని సందర్భాల్లో ఆ రెండుదేశాలనూ) తీవ్రంగా దూషించడంలో వారు తమకాలాన్ని గడిపేస్తుంటారు. బలరాజ్ పురి తన దేశ ప్రేమను పూర్తిగా భిన్న రీతిలో వ్యక్తం చేశారు. ఆయన తన సుదీర్ఘ జీవితంలో బ్రిటిష్ వారి నుంచి స్వాతంత్ర్యానికి, కశ్మీర్ మహారాజా నిరంకుశ పాలన నుంచి విముక్తికి, కశ్మీరీల మానవ హక్కుల పరిరక్షణకు, జమ్మూ, లడాఖ్‌ల ప్రాంతీయ స్వతంత్ర ప్రతిపత్తికి అవిరామంగా పోరాడారు.

బలరాజ్ ప్రజా జీవితం భారతీయ దేశభక్తుడుగా చాలా చిన్న వయస్సులోనే ప్రారంభమయింది. క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో పద్నాలుగేళ్ళ వయస్సులోనే ఆయన ఒక ఉర్దూ వారపత్రికను ప్రారంభించారు. దరిమిలా ఆయన పలు దశాబ్దాలపాటు పాత్రికేయుడుగా కొనసాగారు. భారతీయ ముస్లింలు, జమ్మూ, కశ్మీర్ లోయల మధ్య సంబంధాలు, కశ్మీర్‌లో తిరుగుబాటు మూలాలు మొదలైన అంశాలపై ఆయన ఆంగ్లంలో సాధికార గ్రంథాలు రాశారు.

బలరాజ్ తన రచనా వ్యాసంగంతోనేగాక, తన నిజాయితీ, వ్యక్తిగత ధైర్య సాహసాలకు ఎంతో మంది అభిమానాన్ని పొందారు. గత శతాబ్ది చివరి రెండు దశాబ్దాల్లో జమ్మూలో తరచు మతోన్మాద హింసాకాండ ప్రజ్వరిల్లుతుండేది. ఒక పక్క రామ జన్మభూమి ఉద్యమ హిందూ తీవ్రవాదులు, మరోపక్క కశ్మీర్ లోయలో ఇస్లామిక్ తీవ్రవాదులు ఆ హింసాకాండను రెచ్చగొడుతుండేవారు. అప్పట్లో, ఆరు పదుల వయస్సులో వున్న బలరాజ్ పురి ఒక పాత స్కూటర్‌పై జమ్మూ పట్టణమంతా తిరుగుతూ ప్రజల కోపోద్రిక్తతలు హింసాకాండగా పరిణమించకుండా నిరోధించడానికి చేసిన ప్రయత్నాలు ఆయన సమకాలికుల మనస్సులో శాశ్వతంగా నిలిచిపోయాయి.



కులాల, ప్రాంతాల, భాషల, మతాల మధ్య సంబంధాల్లో అనుమానాలు, వైషమ్యాల స్థానంలో పరస్పర గౌరవం, గుర్తింపు చోటుచేసుకున్నప్పుడు మాత్రమే మన దేశం సమైక్యంగా, ప్రజాస్వామిక వ్యవస్థగా మనగలుగుతుంది. ఇటువంటి సమన్వయం కోసమే బలరాజ్ పురి తన జీవితాంతం, మరో మహోన్నత దేశభక్తుడు, సమన్వయకర్త మహాత్మా గాంధీ అడుగు జాడల్లో కృషి చేశారు.

పరస్పర అపమన్మకాలు, వైషమ్యాలు అపారంగా వున్న జమ్మూ-కశ్మీర్ రాష్ట్రంలో బలరాజ్ పూరిని అన్ని ప్రాంతాలు, అన్ని సామాజిక వర్గాలు పూర్తిగా విశ్వసించేవి. 2014 ఆగస్టులో ఆయన చనిపోయినప్పుడు ఒకపత్రిక ఇలా నివాళి అర్పించింది: 'జమ్మూ తన ప్రాంతీయ అస్తిత్వపు మద్దతుదారును కోల్పోయింది; ప్రజాస్వామ్య, మానవ హక్కుల పరిరక్షణకు పోరాడే యోధుడిని కశ్మీర్ కోల్పోయింది; జమ్మూ-కశ్మీర్ మొత్తంగా ఒక శాంతి కార్యకర్తను కోల్పోయింది; జాతి ఒక ఉదారవాద, ప్రగతిశీల వాణిని కోల్పోయింది'.

జమ్మూ-కశ్మీర్‌లో ఎల్లెడలా బలరాజ్‌కు అత్యున్నత స్థాయి గౌరవాదరాలు వున్నాయి. అయితే సొంత రాష్ట్రం వెలుపల ఆయనకు ఉండవలసిన పేరు ప్రఖ్యాతులు లేవు. ఇది ఎంతైనా శోచనీయం. మరెప్పటి కంటే ఇప్పుడే భారతదేశానికి బలరాజ్ పురి లాంటి దేశభక్తుడు అత్యంత అవసరం. నిరంతరం ఏదో ఒక దేశాన్ని దూషించడంలో గాకుండా, మనదేశాన్ని మరింత సహనశీల, మరింత సంపద్వంత సమాజంగా రూపొందడానికి తోడ్పడేమాటలు, చేతల్లో దేశభక్తిని వ్యక్తంచేసే స్త్రీ పురుషుల అవసరం ఇప్పుడు మన భారతావనికి ఎంతగానో వున్నది. దళితులు, స్త్రీలు మొదలైన అణగారిన వర్గాల వారి జీవితాలకు హుందాను కల్పించడానికి కృషి చేస్తూ అదే సమయంలో భాష, కుల మతాలతో విడిపోయివున్న దేశ పౌరుల మధ్య పరస్పర గౌరవం, సహనశీలతను పెంపొందించడానికి పాటుపడటమే నిజమైన దేశభక్తి.

'దాతృత్వం ఇంటి వద్ద ప్రారంభమవుతుంది' అనే నానుడి వున్నది. దేశభక్తి కూడా ఇంటివద్దే ప్రారంభమవుతుంది. బలరాజ్ పురి తన కన్నఊరును, జిల్లాను అమితంగా ప్రేమించారు. అలాగే తన రాష్ట్రాన్ని, దేశాన్ని కూడా అంతకంటే ఎక్కువగా ప్రేమించారు. బలరాజ్ పురి జమ్మూ నగర దేశభక్తుడు, జమ్మూ రాష్ట్ర దేశభక్తుడు, జమ్మూ-కశ్మీర్ దేశభక్తుడు, భారతీయ దేశభక్తుడు– ఈ దేశభక్తులందరూ ఆయనలో ఏకకాలంలో వున్నారు. కన్నఊరు, సొంతరాష్ట్రం పట్ల ప్రగాఢాభిమానం, తనదేశం పట్ల ప్రేమకు ఏ మాత్రం విరుద్ధమైనది కాదని, ఆ రెండూ పరస్పరం సంపూర్ణంగా పొసగే విషయాలేనని బలరాజ్ ఆచరణాత్మకంగా నిరూపించారు. బలరాజ్ తన శక్తియుక్తులను పొరుగురాష్ట్రమైన పంజాబ్‌లో సుస్థిర శాంతి స్థాపనకు, పంజాబీల ఆత్మగౌరవ పరిరక్షణకు ఉపయోగించారు. ఆయన అనర్గళంగా మాట్లాడే అరడజన్ భాషల్లో పంజాబీ ఒకటి. పంజాబీకి బదులు హిందీని ఆదరించాలన్న సంఘ్‌పరివార్ శక్తుల ఒత్తిడికి తలొగ్గొద్దని, తాము సిక్కులతో ఉమ్మడిగా పంచుకొంటున్న మాతృభాషనే తప్పక గౌరవించాలని పంజాబ్ హిందువులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అదే సమయంలో జర్నైల్ సింగ్ భింద్రేన్‌వాలేను, ఆయన నాయకత్వంలోని సిక్కు తీవ్రవాదులను బలరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు.

ప్రతీకల పూజకు దేశభక్తిని కుదించి వేయడానికి కొంతమంది ఇష్టపడతారు. అయితే తిరంగ జెండాను రోజుకు పదిసార్లు పూజించినంత మాత్రాన ఉత్తమ దేశభక్తులవుతారా? మీ ప్రాంతాన్ని, మీ పట్టణాన్ని, మీ జిల్లాను, మీ రాష్ట్రాన్ని, దేశాన్ని మరింత సహనశీల, సమ్మిళిత, ప్రజాస్వామిక నెలవుగా తీర్చిదిద్దడానికి కృషిచేయడమే మరింత నిర్మాణాత్మక, మరింత మన్నికైన దేశభక్తి అవుతుంది.

బలరాజ్ దేశభక్తి ప్రతీకాత్మకమైనదిగాక సమగ్రమైనది. పదేపదే 'మేరా భారత్ మహాన్' అని నినదిస్తూ, మధ్యమధ్యలో 'పాకిస్థాన్ మూర్ధాబాద్' అని అరిచే తీరులో ఆయన ఎప్పుడూ మాతృభూమి పట్ల తన ప్రేమను వ్యక్తం చేయలేదు. ఆయన సదా దేశభక్తియుతంగా ప్రవర్తించారు. తన రచనా వ్యాసంగం ద్వారా నిజమైన దేశభక్తిని పెంపొందించారు. నిత్యజీవితంలో విభిన్న వర్గాల మధ్య పరస్పర గౌరవాన్ని పెంపొందించడానికి కృషిచేశారు. భారత రాజ్యాంగ ఆదర్శాలకు అనుగుణంగా దేశాన్ని తీర్చిదిద్దడానికి బలరాజ్ తన జీవితాంతం పాటుపడ్డారు.

ఏడు దశాబ్దాల స్వాతంత్ర్యం అనంతరం కూడా భారత్ ఒక తీవ్ర విభజిత సమాజంగా ఉండిపోయింది. అధికార లాలసతో రాజకీయవేత్తలు, టీఆర్‌పీలను పెంచుకొనే ఆరాటంతో మీడియా ఈ విభజనలను మరింతగా పెంచుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో, వివిధ వర్గాల మధ్య సమన్వయం సాధించడం మన దేశంలో అత్యంత కష్టమైన పనుల్లో ఒకటి. అంతేకాదు అత్యంత ఆవశ్యక కర్తవ్యం కూడా. కులాల, ప్రాంతాల, భాషల, మతాల మధ్య సంబంధాలలో అనుమానాలు, వైషమ్యాల స్థానంలో పరస్పర గౌరవం, గుర్తింపు చోటుచేసుకున్నప్పుడు మాత్రమే మన దేశం సమైక్యంగా, ప్రజాస్వామిక వ్యవస్థగా మనగలుగుతుంది. ఇటువంటి సమన్వయం కోసమే బలరాజ్ పురి తన జీవితాంతం, మరో మహోన్నత దేశభక్తుడు, సమన్వయకర్త మహాత్మా గాంధీ అడుగుజాడల్లో కృషిచేశారు.

(వ్యాసకర్త చరిత్రకారుడు)

ఎందుకీ కపట రాజకీయం?


త్వమేవాహం అన్నట్లు అన్నీ తానై ప్రభుత్వాధినేతకు ఆత్మగానో, ప్రేతాత్మగానో, అక్రమాలకు అంతరాత్మగానో వెలుగొందిన కేవీపీ రామచంద్రరావు నేడు ఆదర్శాలు వల్లిస్తూ, వెటకారాలు చేస్తూ, అబద్ధాలు వండివారుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖలు రాయడం హాస్యాస్పదం. కన్నులు పొడుచుకున్నా భవిష్యత్తు కనిపించని గాఢాంధకారంలో చిక్కుకున్న కాంగ్రెస్ నాయకుడు కేవీపీ రామచంద్రరావుకు ఏ అబద్ధం అన్నా రక్షించలేకపోతుందా అన్న ఆశతో అబద్ధాల లేఖలు రాస్తున్నారు ప్రజలను మోసం చేయడానికి. అంతేగాకుండా తానుచేసిన పాపాలు లేఖలతోనన్నా తొలగించుకుందామన్న భ్రమల్లో ఉన్నారు కేవీపీ.

ఎవరైనా రాష్ట్రం, ప్రజలు పోలవరం, ప్రత్యేకహోదా, అవినీతి, నిజాయితీ, వంటి అంశాలపై ముఖ్యమంత్రికి లేఖలు రాసేముందు నాకు నైతికత, అర్హత ఉన్నదా అని ఆలోచిస్తారు. నిబద్ధత, నిజాయితీ, నిస్వార్థం, అంకితభావంతో ప్రజలకు, రాష్ట్రానికి మేలుచేసిన వారు ఎవరైనా లేఖలు రాయవచ్చు. ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తేవడంలో తప్పులేదు. కానీ ప్రతి అంశానికి రాజకీయం జోడించి లేఖలు రాయడమేమిటి? నేడు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలు అన్నిటికీ కారణం కాంగ్రెస్ పార్టీ స్వార్థ రాజకీయం కాదా? మీ బాధను జనం బాధగా చిత్రించేందుకు ప్రభుత్వంపై విషం కక్కడం ఏమిటి? అధికారంలో ఉన్నప్పుడు దోచుకోవడం, అధికారంలో లేనప్పుడు దయామయులుగా నటిస్తూ అబద్ధాలతో లేఖలు రాస్తారా? అధికారంలో ఉన్నప్పుడూ ప్రజల కడుపుకొట్టి మీ కడుపే కైలాసంగా వ్యవహరించింది వాస్తవం కాదా?

నేడు పోలవరాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ 2019నాటికి పూర్తిచేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువదలని విక్రమార్కుడుగా వ్యవహరిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కంటిమీద కునుకు లేకుండా బాధపడుతున్నారు. ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 65శాతం పూర్తి కావడంతో వారికి దిక్కుతోచడం లేదు. అందుకే పోలవరం నిర్మాణంలో తన పాత్ర కూడా ఉందని చెప్పి ప్రజల్ని మభ్యపెట్టడానికి పదే పదే అబద్ధాలతో కేవీపీ చంద్రబాబుకు లేఖలు రాస్తున్నారు. పేరు మార్చడం తప్ప పోలవరం విషయంలో మీరు సాధించింది ఏంటని కేవీపీ తన లేఖలో పేర్కొనడం, పోలవరాన్ని జీవనాడిగా గుర్తించేలా చేయడంలో తన పాత్ర ఉన్నదని కేవీపీ తన లేఖలో అత్యుత్సాహం చూపడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. పోలవరం నిర్మాణంలో నిర్మాణాత్మక పాత్ర పోషించాలన్నదే తన కోరిక అని లేఖలో పేర్కొన్నారు. కానీ అత్యాశతో తనకు సంబంధం లేకుండా స్వార్థంతో కేవీపీ గొంతెమ్మ కోరికతో వ్యవహరిస్తున్నారు. ఉట్టికి ఎగరలేని పెద్దమనిషి స్వర్గానికి ఎగరాలి అనుకోవటం అత్యాశే. అటువంటి విపరీత ప్రయత్నాలు మానుకోవటం మంచిది. పోలవరాన్ని అడ్డుకునే పాత్ర తప్పా కేవీపీ చేసింది ఏమిటి? అట్లాగే పోలవరానికి 1981లోనే శంకుస్థాపన జరిగిందని, 2004కు ముందు మీరు పోలవరాన్ని పూర్తిచేసి ఉంటే ఆంధ్రప్రదేశ్‌ను ఊహించుకుంటేనే ఒళ్లు పులకరిస్తుందన్నారు కేవీపీ. కానీ 1989 నుంచి 1994వరకు, 2004 నుంచి 2014వరకు రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నది కదా! అప్పుడు మీరు ఎందుకు పోలవరాన్ని పూర్తిచేయలేదు? పోలవరం పూర్తిచేస్తే ఆంధ్రప్రదేశ్ గురించి ఊహించుకుంటే ఒళ్లు పులకరించే విషయం అప్పుడు గుర్తురాలేదా? 2004లో అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టును పట్టించుకోకుండా కమిషన్లకు కక్కుర్తిపడి సగం, సగం కాలువలు త్రవ్వి ప్రజాధనం దోచుకున్నారు తప్పా ప్రాజెక్టు నిర్మాణంపై దృష్టి పెట్టారా? పోలవరానికి కాంగ్రెస్ పార్టీ ఏం చేసిందని లేఖలు రాస్తున్నారు.

అట్లాగే గ్రావిటీ ద్వారా 2019 నాటికి నీరు ఇవ్వగలిగితే ఆంధ్రప్రదేశ్ ప్రజలను ఎలాగైనా ఒప్పించి అపరభగీరథుడు బిరుదు ఇప్పిస్తాను అంటూ కేవీపీ తన లేఖలో వెటకారం చేశారు. కానీ కేవీపీ లాంటి వారు అపర భగీరథుడు అన్న బిరుదు చంద్రబాబుకు ఇప్పించ అవసరంలేదు. ఇప్పటికే చంద్రబాబుకు ప్రజలు అపర భగీరథుడు అన్న బిరుదు ఇచ్చారు. ఆత్మ, అంతరాత్మ ఇద్దరూ కలిసి దోపిడీ కోసం జలయజ్ఞం తలపెట్టి రూ.90వేల కోట్లు ఖర్చుపెట్టి 90వేల ఎకరాలకు కూడా నీరు ఇవ్వకుండా వేలకోట్లు ప్రజాధనం దోచుకు తిన్నందుకు అపర అవినీతిపరులుగా ప్రజలు మీకు బిరుదు ఇచ్చిన విషయం గుర్తించాల్సి ఉంది. అట్లాగే పోలవరం విషయంలో నియంతలు పాలించినా ఇంత కర్కశంగా వ్యవహరించి ఉండేవారు కాదు. కానీ కాంగ్రెస్ పార్టీ పోలవరంపై కర్కశంగా వ్యవహరించిన విషయాన్ని ప్రజలకు తెలియాల్సిన అవసరముంది. రాజ్యసభలో 2014, ఫిబ్రవరి 20న ప్రధాని మన్మోహన్ సింగ్ హామీ మేరకు కేంద్ర హోం శాఖ మార్చి1న కేంద్ర కేబినెట్‌కు ఏడు ముంపు మండలాలను బదలాయించేందుకు వీలుగా సెక్షన్-3 సవరణ చేస్తూ ఆర్డినెన్సు జారీ చేసేందుకు సిఫార్సు చేసింది.

కానీ మార్చి 2న ప్రధాని మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో సమావేశమైన



కేంద్ర కేబినెట్ హోం శాఖ విజ్ఞప్తిని తిరస్కరించింది వాస్తవం కాదా? దీనికి కేవీపీ సమాధానం చెప్పగలరా? అపాయింటెడ్ డే (2014 జూన్ 2) లోపల ఏడు మండలాలను ఏపీలో ఆర్డినెన్సు ద్వారా విలీనం చేసే అవకాశముంది. కానీ తెలంగాణరాష్ట్రం ఏర్పడి అటు ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం ఏర్పడి ప్రత్యేక రాష్ట్రంగా అమల్లోకి వస్తే తెలంగాణ అనుమతి లేకుండా ముంపు మండలాలను ఏపీకి బదలాయించడానికి అవకాశం ఉండేదికాదు. ఇటువంటి రాజ్యాంగపరమైన అంశాన్ని దృష్టిలో పెట్టుకొని దూరదృష్టితో వ్యవహరించి పోలవరం నిర్మాణానికి అడ్డంకులు తొలగించింది చంద్రబాబునాయుడు.పోలవరం నిర్మాణం పూర్తిచేయడంపై కాంగ్రెస్ పార్టీకి, కేవీపీకి ఉన్న శ్రద్ధ, చిత్తశుద్ధి ఏమిటో ఏపీ ప్రజలు అర్థం చేసుకోవాల్సి ఉంది. నేడు పోలవరంపై కపట ప్రేమ చూపిస్తూ, చంద్రబాబుపై ఆరోపణలు చేస్తూ లేఖలు రాస్తున్నారు.

ఆరోజు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో బదలాయించకుండా కేంద్ర కేబినెట్ తిరస్కరించినా నోరు మెదపని కేవీపీ రామచంద్రరావు ఈ రోజు పోలవరంపై అంతా తానే చేశానని లేఖలు రాయటం సిగ్గుచేటు. ఆరోజు రెండోసారి రాజ్యసభ సభ్యత్వం ఇచ్చినందుకు కృతజ్ఞతగా ముంపు మండలాలు ఆంధ్రప్రదేశ్‌కి బదలాయించకపోయినా కేంద్ర నిర్ణయాన్ని కేవీపీ వ్యతిరేకించలేదు. ముంపు మండలాలను ఏపీకి ఇవ్వకూడదు అని కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం. పోలవరం పూర్తిచేయాలన్న చిత్తశుద్ధి ఉండి ఉంటే విభజన చట్టం రూపొందించిన నాడే ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలన్నీ చట్టంలోనే పొందుపరిచి ఉండేవారు.

అట్లాగే ప్రత్యేకహోదా, ఆర్థికలోటు విభజన బిల్లులో చేర్చిన మిగిలిన అంశాలపై కేవీపీ తన లేఖలో మొసలి కన్నీరు కార్చారు. రాష్ట్రానికి అన్యాయం చేసినవారు రాష్ట్రానికి అన్యాయం జరుగుతుందని గగ్గోలు పెట్టడం విడ్డూరంగా ఉంది. కానీ విభజనతో రాష్ట్రం ఎదుర్కొబోయే సమస్యలు పరిష్కరించకుండా బిల్లును నిజాయితీగా, పారదర్శకంగా, ప్రజామోదంగా రూపొందించకుండా రాష్ట్రానికి అన్యాయం చేసింది మీరు కాదా? ప్రత్యేకహోదాను బిల్లులో చేర్చకుండా అన్యాయంగా బిల్లును రూపొందించిన కాంగ్రెస్ మేధావులు నేడు ఏపీకి అన్యాయం జరుగుతుందని గగ్గోలుపెట్టడం ఎవరిని మోసం చేయడానికి? విభజన సమయంలో రాష్ట్రంపై ఈ మాత్రం ప్రేమ అయినా చూపకుండా నిరంకుశంగా వ్యవహరించింది కాంగ్రెస్ పార్టీ కాదా? లోక్‌సభ సాక్షిగా ఏపీకి ప్రత్యేకహోదా ఇవ్వొద్దని కాంగ్రెస్ పార్టీ సభ్యుడు వీరప్ప మొయిలీ అడ్డుపడింది వాస్తవం కాదా? ప్రత్యేకహోదా ఏపీకి ఇస్తే పరిశ్రమలన్నీ ఆంధ్రప్రదేశ్‌కి వెళ్లిపోతాయని అడ్డుపడింది మీ పార్లమెంటు సభ్యుడు కాదా? అట్లాగే అవినీతిని అబ్రకదబ్ర అని మాయం చేశానని చెప్పుకుంటున్న మీరు ఈ మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌కి చేసింది ఏమిటని కేవీపీ తన లేఖలో పేర్కొన్నారు. కేవీపీ అవినీతి గురించి మాట్లాడుతుంటే గురివిందలు కూడా సిగ్గుపడుతున్నాయి. రాజకీయంగా, ఆర్థికంగా ఉపయోగపడితే చాలు ఎన్ని తప్పులు చేసినా పర్వాలేదు అన్న విధంగా వ్యవహరించి ఆంధ్రప్రదేశ్ పరువు గంగలో కలిపిన కేవీపీ అవినీతి గురించి మాట్లాడటం సిగ్గుచేటు.

రాష్ట్రాన్ని అవినీతి పరులకు స్వర్గధామంగా మార్చింది కేవీపీనే. నీకిది, నాకది ఫార్ములా ప్రవేశపెట్టి మోసపూరిత లావాదేవీలకు రాష్ట్రాన్ని అడ్డాగా మార్చి వేలకోట్లు ప్రజాధనం దోపిడీకి కారణమైన జగత్ జంత్రీలు, జగత్కిలాడీలు కేవీపీ రామచంద్రరావు, జగన్ లేనని జగమంతా తెలుసు. అవినీతిని వ్యవస్థీకృతం చేసి ఆర్థిక ఉగ్రవాదులను ప్రేరేపించి కుట్రలకు, కుతంత్రాలకు నిలయంగా మార్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఉపేక్షించరని కేవీపీ గుర్తించాలి. నా గురించి, నా సంస్థ గురించి ఒక్క మాట అంటూ మాజీ విజిలెన్స్ కమిషనర్ రామచంద్ర సమాల్ 2007, సెప్టెంబర్ 14న ఒక సమగ్ర నివేదికను ప్రజలముందు ఉంచారు. ముఖ్యమంత్రి పేష, సలహాదారు, మంత్రులు, అధికార యంత్రాంగం అవినీతి, ప్రభుత్వ పెద్దల వ్యవహారం చూస్తే సమాధిలోని మహాత్మాగాంధీ సిగ్గుతో మళ్ళీ మరణిస్తారు అన్నారు రామచంద్ర సమాల్. దీనికి కేవీపీ సమాధానం చెప్పగలరా?

సహజ వనరులను కొల్లగొట్టడం కోసం ఆత్మ, అంతరాత్మలు గనుల గజనీల్లా పేట్రేగిపోయిన విషయం దేశమంతా తెలుసు. కావున క్యారెక్టర్ లేని కేవీపీ లాంటి వారి లేఖలకు ప్రజలు ప్రభావితులు అవుతారు అనుకోవడం కేవీపీకి భ్రమగానే మిగిలిపోతుంది. ఏది ఏమైనా పోలవరంపై చేయాల్సిన బాగోతం అంతా చేసి ఈ రోజు పోలవరంపై కపట ప్రేమ చూపిస్తూ అంతా తానే చేశానని లేఖలు రాసి ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు కేవీపీ. పోలవరం పూర్తయితే తమకు పుట్టగతులు ఉండవన్న భయం వారిని వెంటాడుతోంది. పోలవరం పూర్తయితే ఆ క్రెడిట్ చంద్రబాబుకు దక్కుతుందన్న అక్కసుతో ఆయనపై అవాస్తవాలతో లేఖలు రాస్తూ విషం కక్కుతున్న విషయాన్ని ప్రజలందరూ గుర్తించాల్సిన అవసరముంది. కపట లేఖాయనంతో జనం కళ్లకు గంతలు కట్టే ప్రయత్నం చేస్తున్నారు కేవీపీ.

■ దేవినేని ఉమా మహేశ్వరరావు

జలవనరుల శాఖ మాత్యులు

ఆ దారుణానికి దశాబ్దం

'మా మీద గ్రేహౌండ్స్ పోలీసులు అత్యాచారం చేసారు. మాకు న్యాయం చేయండి' అని విశాఖపట్నం జిల్లా, ఏజెన్సీ ప్రాంతంలోని జి.మాడుగుల మండలం, నుర్మాతి పంచాయతీకి చెందిన పదకొండు మంది కోందు ఆదివాసీ మహిళలు న్యాయపోరాటం చేస్తున్నారు. పది సంవత్సరాల నుంచి అన్ని ప్రభుత్వ సంస్థల, రకరకాల న్యాయస్థానాల తలుపులు తట్టి, చివరకు అత్యున్నత సుప్రీంకోర్టు దగ్గరకు వెళ్ళి, ఇంకా న్యాయం కోసం వారు ఎదురుచూస్తున్నారు. ఈ నెల 20వ తేదీకి ఈ ఆదివాసీ మహిళలపై అత్యాచారం జరిగి సరిగ్గా పది సంవత్సరాలు.

2007, ఆగస్టు 20న గ్రేహౌండ్స్ పోలీసులు నక్సలైట్ల కోసం కూంబింగ్ పేరుతో, ఉదయం 6 గంటలకు వాకపల్లి గ్రామంపై దాడిచేసి 11 మంది ఆదిమ తెగ స్త్రీలపై అత్యాచారానికి పాల్పడి విధ్వంసం సృష్టించారు. తెల్లవారగానే ఇంట్లో వాకిలి శుభ్రం చేసుకుంటూ నీళ్ళు తెచ్చుకుంటూ, కాలకృత్యాలు తీర్చుకుంటున్న స్త్రీలపై తుపాకులు చూపించి పశువుల దొడ్లలోకి, ఊరి వెనక వైపు, మెట్టగడ్డ మీద ఉన్న గడ్డి దుబ్బల్లోకి లాక్కెళ్లి అత్యాచారం చేసారు. అదే రోజు సాయంత్రం స్థానిక శాసనసభ్యుడి సహాయంతో ఆ మహిళలు పాడేరు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసారు. ఆయన ఆదేశాల మేరకు పాడేరు పోలీసులు ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. వారిని తక్షణమే వైద్యపరీక్షల నిమిత్తం విశాఖపట్నంలోని కింగ్ జార్జి ఆసుపత్రికి పంపించాలని కూడా సబ్ కలెక్టర్ ఆదేశించారు. అయితే విచారణ ప్రక్రియ, వైద్యపరీక్షలు కాకముందే, ప్రభుత్వం అబద్ధాల పర్వం మొదలయింది. అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌లో డీజీపీ వాకపల్లి మహిళలపై అత్యాచారం జరగలేదని, పోలీసులు కూంబింగ్ కోసమే వెళ్ళారని, ఇదంతా మావోయిస్టు పార్టీ దురుద్దేశంతో చేస్తున్న ప్రచారం అని విలేకర్ల సమావేశంలో ప్రకటించారు. అప్పటి హోం శాఖ మంత్రి జానారెడ్డి ఈ సంఘటనలో వాస్తవం లేదని, అంతా అభూత కల్పన అని అధికారిక ప్రకటన చేసారు. విచారణ జరిపిస్తామనే మాట అనలేదు.

వాకపల్లి ఆదివాసీలపై అత్యాచారంలో నిందితులైన పోలీసులపై కేసు నడపాలా వద్దా అన్న అంశం దశాబ్దకాలం గడిచినా ఇంకా నిర్ధారణ కాలేదు. భయంకరమైన న్యాయప్రక్రియలో బాధితులు ఒక్కొక్క మెట్టు ఎక్కే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. పదకొండు మంది బాధితుల్లో ఇద్దరు అనారోగ్యంతో మరణించారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న వేలకొద్దీ కేసుల్లో, ఈ ఆదివాసీ మహిళల డాకెట్ ఎంత లోతులోఉందో, ఎప్పుడు పైకివస్తుందో చెప్పడం కష్టం. అయినా ప్రజాస్వామిక వాదులుగా బాధిత ఆదివాసీ మహిళలకు న్యాయం జరిగేలా మన కృషిని మనం కొనసాగించాలి.

బాధిత మహిళలను పాడేరు ఎస్పీ, డీఎస్పీలు విశాఖ కేజీహెచ్‌కు తీసుకెళ్ళే బదులు అనకాపల్లి తీసుకెళ్లారు. బాధితుల వెంట ఉన్న ఆదివాసీ సంఘాల నాయకులు గొడవ చేయడంతో ఆ తెల్లవారి విశాఖపట్నం తీసుకెళ్ళారు. అప్పటికే అత్యాచారం జరిగి 24 గంటలు దాటింది, వాళ్ళ శరీరాలపై ఎటువంటి అత్యాచార ఆనవాళ్లు గుర్తుపట్టకుండా ఉండటానికి పోలీసు అధికార్లు ఈ కుట్రకు పాల్పడ్డారు. 21వ తేదీ విశాఖపట్నంలో కలెక్టర్ కార్యాలయం ముందు మహిళాసంఘాలు, ప్రజాసంఘాలు ధర్నా నిర్వహించడంతో, 22 నాడు ఎస్పీ అకున్ సబర్వాల్ కోచింగ్‌లో పాల్గొన్న గ్రేహౌండ్స్ పోలీసులను విచారించి అత్యాచారం జరగలేదని ప్రకటించాడు. ఈ వార్త తెలిసి ఏజెన్సీలో బంద్ జరిగింది. దీనికి స్పందనగా పాడేరు సబ్ కలెక్టర్ వాకపల్లి గ్రామానికి వెళ్ళి సంఘటనపై విచారణ ఊసెత్తకుండా మహిళలకు గేదెలు, మేకలు ఇతర ప్రభుత్వ సహాయం అందిస్తానని వాగ్దానం చేసాడు. మహిళా సంఘాలు, ప్రజాసంఘాలు, హక్కుల సంఘాలు వాకపల్లికి వెళ్లి నిజ నిర్ధారణ చేసి సమావేశాలు నిర్వహించడంతో, ఆ మహిళలకు న్యాయం చేయాలనే ఆందోళన తీవ్రమైంది. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య హైకోర్టులో ప్రజాప్రయోజనాల వ్యాజ్యం వేయడంతో, ఈ సంఘటనను సీబీసీఐడీతో విచారణ చేయించమని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది.



హైకోర్టు ఆదేశించిన 40రోజుల తర్వాత సీబీసీఐడీ కేసుపై విచారణ ప్రారంభమయింది. ఈ లోపు సంఘటన జరిగిన స్థలంలో పడి పగిలిపోయిన గాజు ముక్కలను ఇతర సాక్ష్యాధారాలన్నింటినీ రహస్యంగా పోలీసులు మాయం చేసారు. విచారణ నిమిత్తం వాకపల్లికి వచ్చిన సీబీసీఐడీ ఎస్పీ శివానందరెడ్డి, బాధితుల వాంగ్మూలాలు మాత్రమే రికార్డు చేశారు. అత్యాచారం జరిగిన స్థలాలను నిశితంగా పరిశీలించి ఆధారాలు సేకరించడానికి ఉత్సాహం చూపలేదు. అత్యాచారం జరిగిన ఆనవాళ్లు మీ శరీరాలపై కనపడటం లేదు కాబట్టి, అత్యాచారం కథనం నమ్మశక్యంగా లేదనే నిర్ధారణకు కూడా వచ్చాడు. ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ నాగిరెడ్డిని విచారణ కోసం నియమించింది. ఆయన గ్రామాన్ని దర్శించి, ఐటీడీఏ అధికార్లను, పోలీసులను కలిసి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాడు. నాగిరెడ్డి తన నివేదికలో ఘటనకు సంబంధించి కొన్ని ప్రత్యక్ష సాక్ష్యాలు పేర్కొన్నారు. జిల్లాకలెక్టర్, ఎస్పీ బాధ్యతగా వ్యవహరించి స్పందించలేదని, వారిపై చర్యలు తీసుకోమన్నారు. ఆదివాసీ ఐక్యపోరాట సమితి డిమాండ్‌ను ఆమోదించి ప్రభుత్వం ఎస్.ఆర్.శంకరన్‌తో విచారణ చేయిస్తే ఆదివాసీ సమాజం సంతృప్తి పడుతుందని చెప్పారు. కానీ ప్రభుత్వం ఆయన అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోలేదు.

అత్యాచారానికి గురైన మహిళలు సీబీసీఐడీ నివేదిక పూర్తిగా అసత్యాలతో నిండి ఉందని, జోక్యం చేసుకొని న్యాయం చేయమని నివేదికను సవాలు చేస్తూ 2008 ఏప్రిల్‌లో పాడేరు మేజిస్ట్రేట్ కోర్టులో నిరసన వ్యాజ్యం దాఖలు చేసారు. పాడేరు కోర్టు మహిళలు వేసిన పిటిషన్‌ను పరిగణనలోకి తీసుకోకుండా ఆదేశాలు జారీచేయమని నిందితులైన 21మంది గ్రేహౌండ్స్ పోలీసులు హైకోర్టులో కేసువేసి, నిలుపుదల ఉత్తర్వులు తెచ్చుకున్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత నిందితులు 21 మందిలో 13 మందిపై విచారణ జరపమని హైకోర్టు, పాడేరు మేజిస్ట్రేట్ కోర్టుకు సూచిస్తూ తీర్పుఇచ్చింది. ఇదంతా జరగడానికి ఐదు సంవత్సరాలు పట్టింది. పాడేరు కోర్టులో విచారణ ప్రారంభం కాకముందే 2012 ఏప్రిల్ మాసంలో 13 మంది గ్రేహౌండ్స్ పోలీసులు నిందితులు సుప్రీంకోర్టుకు వెళ్ళి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారు. భారతదేశ సుప్రీం కోర్టు గ్రేహౌండ్స్ పోలీసులపై కేసు నడపవచ్చు లేదా అనే విషయం మాత్రమే చెబుతుంది. వాళ్ళు నేరం చేసారా, లేదా అన్న విషయం, కేసు సక్రమంగా నడిస్తే కింద కోర్టులో చెప్పాలి. పోలీసులు, అధికార్లు రకరకాల ప్రయత్నాలు చేసి సాక్ష్యాధారాలు లేకుండా ప్రయత్నం చేసారు. ఉన్న సాక్ష్యాలను లెక్కలోకి తీసుకోలేదు. వైద్య పరీక్ష చేయించడానికి ఉద్దేశ్యపూర్వకంగా ఆలస్యం చేసారు. బాధితులందరూ వివాహితులే. అత్యాచారం జరిగిందా అని చెప్పడం కష్టం అన్నారు. అత్యాచార ప్రయత్నం జరుగుతుంటే ప్రతిఘటించిన ఆధారాలు కనపడటం లేదు అన్నారు. ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపిన నమూనాల్లో వీర్య కణాలు లేవు అన్నారు. ల్యాబ్‌లు, హాస్పిటల్ నమూనాలు సేకరించేలోపు పలుమార్లు మూత్ర విసర్జన చేయడం, శరీర భాగాలను నీటితో శుభ్ర పరచుకున్న విషయం పట్టించుకోలేదు. నాగిరెడ్డి తన నివేదికలో, ఆదివాసీలు చాలా నిజాయితీపరులని, ప్రాణం పోయినా అబద్ధమాడరని, ఇంత గట్టిగా విషయాలు చెబుతున్నారంటే, నిశితంగా పరిశీలించే అవసరం ఉందని చెప్పినా ప్రభుత్వం పట్టించుకోలేదు.

వాకపల్లి ఆదివాసీలపై అత్యాచారం చేసిన నిందితులైన పోలీసులపై కేసు నడపాలా వద్దా అన్న అంశం దశాబ్ద కాలం గడిచినా ఇంకా నిర్ధారణ కాలేదు. భయంకరమైన న్యాయ ప్రక్రియలో బాధితులు ఒక్కొక్క మెట్టు ఎక్కే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. పదకొండు మంది బాధితుల్లో ఇద్దరు అనారోగ్యంతో మరణించారు. సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న వేల కొద్దీ కేసుల్లో, ఈ ఆదివాసీ మహిళల డాకెట్ ఎంత లోతులో ఉందో, ఎప్పుడు పైకి వస్తుందో చెప్పడం కష్టం. అయినా ప్రజాస్వామిక వాదులుగా బాధిత ఆదివాసీ మహిళలకు న్యాయం జరిగేలా మన కృషిని మనం కొనసాగించాలి.

■ యస్. జీవన్ కుమార్

మానవ హక్కుల వేదిక


(వాకపల్లి సంఘటన జరిగి ఆగస్టు 20 నాటికి పదేళ్ళు)

మళ్లీ మోదీయే.. కానీ

- **ఈసారి కొంత ఆందోళనకరం**

న్యూఢిల్లీ, ఆగస్టు 18: పెద్ద నోట్ల రద్దు.. నల్ల కుబేరులపై ఉక్కుపాదం.. సరిహద్దుల్లో సర్జికల్ స్ట్రైక్స్.. ఈ ఏడాదిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలన విజయాలు. అదే సమయంలో, పెద్ద నోట్ల రద్దు కారణంగానే అర శాతం పడిపోయిన జీడీపీ! 15 లక్షలకు పైగా ఉద్యోగాల్లో కోతలు! ఇవి మోదీకి ఆందోళన కారకాలు. అందుకే.. దేశవ్యాప్తంగా ఇప్పటికీ మోదీ హవా కొనసాగుతోంది. కానీ, ఆయనకు ఇబ్బందికర పరిణామాలూ జరుగుతున్నాయి. ఇండియా టుడే తాజాగా నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ద నేషన్' సర్వే వివరాలివి. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన సర్వేకు, ఇప్పటి సర్వేకు స్పష్టమైన మార్పు కనిపిస్తోందని వెల్లడించింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీయేకు 349 సీట్లు వస్తాయని అంచనా వేసింది. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన సర్వేతో పోలిస్తే 11 సీట్లు తగ్గాయని పేర్కొంది. అదే సమయంలో, యూపీఏ 75 సీట్లకు పరిమితం అవుతుందని, ఇతర ప్రతిపక్ష పార్టీలకు 119 సీట్లు వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. ఎన్డీయేకు 42 శాతం ఓట్లు; యూపీఏకు 30 శాతం; ఇతర ప్రతిపక్షాలకు 28 శాతం ఓట్లు వస్తాయని సర్వేలో తేలింది. అలాగే, బీజేపీకి సొంతంగా 298 సీట్లు వస్తాయని, వరుసగా రెండో సర్వేలో కూడా బీజేపీ సొంతంగా ఏర్పాటు చేస్తుందనే వెల్లడైందని స్పష్టం చేసింది. అయితే, బిహార్లో జేడీయూ, బీజేపీ జట్టు కట్టక ముందు ఈ సర్వే నిర్వహించామని, 2019 ఎన్నికల్లో బీజేపీ, జేడీయూ పొత్తు పెట్టుకుంటే కనక ఎన్డీయే 400 సీట్లకు పైగా సాధించే అవకాశం ఉందని అంచనా వేసింది. స్వతంత్ర భారత చరిత్రలోనే అత్యుత్తమ ప్రధానిగా మోదీని సర్వే ప్రొజెక్ట్ చేసింది. నెహ్రూ, ఇందిర, వాజపేయిలను తోసిరాజని మోదీకే ఎక్కువ మార్కులు వచ్చాయి.

వణుకుతున్న స్పెయిన్!



స్పెయిన్‌లో గురు, శుక్రవారాల్లో జరిగిన ఉగ్రదాడుల క్రమాన్ని తెలిపే చిత్రం

కేంబ్రిల్స్‌లో మరో ఉగ్రదాడి.. పాదచారులపైకి దూసుకెళ్లిన కారు.. ఒకరి మృతి

బార్సిలోనా, ఆగస్టు 18: స్పెయిన్ మరో ఉగ్రదాడితో వణికిపోయింది. బార్సిలోనాలో గురువారం తొలి ఉగ్రదాడి జరిగిన.. 8 గంటల్లోనే బార్సిలోనాకు 100 కిలోమీటర్ల దూరంలోని కేంబ్రిల్స్‌లో ఉగ్రవాదులు దాడికి పాల్పడ్డారు. శుక్రవారం తెల్లవారుజామున ఆడి కారుని శరవేగంగా పాదచారులపైకి నడిపి ఓ పోలీసుతో సహా ఏడుగురిని గాయపర్చారు. క్షతగాత్రుల్లో ఒకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఉగ్రవాదులున్న కారు అదుపు తప్పి బోల్తా పడింది. కారును చుట్టుముట్టిన పోలీసులు అందులోని ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. ఉగ్రవాదుల నకిలీ సూసైడ్ బెల్టులను ధరించి ఉన్నారని, అంతా డ్రగ్స్ తీసుకొని ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ఐదుగురికి బార్సిలోనా దాడితో సంబంధముందని పోలీసులు ప్రకటించారు. స్పెయిన్ జంటదాడులు తమ పనేనని ఐఎస్ ప్రకటించింది. జంట ఉగ్రదాడుల్లో మొత్తం 14మంది మృతి చెందారు. బార్సిలోనా దాడిలో మొత్తం 130 మంది గాయపడగా ఏడుగురి ఆచూకీ తెలియరావడం లేదు. ఈ దాడిలో భారతీయులు ఎవ్వరూ గాయపడలేదు. ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి స్పెయిన్ రాజు కింగ్ ఫిలిప్ నివాళులర్పించారు. భారత ప్రధాని మోదీ స్పెయిన్ ఉగ్రదాడులను ఖండించారు.


మౌసా ఓకబీర్

సూత్రధారి 18 ఏళ్ల యువకుడు

స్పెయిన్ జంట దాడులకు 18 ఏళ్ల మౌసా ఓకబీర్ సూత్రధారిగా భద్రతాదళాలు గుర్తించాయి. అతని కోసం భద్రతాదళాలు పెద్ద ఎత్తున వేట కొనసాగిస్తున్నాయి. రిపోల్‌కు చెందిన మౌసా తన సోదరుడు డ్రిస్ ఓకబీర్ గుర్తింపుకార్డును దొంగలించి, ఓ వ్యానును అద్దెకు తీసుకుని దాడికి పాల్పడినట్లుపోలీసులు తెలిపారు. మౌసా సోదరుడు డ్రిస్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. కాగా, స్పెయిన్‌లో భారీ విధ్వంసం సృష్టించేందుకు ఉగ్రవాదులు కుట్ర పన్నినట్లు స్పెయిన్ భద్రతా దళాలు గుర్తించాయి. దేశవ్యాప్తంగా భారీ దాడులు చేసేందుకు స్పెయిన్ దక్షిణ ప్రాంతంలోని అల్కనార్ పట్టణంలో పెద్ద ఎత్తున బాంబుల తయారీని ఉగ్రవాదులు చేపట్టారు. బాంబులు తయా రు చేస్తున్న ఇంటిలో బుధవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. దీనిపై పోలీసులు విచారణ చేపట్టడంతో ఉగ్ర కుట్ర వెలుగుచూసింది. అల్కనార్ ఘటనతో ఉగ్రవాదులు తమ వ్యూహాన్ని మార్చుకొని వాహనాలతో పాదచారులపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. బార్సిలోనాలో వారి ప్రయత్నం ఫలించగా కేంబ్రిల్స్‌లో పోలీసులు వారి కుట్రను భగ్నం చేశారు.

మూడు ఉగ్రదాడులను జయించింది!

ఆస్ట్రేలియాకు చెందిన 26 ఏళ్ల జూలియా మొనాకో బార్సిలోనా ఉగ్రదాడిలో మృత్యుంజయురాలిగా నిలిచింది. అంతకు ముందు లండన్, ఫ్రాన్స్ ఉగ్రదాడుల్లోనూ ఆమె సురక్షితంగా బయటపడింది. సెలవులను గడిపేందుకు స్నేహితులతో కలిసి బార్సిలోనా వచ్చి ఆమె గురువారం ఉగ్రదాడి చేసిన సమయంలో లాస్ రంబెల్స్‌లోనే ఉంది. గత మార్చిలో బ్రిటన్ పార్లమెంటు సమీపంలో ఓ ఉగ్రవాది పాదచారులపై కత్తితో దాడి చేసిన సమయంలోనూ జూలియా అక్కడున్నారు. ఆ తర్వాత పారిస్‌లో ఉగ్రదాడి నుంచీ ఆమె బయటపడ్డారు.

కత్తులతో విరుచుకుపడ్డారు!

- **ఫిన్‌లాండ్‌లో దాడి.. ఇద్దరి మృతి**

తుర్కు: ఫిన్‌లాండ్‌లోని తుర్కు వాయవ్య నగరమైన హెల్‌సిన్‌కిలో కొందరు వ్యక్తులు కత్తులతో విరుచుకుపడ్డారు. కత్తి పోట్లతో ఇద్దరు వ్యక్తులుమరణించగా, ఆరుగురు గాయపడ్డారు. రద్దీగా ఉండే మార్కెట్ ప్రాంతంలో శుక్రవారం ఈ దాడి జరిగింది. పోలీసులు ఒకరిని అదుపులోకి తీసుకోగా.. మిగతా వారి కోసం వేట సాగిస్తున్నారు. దీన్ని ఉగ్రదాడిగా పోలీసులు అనుమానిస్తున్నారు బార్సిలోనాలో జంట దాడులు జరిగిన కొన్ని గంటల్లోనే ఈ దాడి చోటు చేసుకుంది.

ఆయిల్‌కు కలరింగ్!

- **వాడేసిన ఇంజిన్ ఆయిల్‌కు రంగులు**
- **పేరున్న కంపెనీల పేరుతో ప్యాకింగ్**
- **గోదావరి,ఉత్తరాంధ్ర జిల్లాలకు ఎగుమతి**
- **విజయవాడలో వెలుగు చూసిన కల్తీ బాగోతం**
- **టాస్క్‌ఫోర్స్ అదుపులో ముగ్గురు.. పరారీలో మరో వ్యాపారి**

విజయవాడ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నిర్ణీత కిలోమీటర్లు తిరిగిన తర్వాత ద్విచక్ర వాహనాల్లో కానీ.. కారుల్లో కానీ ఇంజిన్ ఆయిల్‌ను మార్చడం తప్పనిసరి. లేకుంటే ఇంజిన్ చెడిపోయి వాహనాల ఆయుష్షు తగ్గిపోతుంది. వాహనానికి కీలకమైన ఈ ఇంజిన్ ఆయిల్‌నే కల్తీ చేసి సొమ్ము చేసుకుంటున్నారు కొందరు ప్రబుద్ధులు. విజయవాడలో నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీ గుట్టును పోలీసులు రట్టు చేశారు. వాహనాల్లో వాడి తీసేసిన ఇంజిన్ ఆయిల్‌కు రంగులు, రసాయనాలు కలిపి మళ్లీ ఇంజిన్ ఆయిల్‌గా విక్రయిస్తున్న నలుగురు వ్యాపారులపై శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణలంకకు చెందిన సానికొమ్ము వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాసరెడ్డి భవానీపురం దర్గా ప్లాట్లలో ఇంజిన్ ఆయిల్ వ్యాపారాన్ని వేర్వేరుగా నిర్వహిస్తున్నారు. వీరు విజయవాడలోని ఆటోనగర్, కొండపల్లి, గుంటూరు జిల్లా నుంచి వివిధ వాహనాల నుంచి తీసేసిన ఇంజిన్ ఆయిల్(మడ్ ఆయిల్)ను లీటరు రూ.40కు కొనుగోలు చేస్తున్నారు. అలా కొనుగోలు చేసిన ఆయిల్‌కు రంగులు, రసాయనాలు కలిపి మళ్లీ ఇంజిన్ ఆయిల్‌గా విక్రయిస్తున్నారు. దీన్ని లీటరు, అయిదు లీటర్లుగా ప్యాక్ చేసి, ఆ కవర్లు, డబ్బాలపై ప్రముఖ కంపెనీలకు చెందిన స్టిక్కర్లను ముద్రిస్తున్నారు. దాన్ని లీటరుకు రూ.140ల చొప్పున విక్రయిస్తున్నారు. ఈ కల్తీ ఇంజిన్ ఆయిల్‌ను ఒంగోలు, ఉభయగోదావరి జిల్లాలు, ఉత్తరాంధ్ర జిల్లాలకు సరఫరా చేస్తున్నారు. పక్కా సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ సహాయ కమిషనర్ ప్రసాద్, ఎస్ఐ శ్రీనివాస్, భవానీపురం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు శుక్రవారం సంయుక్తంగా దాడులు నిర్వహించి కల్తీ ఇంజిన్ ఆయిల్ బాగోతాన్ని బట్టబయలు చేశారు. రూ.12 లక్షల విలువ చేసే కల్తీ ఇంజిన్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డిని అరెస్ట్ చేశారు. రామకృష్ణా రెడ్డి పరారీలో ఉన్నారు.


నకిలీ ఇంజిన్ ఆయిల్ తయారీ కేంద్రంలో టాస్క్‌ఫోర్స్ పోలీసుల తనిఖీలు

మిషన్ 350 సీట్లు

మోదీ-షా సంకల్పమిది.. వచ్చే ఎన్నికల్లోనూ విజయానికి వ్యూహం

- **మంత్రులు సహా 30 మంది సీనియర్లతో భేటీ**



న్యూఢిల్లీ, ఆగస్టు 18: సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర గడువుంది. కానీ, ఢిల్లీలో అప్పుడే రాజకీయ వేడి రాజుకుంది. 'టార్గెట్ మోదీ, షా' అంటూ 16 ప్రతిపక్ష పార్టీలు సమావేశమైతే, ఈసారి మనది 'మిషన్ 350+' అంటూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సంకల్పం చెప్పుకొన్నారు. ఏడుగురు కేంద్ర మంత్రులు సహా 30 మంది పార్టీ సీనియర్లతో గురువారం ఢిల్లీలో మేధోమథనం జరిపారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో విజయానికి ఏమి చేయాలో చర్చించారు. నిజానికి, గత సార్వత్రిక ఎన్నికల్లో అమిత్ షా 'మిషన్ 272' అంటూ సంకల్పం చెప్పుకొన్నారు. ఆ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే 282 సీట్లను సాధించింది. ఈసారి దానికి అదనంగా మరో 70 సీట్లను చేజిక్కించుకోవాలని షా నిర్ణయించారు.

దక్షిణాదిపైనే షా కన్ను

ఉత్తరాదిలో సంతృప్త స్థాయికి చేరుకున్నామని మోదీ, షా భావిస్తున్నారు. ఉదాహరణకు ఉత్తరప్రదేశ్‌లో 80 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. వాటిలో గత సార్వత్రిక ఎన్నికల్లో 73 సీట్లను బీజేపీ సాధించింది. వచ్చే ఎన్నికల్లో అంతకు మించి సాధించే అవకాశాలు ఉండవని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇక, రెండు దశాబ్దాలుగా అధికారంలో ఉన్న మధ్యప్రదేశ్‌లో ఈసారి ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుందని కూడా బీజేపీ అగ్రనేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే, షా ఈసారి దక్షిణాదిపై గురి పెట్టారు. పార్టీని కొత్త కొత్త ప్రాంతాలకు విస్తరించాలని ఆ సమావేశంలో దిశానిర్దేశం చేశారు. పశ్చిమ బెంగాల్, ఒడిసా, కర్ణాటక, కేరళ, తమిళనాడుల్లో 150 అదనపు సీట్లపై ఈసారి గురి పెట్టాలని వివరించారు. రెండు దిగ్గజ ప్రాంతీయ పార్టీల తమిళనాడు కోటలోకి బీజేపీ అడుగు పెట్టడం దాదాపు అసాధ్యమని అంతా భావించారు. కానీ, ప్రధాని మోదీ స్వయంగా అక్కడి వ్యవహారాలను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి పళని స్వామి, మాజీ ముఖ్యమంత్రి పన్నీరు సెల్వంలతో తరచూ సమావేశమయ్యారు. అన్నాడీఎంకే రెండు వర్గాలూ ఏకమయ్యేలా పావులు కదిపారు. అదే సమయంలో, తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయాల్లోకి వచ్చేలా ఎత్తులు వేశారు. ఈ మొత్తం పరిణామాలతో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ లబ్ధి పొందాలనేది అమిత్ షా అంతిమ వ్యూహం. ఇక కేరళ, పశ్చిమ బెంగాల్ నిన్న మొన్నటి వరకూ వామపక్ష కంచుకోటలు. పశ్చిమ బెంగాల్ తృణమూల్ కంచుకోటగా మారింది. కానీ, ఈ రెండు రాష్ట్రాల్లోనూ కాషాయ జెండాను రెపరెపలాడించాలని అమిత్ షా కంకణం కట్టుకున్నారు. నిజానికి, గత సార్వత్రిక ఎన్నికల వరకూ పశ్చిమ బెంగాల్లో బీజేపీకి కనీసం నిలువ నీడ కూడా లేదు. కానీ, పట్టువిడుపుల్లేని మోదీ షా ప్రయత్నాలతో అక్కడ కమలం వికసిస్తోంది. ఇటీవల బెంగాల్లోని 148 వార్డుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే, బీజేపీ ఆరు వార్డులను సొంతం చేసుకుంది. అంతేనా, వామపక్షాలు, కాంగ్రెస్‌ను తోసిరాజని రెండో స్థానంలో నిలిచింది. ఇక, కేరళ అనగానే, కాంగ్రెస్, వామపక్షాల కంచుకోట. ఒక ఎన్నికలో యూడీఎఫ్‌కు మరో ఎన్నికలో ఎల్డీఎఫ్‌కు అక్కడి ప్రజలు పట్టం కడుతూ ఉంటారు. కానీ, ఆరెస్సెస్ సహకారంతో అక్కడ కూడా ఇప్పుడే బీజేపీ చాప కింద నీరులా విస్తరిస్తోంది.

ఉత్తరాదిపై పూర్తి నిఘా

దేశవ్యాప్తంగా దాదాపు కాంగ్రెస్ పార్టీని బీజేపీ తుడిచి పెట్టేసింది. కేవలం ఆరు శాతం జనాభా ఉన్న ప్రాంతంలోనే కాంగ్రెస్ ఇప్పుడు అధికారంలో ఉంది. ఇంకా చెప్పాలంటే, ఉత్తరాదిలో ఒక్క పంజాబ్ మినహా ప్రధాన రాష్ట్రం ఏదీ కాంగ్రెస్ చేతిలో లేదు. కానీ, కొన్ని రాష్ట్రాల్లో కొంత అసంతృప్తి ఉంది. ఉదాహరణకు, మధ్యప్రదేశ్‌లో ఇటీవల రైతులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటన జరిగిన మాండసర్ జిల్లాలో ఇటీవల ఉప ఎన్నికలు జరిగితే, కాంగ్రెస్ మూడు స్థానాలను కైవసం చేసుకుంది. దాంతో, మధ్యప్రదేశ్‌పై షా ప్రత్యేకంగా దృష్టిసారించారు. ఇక, రాజస్థాన్, హరియాణా బీజేపీ 'సుపరిపాలన'కు నిదర్శనాలుగా ఇప్పుడు లేవు. ఆయా రాష్ట్రాల్లో విజయంపైనా బీజేపీకి పూర్తి విశ్వాసం కూడా లేదని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ఇక, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 150 సీట్లను గెలుచుకోవాలని షా కంకణం కట్టుకున్నారు. కాంగ్రెస్‌ను నిట్టనిలువుగా చీల్చడమే కాదు.. సాక్షాత్తూ ప్రధాని మోదీ వారానికోసారి ఆ రాష్ట్రంలో పర్యటిస్తున్నారు.

ఒక్కో మంత్రికి 5 నియోజకవర్గాలు

కేంద్రంలోని ఒక్కో మంత్రికి 5 లోక్‌సభ నియోజకవర్గాల బాధ్యతలను అమిత్ షా అప్పగించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కార్పొరేట్ విరాళాలు కూడా పార్టీకి వెల్లువెత్తడంతో దేశవ్యాప్తంగా వారానికోసారి సర్వే చేయిస్తున్నారు. అలాగే, ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ సారథ్యంలో బీజేపీ అనధికారిక సర్వేలు జరుపుతోంది. అయితే, పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాలపై ఆ పార్టీ కన్నేసినా అక్కడ విజయం సాధించడం ఎంత వరకూ సాధ్యమనే అంశం ప్రశ్నార్థకంగా మారింది.

నగల కోసం హత్య కేసులో జీవితఖైదు ఖరారు

హైదరాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నమ్మించి ఇంటికి తీసుకెళ్లిన మహిళను హత్యచేసి బంగారు నగలు దోచుకెళ్లిన కేసులో మదనపల్లి సెషన్స్ కోర్టు విధించిన జీవితఖైదును హైకోర్టు డివిజన్ బెంచ్ సమర్థించింది. కింది కోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు మంజుల, మంజునాథ్ దాఖలు చేసిన అప్పీలు పిటిషన్‌ను కొట్టివేసింది. లబ్ధి పొందేందుకే తాము హత్యచేశామని స్థానిక వీఆర్వో ముందు నిందితులు ఇచ్చిన వాంగ్మూలాన్ని 'ఎక్స్‌ట్రా జ్యుడీషియల్ కన్‌ఫెషన్' కింద సాక్ష్యంగా పరిగణించవచ్చని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీవీ సంజయ్ కుమార్, జస్టిస్ షమీమ్ అఖ్తర్‌లతో కూడిన ధర్మాసనం ఇటీవల తీర్పు ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ) వారి కార్యాలయం, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం

రేఖా నం. సి1/412/2017 తేది: 17.08.2017

ఫారం నెం.VI (ఎ)

(2013వ సంవత్సరం 30వ చట్టము వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్-11 (1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్‌రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూలులో చూపబడిన పశ్చిమగోదావరి జిల్లా తాళ్ళపూడి మండలం పోచవరం గ్రామం నందలి భూమి ప్రజాహిత కార్యంబు అనగా చింతలపూడి ఎత్తిపోతల పథకం ప్రైజ్ మెయిన్ 2ఎ అన్ ప్యాకేజీ -3 నిర్మాణ నిమిత్తం అవసరమై ఉన్నదని శ్రీ స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు భావించినందున భూసేకరణ, నష్ట పరిహారం, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము-2013 నందలి 11వ విభాగపు 1వ ఉప విభాగములోని నిబంధనలననుసరించి ఈ విషయం గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికీ ఎరుక నిమిత్తము ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబాలు ఏమియులేవు.

స్పెషల్ కలెక్టరు (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించేందుకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు (భూసేకరణ) పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ యూనిట్-1, కొవ్వూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుమూలముగా అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి ముందస్తు అనుమతి లేనిదే పద్దుల ప్రకటనలో తెలిపిన భూమికి ఏవిధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం / స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-1, కొవ్వూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

జిల్లా :పశ్చిమగోదావరి మండలం : తాళ్ళపూడి **షెడ్యూలు** గ్రామం : పోచవరం

క్రమ సంఖ్య	సర్వే నెం/ సబ్ డి.నెం	మొత్తం విస్తీర్ణం	సేకరించిన విస్తీర్ణం	సంబంధిత ఆసామీ పేరు మరియు చిరునామా	సరిహద్దులు: ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు మరియు కట్టడముల వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10
1	289	7.29	0.19	చిరుమూరి బ్రహ్మానందం తండ్రి పెదనాగన్న; చిరుమూరి సూర్యనారాయణ తండ్రి బాపన్న	289/ 5, 6 పార్ట్	290	357	289/ 5పార్ట్	--
2	325/1	7.25	3.37	గుల్లపూడి శ్రీ సత్యసాయి శ్రీ హర్ష మైనర్ గార్డియన్ తండ్రి శివరామకృష్ణ	325/ 1 పార్ట్	325/2, 3బి	333	325/ 1పార్ట్	--
3	325/2			గుల్లపూడి శ్రీ సత్యసాయి శ్రీ హర్ష మైనర్ గార్డియన్ తండ్రి శివరామకృష్ణ	325/ 1,2 పార్ట్	326, 325/3ఎ, 3బి	325/ 3బి	326	--
4	325/3ఎ			వల్లభనేని శ్రీ వెంకట మురళీ కృష్ణ తండ్రి సుబ్బారావు	325/ 2	325/ 3ఎ పార్ట్	325/ 3బి	326	--
5	325/3బి			అనపర్తి సత్యనారాయణ తండ్రి వెంకటేశ్వరరావు; అనపర్తి సత్యనారాయణ తండ్రి వెంకటరత్నం; అనపర్తి రామలక్ష్మి భర్త రామారావు; అనపర్తి రామారావు తండ్రి వెంకటరత్నం; కొడవటి స్వాతి భర్త అశోక్‌కుమార్	325/ 1,2	332	333	325/ 2,3ఎ	--
6	326/2సి	8.57	2.42	దుగ్గిరాల వీరవెంకట సత్యనారాయణ తండ్రి రామమ్మ; దుగ్గిరాల పరమేశ్వరరావు తండ్రి రామన్న	326/ 2సి పార్ట్	326/ 3ఎ	326/ 2డి	326/ 2సి పార్ట్	--
7	326/2డి			దుగ్గిరాల వీరవెంకట సత్యనారాయణ తండ్రి రామమ్మ; దుగ్గిరాల పరమేశ్వరరావు తండ్రి రామన్న	326/ 2డి పార్ట్	326/ 3ఎ,3బి	325	326/ 2సి	--
8	326/3ఎ			కాకర్ల మురళీకృష్ణ తండ్రి సుబ్బారావు	326/ 2సి, 2డి	326/ 3ఎ పార్ట్	326/ 3బి, 3ఎ పార్ట్	327	--
9	326/3బి			కాకర్ల అనంతలక్ష్మి భర్త మురళీకృష్ణ	326/2డి 325	326/ 3బి	325	326/3ఎ	--
10	327/1	6.98	4.28	కాకర్ల హేమలత భర్త వెంకటేశ్వరరావు	327/ 1పార్ట్	327/ 1పార్ట్	327/2ఎ, 2బి,2సి	329	--
11	327/2ఎ			కాకర్ల మంగాయమ్మ భర్త పెంటయ్య	327/ 1పార్ట్ 326	327/ 2బి	326	327/1	--
12	327/2బి			కాకర్ల వెంకటేశ్వరరావు తండ్రి సుబ్బారావు; కాకర్ల సుధాకరరావు తండ్రి సత్యనారాయణ	327/ 2ఎ	327/ 2సి	326	327/1	--
13	327/2సి			కాకర్ల వెంకటేశ్వరరావు తండ్రి సుబ్బారావు	327/ 2బి	327/ 2సి పార్ట్	326	327/1	--
14	333/1ఎ	7.70	3.17	నలమాటి కోటేబాబు తండ్రి వెంకట్రావు	333/1ఎ పార్ట్	333/1బి	336	333/1ఎ పార్ట్	--
15	333/1బి			వీరుకొండ వీరవెంకట సత్యవతి భర్త నాగేశ్వరరావు	333/1బి పార్ట్, 1ఎ	333/1సి	336	325	--
16	333/1సి			గుల్లపూడి సత్యం తండ్రి రామచంద్రయ్య	333/1బి	333/2	336	325	--
17	333/2			వడ్లమూడి ఝాన్సీరాణి భర్త శివలాల్	333/1సి	333/3ఎ 2పార్ట్	336	325	--
18	333/3ఎ			కొడవటి స్వాతి భర్త అశోక్‌కుమార్; అనపర్తి రామలక్ష్మి భర్త రామారావు	333/2	333/3ఎ పార్ట్	333/3ఎ పార్ట్	325	--
19	340/1ఎ	5.86	3.50	అక్కాబత్తుల మంగాయమ్మ భర్త ధర్మయ్య	340/1ఎ పార్ట్	350/2ఎ	340/1 బి	340/1 పార్ట్	--
20	340/1బి			కొండేపాటి లక్ష్మీదేవి భర్త జగ్గారావు	338	350/2బి	339	339/1ఎ	--
21	340/2ఎ			కొండేపాటి శివరామకృష్ణ తండ్రి జగ్గారావు	340/1ఎ	340/3ఎ, 3బి	340/ 2బి, 2సి	341	--
22	340/2బి			కొండేపాటి శివరామకృష్ణ తండ్రి జగ్గారావు	340/1బి	340/2సి	339	340/2ఎ	--
23	340/2సి			అక్కాబత్తుల వెంకట్రావు తండ్రి మునియ్య	340/2బి	340/3సి	339	340/2ఎ	--
24	340/3ఎ			అక్కాబత్తుల దానయ్య తండ్రి మునియ్య	340/2ఎ	340/4ఎ	340/ 6బి	341	--
25	340/3బి			అక్కాబత్తుల దానయ్య తండ్రి మునియ్య	340/2ఎ	340/4ఎ	340/3సి	340/3ఎ	--
26	340/3సి			అక్కాబత్తుల గంగరాజు తండ్రి భద్రం	340/2సి	340/4బి	339	340/3బి	--
27	340/4ఎ			కొండేపాటి శివరామకృష్ణ తండ్రి జగ్గారావు	340/3ఎ, 3బి	340/5ఎ, 5బి	340/ 4బి	341	--
28	340/4బి			కొప్పు పెంటయ్య తండ్రి సుబ్బయ్య	340/3సి	340/5బి	339	340/4ఎ	--
29	340/5ఎ			కొండేపాటి శివరామకృష్ణ తండ్రి జగ్గారావు	340/4ఎ	340/6ఎ	340/ 5బి	341	--
30	340/5బి			కొండేపాటి వీర్రాజు తండ్రి శ్రీరామమూర్తి	340/4ఎ, 4బి	340/6బి, 5బి పార్ట్	339	340/5ఎ	--
31	340/6ఎ			దాసి శామ్యూల్ అమర్ జవహర్ తండ్రి శామ్యూల్ బెన్నీ	340/5ఎ	340/6ఎ పార్ట్	340/6ఎ పార్ట్	341	--
32	340/6బి			కొండేపాటి వీర్రాజు తండ్రి శ్రీరామమూర్తి	340/5బి	340/6ఎ	340/6బి పార్ట్	340/6ఎ	--
33	341/3సి	5.88	2.71	దాసి రాజమణి భర్త శామ్యూల్ బెన్నీ	341/3సి పార్ట్	341/4ఎ 2	341/5ఎ 5బి	341/3సి పార్ట్	--
34	341/4ఎ2			కోడూరి మంగమనికుమారి భర్త వెంకటరామారావు	341/3సి	341/4బి 2	341/5 బి	341/2ఎ 2	--
35	341/4బి2			మాటపర్తి సీతామహాలక్ష్మి భర్త కొండయ్య	341/4ఎ 2	342	341/5 బి	341/2ఎ 2	--
36	341/4బి2			కోడూరి మంగమనికుమారి భర్త వెంకటరామారావు	341/4ఎ 2	342	341/5 బి	341/2ఎ 2	--
37	341/5ఎ			దుగ్గిరాల నాగమణి భర్త రామమూర్తి	341/5ఎ పార్ట్	341/5బి	340	341/3సి	--
38	341/5బి			దుగ్గిరాల సరోజిని భర్త పెంటయ్య	341/5ఎ	342, 340	340	341/3సి, 4ఎ2, 4బి2	--
39	342/1ఎ2	8.19	2.89	అనపర్తి సత్యనారాయణ తండ్రి వెంకటరత్నం	341	342/2బి	342/1 బి	342/1ఎ 1	--
40	342/1బి			అనపర్తి సత్యనారాయణ తండ్రి వెంకటేశ్వరరావు	341	342/2బి	342/1సి	342/1ఎ 1	--
41 42	342/1సి			అనపర్తి వీరభద్రరావు తండ్రి వెంకటరత్నం; అనపర్తి రామలక్ష్మి భర్త రామారావు; అనపర్తి రామారావు తండ్రి వెంకటరత్నం	341	342/2బి	340, 343	341/1బి	--
43	342/2బి			అల్లూరి పద్మరాజారావు తండ్రి ధర్మరాజు; అల్లూరి సూర్యనారాయణ తండ్రి పద్దయ్య	342/1ఎ 2, 1బి,1సి	342/3ఎ 2, 2బి పార్ట్	342/ 2బి పార్ట్	342/ 1ఎ1	--
	342/3ఎ			దాసి రాజమణి భర్త శామ్యూల్ బెన్నీ	342/2బి	342/3ఎ పార్ట్	342/3ఎ పార్ట్	342/1ఎ 1	
44	350/1	10.14	3.33	దుగ్గిరాల అరుణ భర్త శ్రీనివాసరావు	351	350/2	350/3	339	--
45	350/2			దుగ్గిరాల బుల్లెమ్మ భర్త కర్రరాజు	350/1	350/2 పార్ట్	350/3	339	--
46	350/3			దుగ్గిరాల వీరవెంకటలక్ష్మి భర్త రామారావు	351	350/3 పార్ట్	350/5	350/1,2	--
47	350/5,6			దుగ్గిరాల శ్రీనివాసరావు తండ్రి శ్రీరామమూర్తి	351	350/5, 6 పార్ట్	350/7	350/3	--
48	350/7			దుగ్గిరాల శ్రీనివాసరావు తండ్రి శ్రీరామమూర్తి	351	350/7 పార్ట్	350/8	350/6	--
49	351/2,3			అనపర్తి వెంకటకృష్ణారావు తండ్రి బుల్లిగిరటయ్య	351/2,3 పార్ట్	350, 351/7ఎ, 7బి	351/4, 7,8	351/2,3 పార్ట్	--
50	351/4			దుగ్గిరాల సాగర్ తండ్రి వెంకటరామారావు	351/4 పార్ట్	351/5,6, 7బి,7సి	352	351/3	--
51	351/5			దుగ్గిరాల శ్రీనివాసరావు తండ్రి శ్రీరామమూర్తి	351/4, 352	351/9	352	351/6	--
52	351/6	7.13	4.12	దుగ్గిరాల శ్రీనివాసరావు తండ్రి శ్రీరామమూర్తి	351/4	351/9	351/5	351/7సి	--
53 54	351/7			శీలబోయిన సత్యనారాయణ తండ్రి పెద సుబ్బారావు; దుగ్గిరాల శ్రీనివాసరావు తండ్రి శ్రీరామమూర్తి	351/3,4	351/8, 9	351/6, 9	351/2	--
	351/8			దుగ్గిరాల శ్రీనివాసరావు తండ్రి శ్రీరామమూర్తి	351/7	350	351/9	351/8	--
55	351/9			దుగ్గిరాల శ్రీనివాసరావు తండ్రి శ్రీరామమూర్తి	351/5, 6	350	352	351/7, 8	--
56	353/1	9.34	4.75	గుల్లపూడి సత్యం తండ్రి రామచంద్రయ్య	290	352, 353/2	353/ 3ఎ, 2	352	--
57	353/2			గుల్లపూడి శివరామకృష్ణ తండ్రి సత్యం	353/1,3ఎ, 3బి,3సి,4	353/2 పార్ట్,5	353/2, 5 పార్ట్	353/1	--
58	353/3ఎ			చిరుమూరి వరలక్ష్మి భర్త నాగేశ్వరరావు	290	353/2	353/3 బి	353/1	--
59	353/3బి			మద్దిపాటి గంగారావు తండ్రి నూకన్న	290	353/2	353/ 3సి	353/3ఎ	--
60	353/3సి			కోడూరి మంగ మనికుమారి భర్త వెంకటరామారావు	290	353/5	354/4	353/3బి	--
61	353/4			యలమాటి సుబ్బలక్ష్మి భర్త సూర్యారావు	290, 358	353/4 పార్ట్, 5	353/6	353/ 3సి	--
62	353/5			గద్దె వీరవెంకటకృష్ణవేణి భర్త రామారావు	353/3సి, 4	353/ 5పార్ట్	353/ 5 పార్ట్	353/2	--
63	353/6			అల్లూరి కృష్ణవేణి భర్త ధర్మరాజు	358	353/6 పార్ట్	355	353/4	--
64	355/1ఎ	9.76	0.04	చిరుమూరి వెంకట నరసింహా నరేంద్ర తండ్రి నాగేశ్వరరావు	356	355/1ఎ పార్ట్	355/4ఎ పార్ట్	353	--
65	357/2ఎ	7.97	3.31	కాకర్ల గంగరాజు తండ్రి సుబ్బన్న	357/2ఎ పార్ట్	356	357/ 2బి	289	--
66	357/2బి			అల్లూరి కృష్ణవేణి భర్త ధర్మరాజు	357/2బి పార్ట్	360	357/ 2సి	350/2ఎ	--
67	357/2సి			కాకర్ల భవాని భర్త శ్రీరామమూర్తి	357/2బి పార్ట్	356	359/ 3,4	357/2బి	--
68	357/3			కొండేటి అనంతలక్ష్మి భర్త బాబ్‌రాజు	357/4	356	357/7	357/2సి	--
69 70	357/4			కొమ్మరాజు గంగరాజు తండ్రి రాయుడు; కొమ్మరాజు యోగేశ్వరరావు తండ్రి వెంకటరాయుడు	357/4 పార్ట్	357/3	357/7	357/2సి	--; --
	357/7			అల్లూరి సూర్యనారాయణ తండ్రి పెద్దయ్య	357/7 పార్ట్	356	358	357/3,4	--
71	358/3ఎ	9.44	3.24	అనపర్తి రాజేశ్వరి భర్త వీరభద్రం	358/3ఎ పార్ట్	358/4ఎ	358/ 1బి	357	--
72	358/3సి			అనపర్తి రాజేశ్వరి భర్త వీరభద్రం	358/2సి	358/4సి	360	358/1బి	--
73 74	358/4ఎ			కాకర్ల బంగారురావు తండ్రి సత్యనారాయణ; కాకర్ల సుధాకరరావు తండ్రి సత్యనారాయణ	358/3ఎ	358/4ఎ 2	358/ 1బి	357	--; --
	358/4సి			కాకర్ల శ్రీరామమూర్తి తండ్రి సత్యనారాయణ	358/3సి	358/5బి పార్ట్	360	358/1బి	--
75	358/5బి			గంగవరపు రత్నాకరరావు తండ్రి దుర్గారావు; కాకర్ల భవాని భర్త శ్రీరామమూర్తి; కాకర్ల సత్య శ్రీనివాసరావు తండ్రి వెంకటసుబ్బారావు; అంజూరి లక్ష్మి భర్త యేసు	358/4సి	358/5బి పార్ట్	358/5 బి పార్ట్	358/1బి	--
76	359/2	6.61	1.47	కాకర్ల వెంకటేశ్వరరావు తండ్రి విష్ణుమూర్తి	359/2 పార్ట్	360	359/ 9ఎ	358	--
77	359/5			జొన్నవరపు నరేంద్రకుమార్ తండ్రి సత్యనారాయణ	359/4	360	ఓ.వెం.95 తాడిపూడి	359/6, 9డి	--
78	359/6			జొన్నవరపు నరేంద్రకుమార్ తండ్రి సత్యనారాయణ	359/6 పార్ట్	359/9సి	359/5	359/7 పార్ట్	--
79	359/7			కాకర్ల సత్యనారాయణ తండ్రి సూర్యనారాయణ; కాకర్ల వెంకటసుబ్బారావు తండ్రి సూర్యనారాయణ	359/7 పార్ట్	359/9బి, 9సి	359/6	359/7 పార్ట్	--
80	359/9ఎ			చిరుమూరి వీరవెంకట సత్యనారాయణ తండ్రి ధర్మరాజు	359/9 పార్ట్	360	359/9 బి	359/2	--
81	359/9బి			చిరుమూరి బ్రహ్మానందం తండ్రి పెద నాగన్న	359/9 పార్ట్, 7	360	359/9సి	359/9ఎ	--
82	359/9సి			మంద రత్నమ్మ భర్త వీర్రాజు	359/7,8	360	359/9డి	359/9బి	--
83	359/9డి			చిరుమూరి బలరామకృష్ణ తండ్రి బాపన్న	359/6	360	360, 359/5	359/9సి	--
84	360/1	6.43	3.53	చిరుమూరి వీరవెంకట సత్యనారాయణ తండ్రి ధర్మరాజు	359	360/6	360/2	355	--
85	360/2			చిరుమూరి బ్రహ్మానందం తండ్రి పెదనాగన్న	359	360/6	360/3	360/1	--
86	360/3			మంద రత్నమ్మ భర్త వీర్రాజు	359	360/6	360/4	360/2	--
87	360/4			చిరుమూరి బలరామకృష్ణ తండ్రి బాపన్న	359	360/6	360/5	360/3	--
88	360/5			చిరుమూరి బలరామకృష్ణ తండ్రి బాపన్న	359	360/5సి పార్ట్	ఓ.వెం.95 తాడిపూడి	360/4	--
89	360/6			కాకర్ల సత్యనారాయణ తండ్రి సూర్యనారాయణ; కాకర్ల వెంకటేశ్వరరావు తండ్రి సూర్యనారాయణ; కాకర్ల శ్రీరామమూర్తి తండ్రి సూర్యనారాయణ; కాకర్ల విష్ణుమూర్తి తండ్రి సూర్యనారాయణ	360/1, 2,3	360/6సి పార్ట్	360/6 పార్ట్	355	--
	మొత్తం		46.32						

సం/- సి.హెచ్.భాను ప్రసాద్, స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం, తూ.గో.జిల్లా

కాన్పుల కష్టం తప్పేనా?

మూడేళ్లుగా పెండింగ్‌లోనే బ్లాక్.. నిధులున్నా మొదలవ్వని నిర్మాణం

- బ్లాక్ వస్తే రోజుకు 200 కాన్పులు
- జాప్యంపై ఢిల్లీ మినేని [redacted]త స్పందన
- 'ప్రైవేటు' ప్రాక్టీస్ పోతుందన్న మంత్రి
- జీజీహెచ్‌లో త్వరలోనే ప్రారంభిస్తామని జవాబు

గుంటూరు(సంగడిగుంట), ఆగస్టు 18: నిధులకు కొరత లేదు. దాతల సాయానికి కొదవ లేదు. ఆడపడుచులకు కాన్పుల సమయంలో కష్టం తప్పించాలని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సంకల్పించి ఇప్పటికి మూడేళ్లు! అయినా, మంచానికి ఇద్దరు గర్భిణులను సర్దుతున్న దృశ్యాలే గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో కనిపిస్తున్నాయి. ఇక్కడ తల పెట్టిన మాతాశిశు సంరక్షణ కేంద్రం(ఎంసీహెచ్) నిర్మాణం ఎప్పుడు మొదలవుతుందనేది ఆ శాఖ మంత్రే చెప్పలేని పరిస్థితి! ప్రైవేటు ఆస్పత్రుల ఒత్తిడే ఈ అనిశ్చితికి కారణమన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఎంసీహెచ్ వార్డు సిద్ధమయితే 640 పడకలు జీజీహెచ్‌లో అదనంగా అందుబాటులో వస్తాయి. రోజుకు 200 కాన్పులు చేయగల సామర్థ్యాన్ని ఆస్పత్రి సంపాదించుకొంటుంది. దీనికోసమని రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు, కేంద్రం రూ. 20 కోట్లు.. మొత్తం రూ.35 కోట్లు సిద్ధంగా ఉన్నాయి. జింకానా వైద్యులు మరో రూ. 35 కోట్లు అందిస్తామని ప్రకటించారు. ఇక.. నిర్మాణం మొదలుపెట్టడమే తరువాయి. అయినా, ఇంకా ఎందుకు ఆలస్యం చేస్తున్నారని శుక్రవారం జీజీహెచ్‌ని సందర్శించిన ఆరోగ్య, వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్‌ని మీడియా అడిగింది. "ఇప్పటికే ప్రైవేటు ఆసుపత్రుల ప్రాక్టీస్ తగ్గిపోతోంది" అని..ఆ వెంటనే "త్వరలోనే ఎంసీహెచ్ బ్లాక్ నిర్మాణం మొదలుపెడతామ"ని ఆయన సమాధానమిచ్చారు. నిజానికి, ఇలాంటి ప్రకటనలు మంత్రి లేక ప్రభుత్వం నుంచి వినిపిస్తూనే ఉన్నాయి. గుంటూరు నగరం పరిధిలోని ప్రైవేటు ఆస్పత్రుల్లో రోజుకు 300 కాన్పులు జరుగుతున్నాయి. అదేగనుక జీజీహెచ్‌లో ఎంసీహెచ్ బ్లాక్ తయారయితే.. వాటి ప్రాక్టీస్ తగ్గిపోతుందనేది వాస్తవం. ఈ కోణంలోనే మంత్రి ఆ వ్యాఖ్యలు చేశారా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

ఆ వెంకన్నే గెలిపించాడు

- 44 మంది ఎమ్మెల్యేలం 22న తిరుమలకు వెళ్తున్నాం
- అహ్మద్‌పటేల్ [redacted]యంపై కాంగ్రెస్ గుజరాత్ ఇన్‌చార్జి మొక్కు
- అనుమతించిన సోనియా.. అహ్మద్ పటేల్ రాకపై సస్పెన్స్

న్యూఢిల్లీ, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): "సోనియా గాంధీ రాజకీయ సలహాదారు అహ్మద్‌పటేల్‌ను తిరుపతి వెంకన్నే గెలిపించాడు. బెంగళూరు గెస్ట్‌హౌస్‌లో ఉన్నప్పుడు అహ్మద్‌పటేల్ గెలిస్తే తిరుమల కొండకు వెళ్లి వెంకన్న దర్శనం చేసుకొని మొక్కు చెల్లించాలని అనుకున్నాం. అందుకే ఈ నెల 22న 44 మంది ఎమ్మెల్యేలం తిరుమలకు వెళ్తున్నాం" అని కాంగ్రెస్ గుజరాత్ ఇన్‌చార్జి భరత్‌సింగ్ సోలంకి చెప్పారు. అహ్మద్ పటేల్ ముస్లిం అయినా తమ మొక్కు గురించి చెప్పిన వెంటనే ఆయన కూడా ఆనందంగా అంగీకరించారని చెప్పారు. తిరుమల వెళ్లే ముందు ఢిల్లీకి వచ్చి పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీని కలుసుకుంటామని, తిరుమల పర్యటనకు సోనియాగాంధీ కూడా అనుమతి ఇచ్చారని తెలిపారు. గుజరాత్‌లో రాజ్యసభ ఖాళీ సీట్లకు జరిగిన ఎన్నికల్లో అహ్మద్ పటేల్‌ను ఓడించాలని బీజేపీ శతవిధాలా ప్రయత్నించినా.. చివరి నిముషంలో మ్యాజిక్ ఫిగర్‌తో ఆయన గట్టెక్కిన సంగతి తెలిసిందే. దీంతో తమకు ఓటేసిన ఎమ్మెల్యేలందరినీ తిరుమలకు తీసుకెళ్లి మొక్కు తీర్చుకోవాలని భరత్‌సింగ్ సోలంకి భావించారు. అందుకు అధిష్ఠానం అనుమతిని కూడా పొందిన ఆయన ఆ దిశగా ఏర్పాట్లు కూడా పూర్తి చేసుకున్నారు. అయితే అహ్మద్‌పటేల్ తిరుమలకు వెళ్తారా? లేదా? అన్నదానిపై మాత్రం స్పష్టత లేదు.

వెంకయ్య ప్రసంగాలు భా[redacted]రాలకు మార్గనిర్దేశం

- 'టైర్లెస్ వాయిస్ రెలెంట్‌లెస్ జర్నీ' పుస్తకంపై చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు తన జీవితకాలంలో చేసిన ప్రసంగాలు భావితరాలకు మార్గనిర్దేశం చేయడంతోపాటు, సమకాలీన రాజకీయాలకు అద్దం పట్టినట్లుంటాయని వక్తలు అభిప్రాయపడ్డారు. ఆయన ప్రసంగాలు, వ్యాసాలతో కూర్చిన పుస్తకం 'టైర్లెస్ వాయిస్ రిలెంట్‌లెస్ జర్నీ' పుస్తకంపై శుక్రవారం ఇక్కడ జరిగిన చర్చా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రులు ముఖ్తార్ అబ్బాస్ నక్వీ, రాజీవ్ ప్రతాప్ రూడీ, ఎంపీ కంభంపాటి హరిబాబు పాల్గొన్నారు. నక్వీ మాట్లాడుతూ వెంకయ్యతో తనకున్న అనుభవాన్ని చెప్పారు. బీజేపీ అధ్యక్షుడుగా ఆయన ఉన్న రోజుల్లో తాను ప్రధాన కార్యదర్శి హోదాలో కశ్మీర్‌లో ఒక సభ ఏర్పాటు



చర్చా కార్యక్రమంలో పాల్గొన్న నక్వీ, రూడీ, హరిబాబు

చేయాల్సి వచ్చిందని, దానికి 200 మందే వస్తారని చెప్పినా సహనంతో వచ్చారని, తీరా వచ్చాక అక్కడ 15 మందే ఉన్నా చాలా ఓపిగ్గా 45 నిమిషాలు మాట్లాడారని వెల్లడించారు. ఎంపీ హరిబాబు మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమయంలోనూ వెంకయ్య పోరాడారని, ఎన్టీఆర్ హవా నడిచే రోజుల్లో ఎవరి మద్దతు లేకుండా ఎమ్మెల్యే అయిన ఘనత ఆయనకే సొంతమన్నారు.



బోటులో కళ్లు తెరిచిన చిన్నారి!

వరద బాధిత ప్రాంతాల్లో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం(ఎన్డీఆర్ఎఫ్) అందిస్తున్న సేవలు అమూల్యం. బిహార్‌లోని గోపాల్‌గంజ్ జిల్లా రాంపూర్ గ్రామాన్ని వరద నీరు ముంచెత్తింది. మంజుదేవికి ప్రసవ సమ యం కావడంతో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఆమెను బోటులో తరలించేందుకు సిద్ధమయ్యారు. ఆ వెంటనే ఆమెకు నొప్పులొచ్చాయి. బోటే ఆస్పత్రి అయింది.. ఆ సిబ్బందే వైద్యులయ్యారు! ఆమెకు పురుడు పోశారు. బోటులోనే కన్నుతెరిచిన ఆ చిన్నారిని భద్రంగా పొత్తిళ్లకు చేరుస్తున్న దృశ్యమిది. ఇలాగే బుధవారం ఎన్డీఆర్ సిబ్బంది మధుబని జిల్లాలో ఓ మహిళ ప్రసవానికి తోడ్పాటు అందించారు. వరదలు ముంచెత్తిన బిహార్‌లో ఇప్పటివరకు 12 మంది గర్భిణులను వారు సురక్షిత ప్రదేశాలకు తరలించారు.

ఆ బోరుబావులపై ఆరా


- పక్కాగా సమాచార సేకరణ
- జిల్లాకొక రెస్క్యూ వెహికల్
- ఫైర్ డీజీ సత్యనారాయణ



నర్సీపట్నం, ఆగస్టు 18: నిరుపయోగంగా వదిలేస్తున్న బోరుబావుల్లో చిన్నారులు పడిపోతున్న ఉదంతాలపై రాష్ట్ర అగ్నిమాపక, విపత్తుల స్పందన శాఖ స్పందించింది. వాటికి సంబంధించిన సమాచార సేకరణ జరుపుతున్నామని ఆ శాఖ డైరెక్టర్ జనరల్ కిల్లాడ సత్యనారాయణ వెల్లడించారు. శుక్రవారం విశాఖపట్నం జిల్లా నర్సీపట్నంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు వీలుగా జిల్లాకొక రెస్క్యూ రెస్పాండర్ వెహికల్‌ను సమకూర్చినట్టు తెలిపారు. అగ్ని ప్రమాదాలు, బోరు ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, ప్రకృతి విపత్తులు, ఆత్మహత్యా యత్నాల నుంచి ప్రజలను రక్షించేందుకు అవసరమైన అన్నిరకాల అధునాతన పరికరాలు ఈ వెహికల్‌లో ఉంటాయని తెలిపారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఒకటి చొప్పున అందుబాటులో ఉంచామన్నారు. రాష్ట్రంలోని ప్రతి మండల పరిధిలో గల నిరుపయోగ బోరుబావులపై సమాచారం సేకరించాల్సిందిగా ఇప్పటికే స్టేషన్ ఫైర్ అధికారులను(ఎస్ఎఫ్ఓ) ఆదేశించామని సత్యనారాయణ తెలిపారు. అయితే రెవెన్యూ అధికారుల సహకారం ఉంటేనే ఫలితాలు బాగుంటాయని అభిప్రాయపడ్డారు. ఉమ్మిడివరం ఉదంతం పునరావృతం కావొద్దన్న సీఎం చంద్రబాబు ఆదేశాల అమలు దిశగా తమ శాఖ కదులుతున్నదని తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతి క్యాపిటల్ రీజియన్‌ని దృష్టిలో ఉంచుకొని.. సుమారు పది కోట్ల రూపాయలతో విదేశీ హైడ్రాలిక్ ప్లాట్‌ఫారమ్ కొనుగోలుకు టెండర్లు ఆహ్వానించామని సత్యనారాయణ తెలిపారు. "క్యాపిటల్ రీజియన్‌లో భవిష్యత్తులో వంద మీటర్లకు పైబడి ఎత్తయిన భవనాలు నిర్మాణాలు కానున్నాయి. అలాంటప్పుడు అగ్ని ప్రమాదాలు, ఇతర విపత్తులు సంభవిస్తే నిలువరించడం చాలాకష్టంగా మారుతుంది. అందుకోసమని విదేశీ హైడ్రాలిక్ ప్లాట్‌ఫారమ్‌ని అందుబాటులోకి తీసుకురావాలని అనుకొంటున్నాం" అని వివరించారు.

ఆహార క[redacted]షన్‌కు జవసత్వాలు

- వచ్చే ఏడాది నుంచి బడ్జెట్ కేటాయింపు
- రైతుబజార్లకు పూర్వవైభవం తేవాలి
- [redacted]జ్ మాల్స్‌పై అధ్యయనం చేయండి
- అధికారులతో సమీక్షలో సీఎం



అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని ప్రజలందరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా స్టేట్ ఫుడ్ కమిషన్‌కు పూర్తి జవసత్వాలు కల్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. ఆహార భద్రతతో పాటు ధరల నియంత్రణ, నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందజేయడం వంటి బాధ్యతలతో ఈ కమిషన్ స్వతంత్రంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఆహార భద్రత, విలేజ్ మాల్స్, రైతు బజార్లు తదితర అంశాలపై శుక్రవారం సాయంత్రం సీఎం సచివాలయంలో సమీక్షించారు. ఫుడ్ కమిషన్‌కు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ప్రత్యేకంగా బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తామని సీఎం తెలిపారు. రైతుబజార్లను పౌరసరఫరాల శాఖకు అనుసంధానం చేసే ప్రతిపాదనపైనా చర్చించారు. 18ఏళ్ల క్రితం తొలిసారిగా ఉమ్మడి ఏపీలో తాము రైతుబజార్ల వ్యవస్థను ప్రవేశపెట్టామని, కానీ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు వాటి లక్ష్యాలను పూర్తిగా దెబ్బతీశాయని ఈ సందర్భంగా సీఎం ఆక్షేపించారు. రైతుల ఉత్పత్తులకు రైతుబజార్లలో గిట్టుబాటు ధర లభించడంతో పాటు, వినియోగదారుడికి ప్రయోజనం కలిగేలా అప్పట్లో ధరల నియంత్రణ జరిగేదని గుర్తుచేశారు. ఎరువులు, విత్తనాల నుంచి సమస్తం రైతుబజార్లలో లభ్యమయ్యేలా తిరిగి వాటికి పూర్వవైభవం తేవాలని ఆకాంక్షించారు. దీనిపై వారం రోజుల్లో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. దీనిపై పౌరసరఫరాల కమిషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతి 10వేల మంది జనాభాకు ఒకటి చొప్పున రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 500 రైతుబజార్లు ఏర్పాటు చేయనున్నట్లు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. నాలుగైదు నెలల్లోనే 300 రైతుబజార్లను ప్రారంభిస్తామన్నారు. వీటిని క్రమంగా రైతు ఉత్పత్తి సంఘాలుగా మారుస్తామని వివరించారు. అనంతరం గ్రామాల్లో విలేజ్ మాల్స్ ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనపై సీఎం కొన్ని సూచనలు చేశారు. చిత్తూరు జిల్లాలో అన్ని రకాల ఉత్పత్తులు వినియోగదారునికి అందించేలా 'స్టోర్ బాక్స్' పేరుతో చేసిన ప్రయోగం అనూహ్య ఫలితాలను సాధించిందని, ఈ తరహాలో విలేజ్ మాల్స్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. మహిళలకు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించే అన్న అమృతహస్తం, బాల అమృతహస్తం పథకాలపై అధికారులతో సీఎం చర్చించారు. వీటిని మరింత సమర్థంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో పౌరసరఫరాల శాఖమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
నవ్య
కుటుంబ కదంబం

ఎటు చూసినా సముద్రం. ఒకచోట ప్రశాంతంగా కనిపిస్తే. మరోచోట సుడిగుండాలతో భయపెడుతుంది. తీరం ఎక్కడో కనిపించని.. గమ్యం ఏమిటో తెలియని.. సాగరంలో ఎనిమిది నెలల ప్రయాణం. ప్రపంచదేశాలను చుడుతూ సాగే సముద్రయానం. భారత నౌకాదళానికి చెందిన ఆరుగురు లెఫ్టినెంట్ మహిళా కమాండర్లు చేస్తున్న సాహసమిది. ఐఎన్ఎస్ తరిణి సెప్టెంబరు మొదటివారంలో సాగరయానానికి బయల్దేరనున్న ఆరుగురు తరుణుల్లో మన తెలుగువాళ్లు ఇద్దరున్నారు. వాళ్లే **ఐశ్వర్య బొడ్డపాటి, స్వాతి పాతర్లపల్లి.** ఈ సాహస నారీమణుల్ని 'నవ్య' పలకరించింది. ఆ విశేషాలు..



సాగర యాత్ర
ఐశ్వర్య
స్వాతి

సాహస పరిక్రమ

నాన్న యూనిఫామ్ స్ఫూర్తి
- ఐశ్వర్య బొడ్డపాటి

'సముద్రంలో సాహస యాత్రా! వద్దు తల్లీ వద్దు' అన్నారు అమ్మానాన్నలు. నేను మొండిఘటాన్ని కదా! వెళ్లాల్సిందే అన్నాను. అమ్మానాన్నలను ఇద్దరినీ బోటులో ఎక్కించుకొని సముద్రంలో ఒక రౌండ్ వేసొచ్చాను. 'శభాష్ బంగారం! నువ్వు నిర్భయంగా వెళ్లిరా' అన్నాడు నాన్న. ఆయన నుంచి పర్మిషన్ రాగానే సప్త సముద్రాలు చుట్టొచ్చిన ఆనందం కలిగింది. ఎందుకంటే.. నాన్నే నాకు స్ఫూర్తి.

ఇంట్లోవాళ్లకు కంగారు

నేను పుట్టింది విజయవాడ దగ్గర కంకిపాడులో! నా విద్యాభ్యాసం అంతా హైదరాబాద్‌లోనే సాగింది. అన్నయ్య తర్వాత ఆడపిల్ల కావాలని కోరుకున్నారట అమ్మావాళ్లు. అనుకున్నట్టే నేను పుట్టాను. గారాబంగా పెంచారు. ప్రతి సందర్భంలోనూ నాకు అండగా ఉన్నారు. నాన్న సాయి ప్రభాకరరావు, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్)లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. చిన్నప్పుడు నాన్నను యూనిఫామ్‌లో చూసి గర్వంగా ఫీలయ్యేదాన్ని. నేను కూడా ఏదో ఒక యూనిఫామ్ వేసుకొని దేశసేవలో భాగస్వామిని కావాలని అనుకునేదాన్ని. దానికి తోడు అమ్మా, అన్నయ్య చిన్నప్పటి నుంచి నన్ను నేవీలో చేరేలా ప్రోత్సహించారు. 2010లో భారత నావికాదళంలోని సాంకేతిక విభాగంలో చేరేందుకు దరఖాస్తు చేసుకున్నాను. ఏడాదిలోగా పోర్టుబ్లెయిర్ ఆర్కిటెక్ట్ విభాగంలో ఉద్యోగం వచ్చింది. ఓడను డిజైన్ చేయడం, తయారు చేయడం వంటివి చేస్తుంటాను. సముద్రం మధ్యలో ఏదైనా నౌక ఆగిపోతే.. వెళ్లి బాగు చేయాల్సి ఉంటుంది. రిస్క్‌తో కూడుకున్న ఉద్యోగం. సముద్ర యానాలపై ఇంట్లో వాళ్లు కంగారు పడుతుంటారు.

ఒకరికొకరు..

ఒకరోజు నేవీ నుంచి 'సాహస యాత్ర చేయాలనే ఆసక్తి ఉన్న మహిళలు ముందుకు రావాల్సిందిగా' సందేశం వచ్చింది. వెంటనే ఓకే అనేశాను.


అమ్మానాన్నలతో ఐశ్వర్య

మొదట అమ్మానాన్నలు వారించినా.. నేను బోటు నడిపిన తీరు చూసి వెళ్లడానికి అంగీకరించారు. మా టీమ్‌లో మొత్తం ఆరుగురం ఉన్నాం. అందరికీ మంచి శిక్షణ అందించారు. అందరం ఆల్‌రౌండర్లమే. అందరూ బోట్ రిపేర్ చేయగలరు. అన్నిటికన్నా ముఖ్యంగా మా మధ్య అందరం కలిసి కట్టుగా ఉండే వాతావరణం ఉంది. ఒకరికొకరు సాయం చేసుకునే గుణం ఉంది. మా యాత్ర విజయవంతంగా పూర్తవ్వడానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. ఆడపిల్ల అని ఎన్నడూ తక్కువ చూడలేదు మా పేరెంట్స్. వాళ్లు ఊహించినట్టుగానే నేను ఉన్నతస్థితికి వచ్చాను. ఇప్పుడు దేశం గర్వించేలా ఈ యాత్రను విజయవంతం చేస్తాం.

పోరాటం ఊపిరిగా..
- స్వాతి పాతర్లపల్లి

మా అమ్మానాన్నలకు ఇద్దరు అమ్మాయిల తరువాత నేను పుట్టాను. 30 ఏళ్ల కిందట ముగ్గురు అమ్మాయిలున్న కుటుంబం ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. కానీ, నాన్న నన్ను అబ్బాయిలా పెంచారు. మా నాన్న పాతర్లపల్లి ఆదినారాయణ విశాఖ డాక్‌యార్డ్‌లో హెడ్‌కుక్‌గా పనిచేసేవారు. అమ్మ పాతర్లపల్లి రాణి సైలింగ్ క్లబ్‌లో కోచ్‌గా చేసేవారు. అమ్మకు నీళ్లంటే భయం. తన కూతురు అలా భయపడకూడదని సైలింగ్ వైపు నన్ను ప్రోత్సహించింది. చాలా ఖరీదైన స్పోర్ట్స్ ఇది. ఎన్ని కష్టాలు ఎదురైనా.. వెనక్కి తగ్గలేదు వాళ్లు. నాకు 13 ఏళ్లున్నప్పుడు సైలింగ్ వైపు నడిపించారు. వారి ప్రోత్సాహంతో 20 ఏళ్లకే నౌకాదళంలో చేరాను. లెఫ్టినెంట్ కమాండర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాను. ఎయిర్ ట్రాఫికింగ్ కంట్రోల్ చేస్తుంటాను. పనిలోనూ నా ప్రత్యేకత నిరూపించుకున్నాను. అందరి మన్ననలూ అందుకున్నాను. మా శాఖ నుంచి మెడల్స్ కూడా అందుకున్నాను.

ముందు భయమేసింది..

ఈ ఆనందంలో ఉన్నప్పుడే భారత నౌకాదళం నుంచి ఒక సందేశం వచ్చింది. అది నా ఆనందాన్ని రెట్టింపు చేసింది. ఇంతకీ అందులో ఏముందంటే.. "ప్రపంచాన్ని చుట్టే సాహస యాత్రకు ఆసక్తి గల మహిళా అధికారులు రావొచ్చు" అని. వెంటనే రెక్కలు కట్టుకొని ముంబయ్‌లో వాలాను. తీరా వెళ్లాక విషమ పరీక్ష ఎదురైంది. ముంబయ్‌లో సముద్ర తీరం అల్లకల్లోలంగా ఉంటుంది. అలల తాకిడి ఎక్కువ. అక్కడ బోటింగ్ అంటే ఆలోచించాల్సిందే! అలాంటి చోట 'బోట్‌లో ఒక రౌండ్ వేసి రండి. అప్పుడు మిమ్మల్ని ఎంపిక చేస్తామ'న్నారు అధికారులు. మొదట భయమేసింది. 'నేవీ నీతో ఉన్నంత వరకూ నీకు ఏమీ కాదు! కామన్‌సెన్స్ ఎప్పుడూ మిస్సవ్వకు' అన్న అమ్మ మాటలు నాపై మంత్రంలా పని చేశాయి. 'అవకాశాలు నీ ఐదు వేళ్ల లాంటివి.. ఒకటి పోగొట్టుకున్నా.. ఒక వేలు పోగొట్టుకున్నట్టే' అన్న నాన్న మాటలు ఉత్తేజాన్నిచ్చాయి. మొండి ధైర్యంతో బోటు తీసుకొని ఒంటరిగా రివ్వున దూసుకుపోయా. అలల ఉధృతికి చేతులు, కాళ్లపై చర్మం కోసుకుపోయింది. అయినా వేగం తగ్గించలేదు. సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నాను. అలా ఈ సాహసయాత్రలో భాగమయ్యాను.


స్వాతి తల్లితండ్రులు రాణి, ఆదినారాయణ

రెండేళ్ల సాధన

నడి సముద్రంలో పరిస్థితులు ఎప్పుడూ మనకు అనుకూలంగా ఉండవు. పోరాటం ఊపిరి కావాలి. సహనం అలవాటుగా మారాలి. టెక్నికల్‌గా పర్‌ఫెక్ట్‌గా ఉండాలి. ఎలక్ట్రికల్, టెక్నికల్- ఇలా బోట్‌కు సంబంధించి ఏ సమస్య వచ్చినా.. చిటికెలో పరిష్కరించాలి. ఇందుకోసం రెండేళ్లు శ్రమించాను. ఇప్పుడు పడవ మీద సముద్రంలో ప్రపంచ యాత్ర చేసే మా బృందంలో నేను నావిగేషన్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను. సముద్రంలోకి వెళ్లాక చుట్టూ నీళ్లే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అంతుబట్టదు. ఒక కాగితంపై జీపీఎస్ సాయంతో మ్యాప్ సిద్ధం చేసుకొని.. తరువాతి పోర్ట్‌కు వెళ్లాల్సి ఉంటుంది. బోటు ఏ దిశలో వెళ్లాలి, ఎంతసేపటికి చేరుకోవాలి.. ఇవన్నీ ఎప్పటికప్పుడు చూసుకోవాలి. ఈ వివరాలన్నీ 12 గంటలకోసారి అధికారులకు చేరవేస్తుండాలి. ఇదీ నా డ్యూటీ. ఈ ప్రయాణం ఒక సాహస యాత్ర మాత్రమే కాదు. దేశానికి గొప్ప పేరు తెచ్చే అవకాశంగా భావిస్తున్నాను. మా యాత్ర విజయవంతంగా పూర్తి చేస్తామనే నమ్మకం ఉంది. చివరగా.. నేనీరోజు ఈ స్థితిలో ఉండటానికి మా నాన్న కష్టం ఎంతో ఉంది. నా ప్రతి విజయంలో సగం ఆయనకే చెందుతుంది. అది ఎప్పటికీ మరచిపోను.

• **రాజేష్ పెదమళ్ల**, ఢిల్లీ

ప్రధాని ప్రతిదీ అడిగారు

ఇంత తక్కువ సమయంలోనే మేము ప్రధానమంత్రి మోదీని కలవడం ఆనందం కలిగించింది. ఆయన ప్రతీ చిన్న విషయం చాలా క్షుణ్ణంగా అడిగి మరీ తెలుసుకున్నారు. మాకు స్ఫూర్తినిచ్చేలా మాట్లాడారు. మరోవైపు ఆరుగురు ఉండే బృందంలో ఇద్దరు తెలుగు అమ్మాయిలు ఉండటం మాకు బాగా కలిసొస్తుంది. మా ఇద్దరికి మంచి సమన్వయం ఉంది. అందుకే మా విజయంపై నమ్మకం ఉంది. ఎంతటి సాహసానికైనా సిద్ధం. విజయం సాధించి మళ్లీ మీ ముందుకు వస్తాం.


ప్రధానితో యాత్రిక బృందం

సముద్రంలో ఇలా..



భారత నౌకాదళం ఈ యాత్రకు 'నావికా సాగర్ పరిక్రమ' అని పేరు పెట్టింది. అంటే ఒక చోట నుంచి మొదలై.. వెళ్లిన దారిలో తిరిగి ప్రయాణించకుండా.. యాత్ర మొదలుపెట్టిన ప్రదేశానికి చేరుకోవాలి. ఈ సెప్టెంబరు మొదటి వారంలో గోవా నుంచి మొదలయ్యే ఈ యాత్ర ఎనిమిది నెలలు సాగి వచ్చే ఏడాది వేసవి నాటికి గోవా దగ్గరే పరిసమాప్తం అవుతుంది. శ్రీలంక, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణ అమెరికా ఖండంలో తీర ప్రాంత దేశాల మీదుగా సాగుతూ దక్షిణాఫ్రికా చేరుకుని అక్కడ నుంచి మాల్దీవుల మీదుగా తిరిగి గోవా చేరుకుంటారు. సముద్రంలో 21600 నాటికల్ మైళ్లు ప్రయాణిస్తారు.

- ఐఎన్ఎస్ తరిణి నౌకలో మొత్తం మహిళా సిబ్బందే ఉంటారు. ఆరుగురు తరుణులు సాగరయాత్రకు బయల్దేరనున్నారు.
- దాదాపు ఈ ఎనిమిది నెలల ప్రయాణం మొత్తం సముద్రంలోనే సాగుతుంది.
- వెళ్లే దారిలో మైనస్ 4 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే ప్రాంతాలు కూడా ఉన్నాయి.
- ఎప్పుడు వర్షం పడుతుందో.. ఎప్పుడు అలలు ఎగిసిపడతాయో.. సముద్రం ఎప్పుడెలా స్పందిస్తుందో తెలియదు.
- అత్యవసర పరిస్థితి వస్తే శాటిలైట్ ఫోన్ల ద్వారా సమాచారం అందుతుంది. వారికి దగ్గర్లో ఉండే దేశానికి చెందిన నేవీ నుంచి సాయం తీసుకుంటారు.
- ఈ ప్రయాణం కాలువలు, జలసంధుల మీదుగా సాగదు. పూర్తిగా సముద్రంలోనే ఉంటుంది.

వంటిల్లు

వెచ్చటి రుచి మంత్రం

సన్నని జల్లులు కురుస్తున్నప్పుడు వేడి వేడి స్నాక్స్ తింటుంటే వచ్చే మజానే వేరు. ఈ సింపుల్ 'ఈవినింగ్ స్నాక్స్' ట్రై చేయండి.

పన్నీర్ పకోడీ

కావలసిన పదార్థాలు:
పన్నీర్ - 200 గ్రాములు, కారం - పావు టీస్పూను, చాట్ మసాలా - పావు టీస్పూను, గరం మసాలా - అర టీస్పూను, నూనె - వేపుడుకు సరిపడా

పకోడీ పిండి కోసం:
శెనగపిండి - అర కప్పు, కార్న్ ఫ్లోర్ - 2 టేబుల్ స్పూన్లు, కారం - పావు టీస్పూను, ఉప్పు - రుచికి సరిపడా, వాము - చిటికెడు, అల్లం, వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూను, నీళ్లు - తగినన్ని



తయారీ విధానం:
▲ పన్నీర్ ముక్కలపై కారం, గరం మసాలా, చాట్ మసాలా చల్లి కలిపి పక్కనుంచాలి.
▲ శెనగపిండి, ఉప్పు, వాము, కారం, అల్లం, వెల్లుల్లి పేస్ట్‌లను గిన్నెలో కలపాలి.
▲ ఈ మిశ్రమానికి తగినన్ని నీళ్లు చేర్చి, చిక్కగా కలుపుకోవాలి.
▲ బాండీలో నూనె వేడి చేసి, కాగాక మంటను మధ్యస్థంగా ఉంచాలి.
▲ పన్నీర్ ముక్కలను పిండిలో ముంచి నూనెలో వేగించాలి.
▲ బంగారు రంగు వచ్చేవరకూ వేగించి, టిష్యూ పేపర్ మీద వేయాలి.

షవర్మా

కావలసిన పదార్థాలు:
చికెన్ బ్రెస్ట్ లేదా తొడ - 200 గ్రా, వెలుల్లి తరుగు - 1 టేబుల్ స్పూను ఆలివ్ ఆయిల్ - ఒకటిన్నర స్పూను, జీలకర్ర - టీస్పూను, గరం మసాలా దినుసులు - టీస్పూను, కారం - అర టీస్పూను, దాల్చిన చెక్క పొడి - అర టీస్పూను, పసుపు - చిటికెడు, ఉప్పు - తగినంత, మిరియాల పొడి - అర టీస్పూను, పెరుగు - 2 టేబుల్ స్పూన్లు

తయారీ విధానం:
▲ చికెన్ శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేసి పెట్టుకోవాలి.
▲ అన్ని దినుసులనూ గిన్నెలో కలిపి పెట్టుకోవాలి. అవసరమనుకుంటే కాస్త నిమ్మ రసం కలుపుకోవచ్చు.
▲ ఈ మిశ్రమంలో చికెన్ ముక్కల్ని 12 గంటలపాటు నానబెట్టాలి. ఇందుకోసం గిన్నె మీద మూతపెట్టి ఫ్రిజ్‌లో ఉంచాలి.
▲ బాండీలో నూనె పోసి, పెద్ద మంట మీద ఉంచాలి.
▲ చికెన్ ముక్కలు వేసి, అన్ని వైపులా వేగేలా చూసుకోవాలి.
▲ తరిగిన ఉల్లి, టమాటా ముక్కలతో చికెన్ షావర్మ సర్వ్ చేయాలి.



నవ్య

గుడ్ మార్నింగ్



నువ్వు, నేను...ఇద్దరం ఒక్కటే!

కౌన్సెలింగ్


కాలంతా లాగేస్తోంది ఎందుకు?



నయాహవా

మొక్కల్లాంటి కేక్స్!





ప్రపంచాన్నే శాసిస్తున్న టెక్ రెవల్యూషన్ ఇంటర్నెట్. భవిష్యత్‌లో జరిగే ప్రతి అవిష్కరణ ఇంటర్నెట్ కేంద్రంగానే ఉండబోతోంది. ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ రూపకల్పన, ప్రొడక్ట్ బ్రాండింగ్ వంటి అన్నిటికి ఆన్‌లైన్ మాధ్యమాలే ఆధారంగా నిలుస్తున్నాయి. ఇదే సమయంలో ఆన్‌లైన్ సైట్లకు హ్యాకింగ్ రూపంలో సవాళ్లు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటువంటి వ్యవహారాలను మేనేజ్ చేసేందుకు దోహదపడే నెక్ట్స్ జనరేషన్ జాబ్స్‌కు ప్రస్తుత డిజిటల్ ప్రపంచం కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. న్యూఏజ్ జాబ్స్‌గా వ్యవహరిస్తున్న అటువంటి జాబ్స్‌లో కొన్ని..

డిజిటల్ జమానాలో నయా జాబ్స్

న్యూ ఏజ్ జాబ్స్‌లో అధిక శాతం కమ్యూనిటీలు, బ్లాగ్స్, సోషల్ నెట్‌వర్క్(ఫేస్‌బుక్, లింక్డన్ వంటివి) వంటి ఆన్‌లైన్ సైట్స్ ఆధారంగానే బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.

గ్రోత్ హ్యాకర్స్

ఆన్‌లైన్ వీక్షకుల ప్రెజెన్స్ ఆధారంగా బాధ్యతలు నిర్వహించే నెట్ సావే పర్సన్‌ను 'గ్రోత్ హ్యాకర్స్‌గా వ్యవహరిస్తారు. కమ్యూనిటీలు, బ్లాగ్స్, సోషల్ నెట్‌వర్క్ (ఫేస్‌బుక్, లింక్డన్ వంటివి) వంటి మాధ్యమాల్లో నిర్ణీత కాలంలో వెబ్‌సైట్‌ను ఎంత మంది వీక్షించారు, జరిగిన బిజినెస్ వంటి అంశాలపై గ్రోత్ హ్యాకర్స్ పని చేస్తారు. ఈ క్రమంలో వెబ్‌సైట్లు, సోషల్ ప్లాట్‌ఫామ్స్, నెట్‌వర్క్‌లలో ఆన్‌లైన్ వీక్షకుల సంఖ్యను మెరుగుపరిచే బాధ్యతలు నిర్వహిస్తారు. ఇందుకు అవసరమైనవి రూపొందించడం, అనుసరించడం అనే బాధ్యతలు కూడా గ్రోత్ హ్యాకర్స్ పరిధిలో ఉంటాయి.

సర్క్యూట్ డిజైన్ స్పెషలిస్ట్

ప్రస్తుతం మనం వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ అన్ని బ్యాటరీ ఆధారంగా పనిచేస్తున్నాయి. దీంతో అధిక కాలం మన్నేలా రూపొందే ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్ లేదా 3డి డిజైన్ సర్క్యూట్ బోర్డ్స్ భారీగా అవసరమవుతున్నాయి. ఈ క్రమంలో కంపెనీలు సర్క్యూట్స్ బోర్డ్స్ లేదా చిప్స్, సెన్సార్స్‌తో కూడిన మల్టీ పర్పస్ సర్క్యూట్ బోర్డ్స్‌ను డెవలప్ చేసే నిపుణులను పెద్ద ఎత్తున నియమించుకుంటున్నాయి.

ఇన్‌ఫ్లూయెన్షియల్ మార్కెటర్స్

ప్రభావితం చేయగల(ఇన్‌ఫ్లూయెన్స్) వ్యక్తులను అన్వేషించడం ఇన్‌ఫ్లూయెన్షియల్ మార్కెటర్స్ బాధ్యత. వీరు ముందుగా కమ్యూనిటీలు, బ్లాగ్స్, సోషల్ నెట్‌వర్క్(ఫేస్‌బుక్, లింక్డిన్..) వంటి వాటిల్లో ఎక్కువ మంది అనుసరించే (ఫాలోవర్స్) వారిని గుర్తిస్తారు. తరవాత తమ బ్రాండ్‌ను ఆయా ఆన్‌లైన్ సైట్లలో ప్రచారానికి వారి సేవలను వినియోగించుకునేలా మేనేజ్ చేయడం ఇన్‌ఫ్లూయెన్షియల్ మార్కెటర్స్ బాధ్యత. మార్కెటింగ్, కమ్యూనికేషన్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న వ్యక్తులు ఈ జాబ్ రోల్స్‌కు సరిపోతారు.

కమ్యూనిటీ మేనేజర్స్

ఆన్‌లైన్‌లో వివిధ రకాల వినియోగదారులు ఉంటారు. వారీ అభిరుచులు, ఆసక్తులు వేర్వేరుగా ఉంటాయి. ఈ నేపథ్యంలో వారివారి అభిరుచి, ఆసక్తులను గుర్తించి అందుకు అనుగుణమైన బ్రాండ్స్‌ను ఆన్‌లైన్‌లో ప్రమోట్ చేయాల్సి ఉంటుంది. కాబట్టి ఇటువంటి బాధ్యతలను నిర్వహించడానికి కంపెనీలు కమ్యూనిటీ మేనేజర్స్‌ను నియమించుకుంటున్నాయి. ఆన్‌లైన్‌లో ఒక బ్రాండ్‌ను ప్రమోట్ చేయడం కమ్యూనిటీ మేనేజర్స్ విధి. ఇందుకు వీరు ఆన్‌లైన్‌లో తమదైన సోషల్ ఐడెంటిని క్రియేట్ చేసుకుంటారు. దీని ద్వారా సంబంధిత వినియోగదారులలో తమ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తుంటారు.

డిజిటల్ ప్రొడక్షన్ మేనేజర్

ఒక వెబ్‌సైట్, బ్లాగ్, కమ్యూనిటిలో పబ్లిష్ అయిన కంటెంట్ మొత్తానికి డిజిటల్ ప్రొడక్షన్ మేనేజర్‌దే బాధ్యత. ఆయా సైట్లలో ఉపయోగించిన టెక్స్, ఇమేజెస్, ఆడియో, వీడియో, మల్టిమీడియా ఎలిమెంట్స్ వంటివన్నీ ఇతని పర్యవేక్షణలోనే జరుగుతాయి. డిజిటల్ ప్రొడక్షన్ మేనేజర్‌గా కెరీర్ ప్రారంభిచాలంటే కంటెంట్‌ను ఆకర్షణీయంగా, ఆసక్తికరంగా, ఆన్‌లైన్‌లో ఎలా ప్రెజెంట్ చేయాలి అనే విషయాల్లో ఒక అవగాహన ఉండాలి. దాంతోపాటు ఇందుకు ఉపకరించే సాఫ్ట్‌వేర్, మల్టిమీడియా టూల్స్ వంటి సాంకేతిక అంశాలపై కూడా పరిజ్ఞానం తప్పనిసరి.

సెక్యూరిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

ఐటీ రంగం ఎంత అభివృద్ధి సాధించినప్పటికీ భద్రత పరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోంది. ఇటీవలి కాలంలో వివిధ సంస్థల వెబ్‌సైట్లు హ్యాకర్ల దాడికి గురికావడం, కొన్ని సంస్థల డేటాను తస్కరించడమే ఇందుకు తార్కాణం. దీంతో కంపెనీలు హ్యాకింగ్ నుంచి తమ సర్వర్లను కాపాడుకోవడానికి సెక్యూరిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు పెద్ద పీట వేస్తున్నాయి. ఈ క్రమంలోనే నెట్‌వర్క్ సెక్యూరిటీ డెవలపర్స్, నెట్‌వర్క్ సెక్యూరిటీ ప్రోగ్రామర్స్‌కు లక్షల్లో వేతనాలు చెల్లించి మరీ నియమించుకుంటున్నాయి.

డిజిటల్ స్టోరీ టెల్లర్

సంప్రదాయ పద్ధతుల్లో కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా ఆన్‌లైన్ సైట్లలో కంటెంట్‌ను ఆకర్షణీయంగా, ఆసక్తికరంగా ఆడియో, వీడియో ఫార్మాట్స్ ఆధారంగా ప్రెజెంట్ (రాయడం) చేసే బాధ్యతను డిజిటల్ స్టోరీ టెల్లర్స్ నిర్వహిస్తారు. ఎందుకంటే ప్రస్తుతం కంటెంట్ బేస్డ్ వెబ్‌సైట్లు అన్నీ ఇన్ఫోగ్రాఫిక్స్, ఆడియో, వీడియో, స్లయిడ్‌షోస్‌ను కలిగి ఉంటున్నాయి. అంతేకాకుండా వీటికే వీక్షకుల సంఖ్య ఎక్కువగా ఉంటోంది. దీంతో ఈ తరహాలో కంటెంట్‌ను ప్రెజెంట్ చేయడానికి ప్రాధాన్యతనిస్తున్నారు.

ఎథికల్ హ్యాకర్స్

ఎథికల్ హ్యాకర్స్ లీగల్‌గానే వెబ్‌సైట్స్‌ను హ్యాక్ చేస్తుంటారు. ఇందుకు వారికి కొన్ని కంపెనీలు వేతనాలు కూడా చెల్లిస్తాయి. ఆన్‌లైన్ సెక్యూరిటీ సిస్టమ్‌లోని లోపాల ఆధారంగా కోడ్స్‌ను బ్రేకప్ చేయడం ద్వారా హ్యాకింగ్ చేయడం ఈ రోజుల్లో సర్వ సాధారణమైంది. ఈ నేపథ్యంలో కంపెనీలు తమ ఆన్‌లైన్ లోపాలను తెలుసుకోవడానికి డబ్బులిచ్చి మరీ ఎథికల్ హ్యాకర్స్ ద్వారా వెబ్‌సైట్స్‌ను హ్యాకింగ్‌ను చేయించుకుంటాయి. తద్వారా ఏవైనా లోపాలు కనిపిస్తే వాటిని సరిదిద్దుకుంటున్నాయి. ఎథికల్ హ్యాకింగ్ అనేది ఇంటర్నెట్ సెక్యూరిటీ జాబ్. కంప్యూటర్స్, ఆన్‌లైన్ సైట్స్‌పై సుదీర్ఘ సమయం గడిపే ఆసక్తి ఉన్న వారికి ఈ కెరీర్ చక్కగా సరిపోతుంది.

ప్రైవేట్ జాబ్స్

వీసాప్రో
భర్తీ చేసే పోస్టు: ఎస్ఈఒ అనలిస్ట్
దరఖాస్తు: రెజ్యూమెను మెయిల్ చేయాలి
వర్క్ లోకేషన్: హైదరాబాద్
వెబ్‌సైట్: www.visapro.in

ఫిన్‌జెంట్
భర్తీ చేసే పోస్టు: డిజిటల్ మార్కెటింగ్ అసోసియేట్
అర్హత: గ్రాడ్యుయేషన్
దరఖాస్తు: రెజ్యూమెను మెయిల్ చేయాలి
వర్క్ లోకేషన్: కొచి
వెబ్‌సైట్: www.fingent.com

వయోంల్యాబ్స్
భర్తీ చేసే పోస్టు: సేల్స్ ఫోర్స్ డెవలపర్
అర్హత: గ్రాడ్యుయేషన్
అనుభవం: 2-6 ఏళ్లు
దరఖాస్తు: రెజ్యూమెను మెయిల్ చేయాలి
ఈ-మెయిల్: shivani.kumar@vyomlabs.com
వర్క్ లోకేషన్: పుణె
వెబ్‌సైట్: www.vyomlabs.com

ఎంటోగ్
భర్తీ చేసే పోస్టు: పిహెచ్‌పి డెవలపర్
అర్హత: గ్రాడ్యుయేషన్
అనుభవం: 2-6 ఏళ్లు
దరఖాస్తు: రెజ్యూమెను మెయిల్ చేయాలి
ఈ-మెయిల్: hr@mtoag.com
వర్క్ లోకేషన్: జైపూర్
వెబ్‌సైట్: www.mtoag.com

ఎక్సాలెన్సియా
భర్తీ చేసే పోస్టులు: సీనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, జూనియర్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, లెక్చరర్స్ ఇన్ ఫిజిక్స్, మేథ్స్, కెమిస్ట్రీ
దరఖాస్తు: రెజ్యూమెను మెయిల్ చేయాలి
ఈ-మెయిల్: openings@excellencia.co.in

ఇన్ఫోసొల్యూషన్స్
పోస్టు: టెక్నికల్ కంటెంట్ రైటర్
అర్హత: 2017లో 55 శాతం మార్కులతో బిఈ/బిటెక్, బిఎస్సీ, బికామ్, బిఏ (ఇంగ్లీష్) పూర్తి చేసి ఉండాలి.
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
వెబ్‌సైట్: www.task.telangana.gov.in

హెచ్‌ఆర్ఎస్ ప్రాసెస్ సిస్టమ్
భర్తీ చేసే పోస్టులు: మార్కెటింగ్ ఇంజనీర్
అర్హత: బిఈ/బిటెక్ (కెమికల్/మెకానికల్)
అనుభవం: 2-5 ఏళ్లు
దరఖాస్తు: రెజ్యూమెను మెయిల్ చేయాలి
ఈ-మెయిల్: careers@hrsasia.co.in
వెబ్‌సైట్: www.hrsasia.co.in

ఎక్సెల్ గ్లోబల్ సొల్యూషన్స్
పోస్టు: మేనేజ్‌మెంట్ ట్రైనీ అసోసియేట్
అర్హత: 2017లో 60 శాతం మార్కులతో బిఈ/బిటెక్, బిఎస్సీ, బికామ్, బిబిఎం, బిబిఏ, ఎంబిఏ పూర్తి చేసి ఉండాలి.
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
వెబ్‌సైట్: www.task.telangana.gov.in

జాబ్ కార్నర్

మంచి ఇంక్రిమెంట్ కావాలా.. ఇలా చేయండి

జాబ్ పరంగా మంచి పనితీరును కనబరిచారు. అయినా ఆశించిన విధంగా ప్రమోషన్, శాలరీ ఇంక్రిమెంట్ లభించలేదు. ఈ విషయాన్ని మేనేజర్‌తో ఏవిధంగా డిస్కషన్ చేయాలి? అందుకు ఏవిధంగా సిద్ధం కావాలి? వంటి అంశాలను చూద్దాం..

శాలరీని పోల్చుకోవాలి

ప్రస్తుత శాలరీని, అదే జాబ్ రోల్‌కు మార్కెట్ స్టాండర్డ్స్‌పరంగా లభిస్తున్న శాలరీని పోల్చుకోవాలి. ఆన్‌లైన్ శాలరీ చెక్కర్ ద్వారా కూడా ఈ పని చేయవచ్చు.

సరైన సమయం

ఇటువంటి విషయాలను చర్చించడానికి సమయం కూడా కీలకమే. కాబట్టి బిజినెస్ అవర్స్‌లో కాకుండా రోజులో సెకండాఫ్‌ను ఎంచుకోవడం ఉత్తమం. ఎందుకంటే అప్పుడు మేనేజర్స్ కొంత రిలాక్స్‌డ్‌గా కనిపిస్తారు.

ముందే అవగాహన

ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చే అంశాలపై ముందే అవగాహనతో ఉండటం మంచిది. డిస్కషన్ ఆశించిన మేరకు లేకుంటే రాజీనామా చేస్తాను అనే బెదిరింపు ధోరణిలో మాట్లాడకూడదు. ఎంత శాలరీ ఆశిస్తున్నారనే విషయంలో ఒక అంచనా ఉండాలి.

పని తీరు

పని తీరు ఆధారంగా శాలరీ ఇంక్రిమెంట్, ప్రమోషన్ గురించి మాట్లాడటం మంచిది. ఇందుకు గడచిన ఆరు నెలల కాలంలో మీరు సాధించిన విజయాలతో ఒక రిపోర్ట్‌ను సిద్ధం చేసుకోవాలి. ఇందుకు సంబంధించిన ప్రెజెంటేషన్ ఇవ్వాలి.

ఫ్యూచర్

కంపెనీ పని తీరు మెరుగుపరచడానికి మీ దగ్గర ఉన్న వ్యూహాలను ఉదాహరణలతో వివరించాలి. కంపెనీ రెవెన్యూ పెరగడానికి దోహదపడే ఐడియాలను కూడా ఇవ్వాలి. ఇది ప్రమోషన్ అవకాశాలను మెరుగుపరుస్తుంది.

క్లియర్ పిక్చర్

ఎంత ఇంక్రిమెంట్ ఆశిస్తున్నారు అనే విషయంలో ఒక స్పష్టతతో ఉండాలి. అంతేకాకుండా కంపెనీ మీ నుంచి ఏమి ఆశిస్తుందో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఈ సందర్భంగా ఎస్, నో కంటే ఎందుకు, ఏమిటి, ఎలా, ఎప్పుడూ అనే ప్రశ్నలను అడగటం మంచిది.

గవర్నమెంట్ జాబ్స్

ఐబిపిఎస్
పోస్టులు: ప్రొబేషనరీ ఆఫీసర్స్/మేనేజ్‌మెంట్ ట్రైనీస్
మొత్తం ఖాళీలు: 3562
అర్హత: డిగ్రీ
వయసు: 20-30 ఏళ్లు (ఆగస్టు 1 నాటికి)
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
ప్రిలిమినరీ రాత పరీక్ష తేదీలు: అక్టోబరు 7, 8, 14, 15
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 5, 2017
వెబ్‌సైట్: www.ibps.in

తెలంగాణ పబ్లిక్ సర్వీస్‌కమిషన్
మొత్తం ఖాళీలు: 2345
భర్తీ చేసే విభాగాలు-ఖాళీలు: అటవీ శాఖ-2014, వైద్య ఆరోగ్యశాఖ-331
భర్తీ చేసే పోస్టులు-ఖాళీలు: ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్స్-67, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్-90, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్-1857, సివిల్ అసిస్టెంట్ సర్జన్స్-205, డెంటల్ అసిస్టెంట్ సర్జన్స్-10, మెడికల్ ఎడ్యుకేషన్‌లో ట్యూటర్స్-65, రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిసిస్టులో లెక్చరర్స్-6, ఇన్సూరెన్స్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్-43, అసిస్టెంట్ ఫిజియోథెరపిస్టు ఇన్ ఇన్సూరెన్స్ సర్వీసెస్-2.
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో. అటవీ శాఖ పోస్టులకు ఆగస్టు 21-సెప్టెంబర్ 12 మధ్య, వైద్య ఆరోగ్య శాఖలోని పోస్టులకు ఆగస్టు 22-సెప్టెంబర్ 15 మధ్య దరఖాస్తు చేసుకోవాలి.
వెబ్‌సైట్: https://tspsc.gov.in

ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్
పోస్టులు: అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్ గ్రేడ్-2/ఎగ్జిక్యూటివ్
మొత్తం ఖాళీలు: 1300
అర్హత: డిగ్రీ, కంప్యూటర్ నాలెడ్జ్ తప్పనిసరి.
వయసు: 18-27 ఏళ్లు (సెప్టెంబర్ 2 నాటికి)
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 2, 2017
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
వెబ్‌సైట్: www.mha.nic.in

నిట్-రూర్కెలా
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
మొత్తం ఖాళీలు: 203
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/బిఆర్క్/ ఎంఆర్క్/ ఎంబిఏ/పీజీడిబిఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 11, 2017
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

గెయిల్ ఇండియా లిమిటెడ్
పోస్టులు: ఫోర్‌మన్-ఎలక్ట్రికల్, ఫోర్‌మన్-ఇన్‌స్ట్రుమెంటేషన్ జూనియర్ కెమిస్ట్, జూనియర్ సూపరింటెండెంట్, అసిస్టెంట్, అకౌంట్స్ అసిస్టెంట్, మార్కెటింగ్ అసిస్టెంట్
మొత్తం ఖాళీలు: 151
పోస్టులు-ఖాళీలు: ఫోర్‌మన్-ఎలక్ట్రికల్-40, ఫోర్‌మన్-ఇన్‌స్ట్రుమెంటేషన్-35, జూనియర్ కెమిస్ట్-12, జూనియర్ సూపరింటెండెంట్-5, అసిస్టెంట్-15, అకౌంట్స్ అసిస్టెంట్-24, మార్కెటింగ్ అసిస్టెంట్-20.
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 15, 2017
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఆర్మీ
పోస్టులు: మెటిరీయల్ అసిస్టెంట్, ఫార్మాసిస్ట్, ఎల్‌డిసి, టెలి ఆపరేటర్, ఫైర్‌మన్, ట్రేడ్స్‌మన్ (మేట్), మల్టిటాస్కింగ్ స్టాఫ్, ధోబి, టైలర్
మొత్తం ఖాళీలు: 142
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 11, 2017
వెబ్‌సైట్: www.indianarmy.nic.in

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్
పోస్టులు: సూపరింటెండెంట్, స్టోర్ కీపర్
మొత్తం ఖాళీలు: 95
విభాగాల వారీగా ఖాళీలు: సూపరింటెండెంట్-55, స్టోర్ కీపర్-40.
వయసు: 18-25 ఏళ్లు ఎంపిక: రాత పరీక్షఆధారంగా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 10, 2017
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా. నిర్దేశిత నమూనాలో పూర్తి చేసిన దరఖాస్తును కింది చిరునామాకు పంపాలి.
Director PC (AHC), Air Headquater, J-Block, New Delhi- 110106.


యూపీఎస్సీ
భర్తీ చేసే పోస్టులు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ, అసిస్టెంట్ ఇంజనీర్, స్పెషలిస్ట్ గ్రేడ్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్, లెక్చరర్.
మొత్తం ఖాళీలు: 54
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31, 2017
వెబ్‌సైట్: www.upsc.gov.in




అదంత సులువు కాదు

- శ్రద్ధ

ప్రభాస్ సరసన 'సాహో'లో నాయికగా నటిస్తూ తొలిసారి దక్షిణాదికి వస్తోన్న బాలీవుడ్ తార శ్రద్ధా కపూర్. సెప్టెంబర్‌లో 'హసీనా పార్కర్'గా ప్రేక్షకుల్ని పలకరించనున్న ఆమె.. బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్‌గానూ నటించేందుకు సిద్ధమవుతుండటం విశేషం. సైనా పాత్రకు శ్రద్ధ అచ్చుగుద్దినట్లు సరిపోతుందనేది దర్శకుడు అమోల్ గుప్తే అభిప్రాయం. సైనా బయోపిక్‌లో నటించనుండటం శ్రద్ధను కూడా ఉద్వేగానికి గురిచేస్తోంది. "స్కూల్లో ఏదో టైమ్‌లో చాలా మంది అమ్మాయిలు బ్యాడ్మింటన్ ఆడే ఉంటారు. సైనా కేవలం ప్రపంచ అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణుల్లో ఒకరు మాత్రమే కాదు, ఒక యూత్ ఐకాన్ కూడా. ఆమె పాత్రను పోషించే అవకాశం రావడం నా అదృష్టం. ఆ పాత్రలోకి ఎప్పుడెప్పుడు ప్రవేశిద్దామా అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నా. తన జీవితం మొత్తాన్ని బ్యాడ్మింటన్ ఆటకే కేటాయించింది సైనా. ఆమె నిర్దేశించిన ప్రమాణాల్ని అందుకోవడం అంత సులువు కాదు. ఇప్పటి వరకూ నేను చేసిన సినిమాల్లోనే ఇది అత్యంత క్లిష్టమైన సినిమా" అని చెప్పింది శ్రద్ధ. ఆమె కెరీర్‌లో ఈ సినిమా ఎలాంటి స్థానం సంపాదిస్తుందో చూడాలి.





స్నేహితులతో తిరిగితే తప్పా?

- కృతీ సనన్

ఈ మధ్య కాలంలో సుశాంత్‌సింగ్ రాజ్‌పుట్‌తో కృతి సనన్ డేటింగ్ చేస్తోందనే వార్తలు బాలీవుడ్‌లో కోడై కూస్తున్నాయి. కలిసి డిన్నర్ చేస్తూ, కలిసి సినిమా చూస్తూ, ముంబై సిటీలో లాంగ్ డ్రైవ్‌లకు వెళ్తూ అందరి కళ్లలోనూ పడుతుండటమే దీనికి మూలం. అయితే స్నేహం వల్లే తాము కలిసి తిరగడాన్ని ఎంజాయ్ చేస్తున్నామనీ, దానర్థం డేటింగ్‌లో ఉండటం కాదనీ అంటోంది కృతి. "సహ నటునితో కలిసి తిరిగినంత మాత్రాన, కలిసి సినిమా చూసినంత మాత్రాన డేటింగ్ చేస్తున్నారనే ప్రచారాలకు కాలం చెల్లిపోయింది. సహ నటులతో స్నేహం చేయడం తప్పా? స్నేహితులతో కలిసి తిరగమా? జనం సృష్టించే కాకమ్మ కథల వల్ల ఒక స్నేహితునితో కలివిడిగా ఉండటాన్ని ఆపేస్తే.. అది బాధాకరం. నేనెవరికీ జవాబుదారీని కాదు. నా పురుష స్నేహితులతో కలిసి గడపడాన్ని ఇష్టపడతా. ముందు కూడా అలాగే ఉంటా. జనం ఏమనుకున్నా నాకు అభ్యంతరం లేదు. సుశాంత్‌కూ, నాకూ మధ్య ఏదో ఉందని అనుకొనేవాళ్లను నేను అదుపులో పెట్టలేను. నాకు రొమాన్స్ అంటే ఇష్టం. అందుకే రొమాంటిక్ కామెడీలు, లవ్‌స్టోరీలు ఇష్టంగా చూస్తా. ఒకరితో డేటింగ్ చేయడానికి ఇంకా టైమ్ ఉందని అనుకుంటున్నా. నాకు ఖరీదైన డేటింగ్‌కు వెళ్లడం కంటే ఇంట్లో భోజనం చేయడం, పైజమాలేసుకొని సినిమాలు చూడటం, బీచ్‌లో నడవడం ఇష్టం. అందువల్ల నేను బాగా మెయిన్‌టైన్ చేయగల గాళ్‌ఫ్రెండ్‌ని కాలేను" అని ఆమె చెప్పుకొచ్చింది. కృతి, సుశాంత్‌సింగ్ కలిసి 'రాబ్‌తా'లో జంటగా నటించారు.


డైలీ సుడోకు - 158

ఎలా పూరించాలి?

నిన్నటి సుడోకు- 157 సమాధానం

జీవితం నీ చేతుల్లోనే..

నివేదన



మీకు మీరే డాక్టర్

గోరింట వైద్యం!




ఫలం - బలం

భలే బత్తాయి!



తెలుసా!

ఎన్ని వింతలో...





ఎన్నాళ్లకెన్నాళ్లకీ..!


ప్రభాస్

ప్రభాస్ 'బాహుబలి' మేనియా నుంచి మెల్లిగా బయటపడుతున్నారు. ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా నాలుగున్నరేళ్లుగా ఆయన మాహిష్మతి సామ్రాజ్యపు ఆలోచనలతోనే గడిపారు. ఇప్పుడు వాటి నుంచి బయటపడే ప్రయత్నాల్లో ఉన్నారు. అందులో భాగంగానే తాజా సినిమా పనుల్లో నిమగ్నమయ్యారు. ఆయన హీరోగా నటిస్తున్న 'సాహో' రెగ్యులర్ షూటింగ్ శుక్రవారం మొదలైంది. 'సాహో' సెట్‌లో తొలిరోజు అనుభూతిని ఫేస్‌బుక్‌లో పంచుకున్నారు ప్రభాస్. 'షూటింగ్ సమయమిది. నాలుగున్నరేళ్ల 'బాహుబలి' జర్నీ తర్వాత 'సాహో' అనే కొత్త యాక్షన్ ప్రపంచంలో అడుగుపెట్టడం ఉత్కంఠగా ఉంది" అని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. దాదాపు రూ.5కోట్ల వ్యయంతో రామోజీ ఫిల్మ్‌సిటీలో వేసిన సెట్లో ప్రస్తుతం చిత్రీకరణ సాగుతోంది. దర్శకుడు సుజీత్ తెలుగుతో పాటు తమిళ్, హిందీ, మలయాళంలోనూ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్‌తో 'మిర్చి'ని తెరకెక్కించిన యువీ క్రియేషన్స్ సంస్థ ఈ తాజా చిత్రాన్ని నిర్మిస్తోంది.

ఇప్పుడు హ్యాపీ

-రాశీఖన్నా



సినీ పరిశ్రమలో కథానాయికగా నిలదొక్కుకోవాలంటే అందం, అభినయం, కష్టపడే తత్వం ఉంటే చాలదు. అదృష్టం కూడా కలిసి రావాలంటారు. ఇదే మాట రాశీఖన్నా కూడా చెబుతోంది. వరుస సినిమాలతో బిజీగా ఉన్న ఆమె మాట్లాడుతూ "ఇప్పుడిప్పుడే ఒక్కో మెట్టూ ఎక్కుతున్నా. ఈ ప్రయాణంలో మంచీ, చెడూ రెండూ చూశా. ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఏదైనా మన మంచికే అనుకుంటా. నేను అదృష్టాన్ని బాగా నమ్ముతా. టైమ్ బాగోకపోతే మనం ఎంత కష్టపడినా అది వృధా అవుతుంది. ఇదంతా నాకు ఒకప్పుడు జరిగిందే. ఇప్పుడు హ్యాపీ. నాలుగు సినిమాలతో గుర్తింపు వచ్చిందంటే నాలో ఉన్న కాంపిటేటివ్ స్పిరిటే అందుకు కారణం. ఇండస్ట్రీలో నా నంబర్ ఏంటి? నా స్థాయి ఏంటి అన్నది ఎప్పుడూ పట్టించుకోను. ఇవాళ ఏం చేశాను.. రేపు ఏం చెయ్యాలి అన్నదే ఆలోచిస్తా. కథానాయికా ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం ఎదురుచూస్తున్నా. అలాగే రొమాంటిక్ సీన్స్‌లో నటించడమంటే చాలా ఇష్టం" అని తెలిపింది. ప్రస్తుతం. 'జై లవకుశ', 'టచ్ చేసి చూడు', 'ఆక్సిజన్' చిత్రాలతో బిజీగా ఉంది రాశీఖన్నా.


కోమలి, ఆనంద్ రవి

నీడ పోయిందా?

వెలుగులో మనిషి నుంచి నీడ దూరమవుతుందా? ఒక వేళ అయితే అదెలా సాధ్యం? అనే కథను థ్రిల్లింగ్ చెప్పే ప్రయత్నం చేశాను అని అంటున్నారు ఆనంద్ రవి. ఆయన హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన చిత్రం 'నెపోలియన్'. కోమలి నాయిక. భోగేంద్ర గుప్తా మడుపల్లి నిర్మించారు. ఆచార్య క్రియేషన్స్, ఆనంద్ రవి పతాకంపై రూపొందింది. ఇటీవల హైదరాబాద్‌లో ట్రైలర్‌ను నిర్మాత కె.ఎల్.దామోదరప్రసాద్, హీరో సందీప్‌కిషన్ విడుదల చేశారు. ఆనంద్ రవి మాట్లాడుతూ "కొత్త కాన్సెప్ట్‌తో సాగే థ్రిల్లర్ ఇది. నా నుంచి ప్రేక్షకులు కోరుకునేవన్నీ ఇందులో ఉంటాయి. ఆడియన్స్‌కి కనెక్ట్ అవుతుంది" అని చెప్పారు.


అజిత్, కాజల్

జేమ్స్‌బాండ్ చిత్రాల తరహాలో...

"అజిత్‌ని ఆయన అభిమానులు ఎలా చూడాలనుకుంటున్నారో ఫక్తు అలాంటి చిత్రం 'వివేకం'. టీజర్‌లో ప్రతి షాట్ హాలీవుడ్ సినిమాను తలపిస్తోందని అందరూ ప్రశంసిస్తున్నారు. సినిమా ఇంకా గ్రాండ్‌గా ఉంటుంది. భావోద్వేగాలు ప్రతి ఒక్కరినీ కదిలిస్తాయి. భాషాభేధాలు లేకుండా అందరికీ నచ్చే చిత్రమవుతుంది" అని 'వివేకం' దర్శకుడు శివ అన్నారు. అజిత్ హీరోగా ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'వివేకం'. కాజల్ అగర్వాల్, అక్షర హాసన్ నాయికలు. 'రక్తచరిత్ర'లో కీలక పాత్ర పోషించిన వివేక్ ఒబెరాయ్ ఇందులో ప్రధాన పాత్రధారి. వంశధార క్రియేషన్స్ పతాకంపై నవీన్ శొంఠినేని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. అనిరుద్ రవిచంద్రన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు. దర్శకుడు శివ మాట్లాడుతూ "అజిత్‌గారితో నేను చేస్తున్న మూడో చిత్రమిది. జేమ్స్ బాండ్ చిత్రాల తరహాలో స్టైలిష్‌గా ఉంటుంది. ఈ నెల 24న భారీ స్థాయిలో విడుదల చేస్తాం. పాటలన్నీ ట్రెండీగా ఉంటాయి. నేపథ్య సంగీతం సినిమాలో హైలైట్ అవుతుంది" అని చెప్పారు. నిర్మాత నవీన్ మాట్లాడుతూ "భారీ బడ్జెట్‌తో, ఆద్యంతం గ్రాండియర్‌గా రూపొందిన 'వివేకం' చిత్రాన్ని తెలుగులో విడుదల చేయడం ఆనందంగా ఉంది. పాటలను నేరుగా మార్కెట్లోకి విడుదల చేశాం. స్టైలిష్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ చిత్రమిది" అని చెప్పారు.









అధ్యక్షుడికీ.. అభ్యర్థికీ పరీక్షే!



ఓట్ల కొనుగోలుకు కోట్లు డంప్!

- జగన్ వద్ద డబ్బు లేకుంటే ఇదెవరిది: సోమిరెడ్డి
- జగన్ పచ్చి అబద్ధాలకోరు: ఎంపీ జేసీ
- పరువుకోసం రోడ్ల వెంట తిరుగుతున్నారు: సునీత
- రాష్ట్రానికి ఆయన ప్రమాదకారి: కొల్లు

కర్నూలు/అమరావతి/చిలకలూరిపేట, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై టీడీపీ నేతలు, రాష్ట్ర మంత్రులు శుక్రవారం విరుచుకుపడ్డారు. భూమా నాగిరెడ్డి కుటుంబ సభ్యుల్ని ఓడించాలని జగన్ కంకణం కట్టుకుని పులివెందుల మార్కు కుయుక్తులను అమలు చేస్తున్నారని వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నంద్యాలలో ఆరోపించారు. తన వద్ద డబ్బు లేదంటూ ప్రచారంలో చెబుతున్న ఆయన.. ఓటర్లను కొనేందుకు రూ.కోట్లు డంప్ చేశారని విమర్శించారు. జగన్ తీరు చూస్తే దొంగే.. దొంగా దొంగా అని అరచినట్లుగా ఉందన్నారు. 'ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తూ వైసీపీ నాయకులు పట్టుబడ్డారు. వారిలో వైసీపీ ఎమ్మెల్యే పీఏ, పులివెందుల, కడప ప్రజాప్రతినిధులు ఉన్నారు. ఆ డబ్బులు వారికెవరిచ్చారు? దీనికి జగన్ సమాధానం చెప్పాలి' అని నిలదీశారు. ఓట్ల కోసం అభంశుభం తెలియని విద్యార్థులతో డబ్బు పంపిణీ చేయించి వారి భవిష్యత్‌తో ఆడుకుంటారా అని నిలదీశారు. జగన్ పచ్చి అబద్ధాలకోరు అని అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి నంద్యాలలో మండిపడ్డారు. 'జగన్ ఏ ప్రచారానికి వెళ్లినా ముఖ్యమంత్రి చంద్రబాబులాగా తనకు సీఎం పదవి లేదు.. డబ్బులు లేవు.. పేపర్, టీవీలు లేవు అంటూ చెబుతున్నాడు. తన ఫొటోలు వేసుకుంటూ అన్నీ నడుపుతూ నాది కాదంటే ఎలా? ఇంత పచ్చి అబద్ధాలు మాట్లాడితే ప్రజలు నమ్ముతారా..? అదేమంటే వైఎస్ కొడుకునంటాడు. మహానుభావుల కొడుకులంతా మంచోళ్లేనా? ఎంత మంది తప్పతాగి బజార్లలో దొర్లడం లేదు. రాజకీయ నాయకుడు ప్రజల్లో విశ్వసనీయతను సాధించాలి. అబద్ధాలు చెబితే విశ్వసనీయత రాదు' అని స్పష్టం చేశారు. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి డిపాజిట్ కూడా రాదని, పరువు కాపాడుకోవడానికే జగన్ 9వ తేదీ నుంచి పిచ్చోడిలా రోడ్ల వెంబడి తిరుగుతున్నాడని మంత్రి పరిటాల ఎద్దేవా చేశారు. ప్రపంచానికి ఉగ్రవాదం ఎంత ప్రమాదమో.. రాష్ట్రానికి జగన్ అంతకంటే ప్రమాదకరమని క్రీడల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 30 వేల మెజారిటీతో గెలుస్తారని పౌరసరఫరాల మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు జోస్యం చెప్పారు. జగన్ ఆర్థిక ఉగ్రవాది అని టీడీపీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ సచివాలయం వద్ద విమర్శించారు. నంద్యాలలో డబ్బు పంపిణీ చేస్తూ చాలా మంది వైసీపీ నేతలు దొరికిపోయారని, ఖర్చుల కోసం జేబులో పెట్టుకున్నామని వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అంటున్నారని, ఖర్చుల కోసం ఎవరైనా లక్షల సొమ్ము జేబులో పెట్టుకుంటారా అని నిలదీశారు.

- బాబు పాలనపై రెఫరెండమన్న జగన్
- ఓడితే రాజకీయ సన్యాసమని శిల్పా సవాల్
- ప్రతికూల ఫలితంతో ఇద్దరికీ నష్టమే!
- ఆసక్తికరంగా నంద్యాల ఉప సమరం

(నంద్యాల నుంచి ఆంధ్రజ్యోతి ప్రతినిధి)



కాలు జారినా తీసుకోవచ్చు.. నోరు జారితే వెనక్కి తీసుకోవడం కుదరదని అందరికీ స్వానుభవమే! ఇప్పుడు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, నంద్యాల ఉప ఎన్నికలో ఆయన పార్టీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి పరిస్థితి ఇదే. ఈ ఉప ఎన్నిక విషయంలో జగన్ ప్రతిష్ఠకు పోతున్నారు. ఈ నెల 9 నుంచి ఇక్కడే మకాం వేసి ప్రచార భారం మొత్తం మీదవేసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మూడేళ్ల పాలనకు ఈ ఉప ఎన్నిక రెఫరెండమని, 2019 సార్వత్రిక ఎన్నికలకు నాంది అని ప్రకటించేశారు. జగన్ తన శక్తియుక్తులన్నీ నంద్యాలపైనే కేంద్రీకరించారు. ఈ నెల 3వ తేదీన తొలివిడతగా ప్రచారం చేశారు. మళ్లీ ఒక వివాహ వేడుకలో పాల్గొనేందుకు 6వ తేదీన వచ్చారు. పనిలో పనిగా స్థానిక నేతలతో సమావేశమై ప్రచార ప్రణాళికలపై సమీక్షించారు. తన తమ్ముడు, కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డికి సమన్వయ బాధ్యతలు అప్పగించారు. ఇక స్థానిక నేతలు, పార్టీ రాష్ట్ర స్థాయి నేతలే ఉప ఎన్నిక నిర్వహణ చూసుకుంటారని అందరూ భావించారు. కానీ జగన్ మళ్లీ ఈ నెల 9వ తేదీన వచ్చి నంద్యాలలోనే మకాం వేశారు. ఇక్కడ వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి మధ్య కాకుండా తనకు, సీఎం చంద్రబాబుకు మధ్య పోరుగా మార్చేశారు. విస్తృతంగా ప్రచారం చేస్తూ... ఇంతవరకు ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రిపైనా ఏ ప్రతిపక్ష నేతా చేయని వ్యాఖ్యలు చేశారు. ఉప ఎన్నిక జరిగేదాకా నంద్యాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అందరి దృష్టీ తనపైనే ఉండేలా చేసుకునేందుకు 'ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపాలి', 'ఉరిశిక్ష విధించాలి.. బట్టలూడదీయాలి..', '2019లో అధికారంలోకి వస్తే సీఎం చొక్కా విప్పేయిస్తా' అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. నడిరోడ్డుపై కాల్చిచంపాలని ఆవేదనతో అన్నానని ఎన్నికల కమిషన్‌కు వివరణ ఇచ్చుకున్నా.. పదేపదే అవే వ్యాఖ్యలు చేస్తూ వస్తున్నారు. ఇంతటితో ఆగకుండా.. మూడేళ్ల చంద్రబాబు పాలనకు నంద్యాల ఉప ఎన్నికలే రెఫరెండమని ప్రకటించారు. సాధారణంగా ఏమైనా ఎన్నికలను పాలకపక్షం తన పరిపాలనకు రెఫరెండంగా ప్రకటిస్తుంది. కానీ ప్రతిపక్ష నేత జగన్ ఈ ఎన్నికను అలా పేర్కొనడం వైసీపీ నేతల్లోనూ గుబులు రేపుతోంది. నంద్యాలలో ఓడినా, గెలిచినా జగనే వ్యక్తిగతంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే సమయంలో ఉప ఎన్నిక ప్రకటనకు ముందూ.. నామినేషన్ సమయంలోనూ.. తాను ఓడిపోతే రాజకీయాల నుంచి తప్పుకొంటానని వైసీపీ అభ్యర్థి శిల్పా ప్రకటించారు. ఎన్నికల్లో ప్రతికూల ఫలితం వస్తే టీడీపీతో పాటు పార్టీలోని ప్రత్యర్థులూ ఆయన తప్పుకోవాలని గట్టిగా ఒత్తిడి తెచ్చే అవకాశముంది. లేనిపోని ప్రతిష్ఠకు పోయి పెద్దమాటలు పెదవి దాటడంతో ఈ ఉప ఎన్నిక జగన్‌కు, శిల్పాకూ పరీక్షేనని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.



వేడెక్కిన ప్రచారం!

- నంద్యాలలో నేడు, రేపు సీఎం పర్యటన
- కొనసాగుతున్న జగన్ ప్రచారం.. కాంగ్రెస్ పాదయాత్రలు

నంద్యాల ఉప ఎన్నిక ప్రచార హోరు పతాక స్థాయికి చేరుకుంది. టీడీపీ తరపున పలువురు మంత్రులు ఇప్పటికే ప్రచారం నిర్వహిస్తుండగా.. రెండ్రోజుల క్రితం సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కూడా సుడిగాలి పర్యటన చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు శని, ఆదివారాల్లో పర్యటించనున్నారు. అటు వైసీపీ తరపున ఆ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నంద్యాలలోనే గత పదిరోజులుగా మకాంవేసి రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ప్రచారం ముగిసే సోమవారం (21వ తేదీ) దాకా ఆయన ఒక్కడే ఉంటారు. కాగా.. సీఎంను నడిరోడ్డుపై కాల్చిచంపాలి.. ఉరిశిక్ష వేయాలి.. ఆయన చొక్కా విప్పిస్తాను.. వంటి వివాదాస్పద వ్యాఖ్యలకు చంద్రబాబు తన ప్రచారంలో ఎలాంటి సమాధానం చెబుతారోనన్న ఆసక్తి నంద్యాలవాసుల్లో నెలకొంది. పాలనాపరంగా చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, నంద్యాల నియోజకవర్గంలో చేపడుతున్న పథకాలపైనే సీఎం దృష్టి సారిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. సీఎం రోడ్‌షోలు, అక్కడక్కడా ఏర్పాటు చేసిన వేదికలపైనా ఓటర్లను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇలా అధికార, విపక్ష నేతలు భారీఎత్తున రోడ్‌షోలు, సభల్లో ప్రసంగిస్తుంటే.. ఆయా పార్టీల ఇతర నేతలు మీడియా సమావేశాలు కొనసాగిస్తున్నారు. వారి హోరు నడుమ కాంగ్రెస్ తన అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు మద్దతుగా పాదయాత్రలను, ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిస్తోంది. శుక్రవారం ఏఐసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కె.రాజు, పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నమాజ్ అనంతరం ప్రచారం నిర్వహించారు. టీడీపీ, వైసీపీల్లో ఎవరికి ఓటేసినా నేరుగా ప్రధాని మోదీకే వెళ్తుందని ముస్లింలను రఘువీరా హెచ్చరించారు.

నంద్యాలలో వైసీపీ అరాచకం!

- జగన్ ప్రజల్ని రెచ్చగొడుతున్నారు
- ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని అరెస్ట్‌చేయాలి
- అసభ్యంగా రోజా దూషణలు
- సీఈవోకు టీడీపీ ఎంపీల ఫిర్యాదు
- వైసీపీ డబ్బు పంపిణీపై చర్యలకు వినతి

హైదరాబాద్, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైసీపీ అరాచకంగా వ్యవహరిస్తోందని తెలుగుదేశం ఎంపీలు కేశినేని నాని, కొనకళ్ల నారాయణ, మాల్యాద్రి తదితరులు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో)కి ఫిర్యాదుచేశారు. ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చి చంపాలని, ఉరి తీయాలంటూ వైసీపీ అధ్యక్షుడు జగన్ మాట్లాడుతున్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సీఈవో భన్వర్‌లాల్‌కు ఫిర్యాదుచేయడానికి ఎంపీలు శుక్రవారం హైదరాబాద్ సచివాలయంలో రాగా.. ఆయన నగరంలో లేకపోవడంతో ఆ ఫిర్యాదును అదనపు సీఈవో అనూప్‌సింగ్‌కు అందజేశారు. అనంతరం కొనకళ్ల, కేశినేని మీడియాతో మాట్లాడారు. 'వైసీపీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పోలీసులపైనే దౌర్జన్యం చేస్తున్నారు. వైసీపీ నేతలపై కేసులు నమోదు చేయొద్దని వారిపై ఒత్తిడి తెస్తున్నారు. ఆయన ఆగడాలను అరికట్టి.. వెంటనే అరెస్టు చేయాలని కోరాం. ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి అనుకూలంగా జగన్ పత్రికలో, చానల్లో అనేక కథనాలు వస్తున్నాయి. వీటిని పెయిడ్ న్యూస్‌గా పరిగణించాలి. వైసీపీ ఎమ్మెల్యే రోజా కూడా మంత్రి అఖిల ప్రియ ధరించిన చుడీదార్ పైకూడా అసభ్యకరరీతిలో దుర్భాషలాడారు. వెంటనే ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరాం' అని వెల్లడించారు. కాగా.. నంద్యాలలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి పెద్ద ఎత్తున డబ్బులు పంచుతున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి టీడీ జనార్దనరావు కేంద్ర ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ఫిర్యాదును పంపారు. అటు వైసీపీ కూడా నంద్యాల ఉప ఎన్నికలో గెలుపుకోసం అధికార టీడీపీ ఓటర్లను ప్రలోభపెడుతోందని ఆరోపించింది. ఆ పార్టీ ఉపాధ్యక్షుడు శివకుమార్ శుక్రవారం అదనపు సీఈవో అనూప్‌సింగ్‌ను కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు.


హైదరాబాద్ సచివాలయంలో ప్రధాన ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్న టీడీపీ ఎంపీలు కొనకళ్ల నారాయణ, కేశినేని నాని


నంద్యాలలో ఉప ఎన్నికల రోడ్‌షోలో ప్రసంగిస్తున్న జగన్

టీడీపీ, వైసీపీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్టే

- నంద్యాల ముస్లింలతో రఘువీరా

నంద్యాల, ఆగస్టు 18: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీకి ఓటు వేసినా.. వైసీపీకి ఓటు వేసినా బీజేపీకి వేసినట్లేనని పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని పెద్ద ఈద్గా మసీదులో ముస్లిం సోదరులతో సమావేశమయ్యారు. రఘువీరా మాట్లాడుతూ. కాంగ్రెస్ పాలనలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడ్డామని, ముస్లిం మైనార్టీలకు సముచిత న్యాయం కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని తెలిపారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదాను తీసుకురావటంలో టీడీపీ, వైసీపీలు ఘోరంగా విఫలమయ్యాయని విమర్శించారు. ప్రత్యేక హోదా సంజీవిని లాంటిదని, అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో గెలిచేందుకు టీడీపీ అభివృద్ధి మంత్రం జపిస్తోందని, మూడేళ్లు జరగని అభివృద్ధి ఉప ఎన్నిక సమయంలోనే చంద్రబాబుకు గుర్తుకు వచ్చిందని ఎద్దేవా చేశారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ, ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.


నంద్యాలలో ఎన్నికల ప్రచారం చేస్తున్న పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి

చంద్రబాబు చొక్కా.. నారాయణ నిక్కరు విప్పుతా

- అధికారంలోకి రాగానే న్యాయంచేస్తా
- కేశవరెడ్డి, అగ్రిగోల్డ్ బాధితులకు జగన్ హామీ

నంద్యాల టౌన్, ఆగస్టు 18: అధికారంలోకి రాగానే చంద్రబాబు చొక్కా.. మంత్రి నారాయణ నిక్కరు విప్పేసి ఇప్పిస్తానని కేశవరెడ్డి, అగ్రిగోల్డ్ బాధితులనుద్దేశించి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన పట్టణంలోని సాయిబాబానగర్‌లో ప్రచారం నిర్వహించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం రాగానే కేశవరెడ్డి, అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని చెప్పారు. తనపై ప్రజలకున్న నమ్మకమే తన ఆస్తిగా పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేయడంలో తన తండ్రి వైఎస్ ఫొటోలాగానే తన ఫొటో కూడా ఉంచుకునే విధంగా పాలన అందిస్తానన్నారు. నంద్యాల ఉప ఎన్నిక నీతి, నిజాయితీ మధ్య జరుగుతున్న పోరాటమన్నారు. చంద్రబాబు మూడున్నర ఏళ్లలో చేసిన మోసాలు, అవినీతి, అక్రమాలు అన్నీఇన్నీ కావని చెప్పారు. ప్రజల ఆశీస్సులతో తాను అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికీ మూడు సెంట్ల స్థలాన్ని ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇస్తామన్నారు. వైఎస్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రేషన్ షాపుకు వెళ్తే 9 రకాల వస్తువులు ఇచ్చేవారని, ఇప్పుడు బియ్యం తప్ప ఏమీ ఇవ్వడం లేదని తెలిపారు. బెల్టు షాపులను రద్దు చేస్తామని చెప్పిన చంద్రబాబు.. ఇంత వరకు చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఫోన్ మెసేజ్ చేస్తే చాలు మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నారని ఆరోపించారు. డ్వాక్రా మహిళలకు రూ.14 వేల కోట్లు రుణ మాఫీ చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదన్నారు.

గెలుపు కోసం హత్యా రాజకీయాలు: రోజా

ఉప ఎన్నికలో గెలుపు కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం నుంచి కుట్రలు, హత్యా రాజకీయాలు మొదలుపెడతారని వైసీపీ ఎమ్మెల్యే రోజా ఆరోపించారు. ఆమె శుక్రవారమిక్కడ వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన ఘనత చంద్రబాబుకు ఉందన్నారు. చీకట్లో నాటి ఆర్థిక మంత్రి పి.చిదంబరం కాళ్లు పట్టుకున్నది ఆయన కాదా అని ప్రశ్నించారు. రాయలసీమ ద్రోహిగా ఆయన చరిత్రలో నిలిచిపోతారన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి!

- నంద్యాల ఓటర్లకు డీజీపీ పిలుపు
- కేంద్ర బలగాల మోహరింపు



కర్నూలు, ఆగస్టు 18: నంద్యాల ఉప ఎన్నికలో ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని డీజీపీ సాంబశివరావు పిలుపునిచ్చారు. ఓటర్లకు ఎక్కడా ఇబ్బంది లేకుండా పోలీసులు అన్ని విధాలా సాయం చేస్తారని హామీ ఇచ్చారు. కేంద్ర బలగాలను కూడా రప్పించామని, రెండు కంపెనీల బలగాలు ఇప్పటికే వచ్చాయని, మరో 4 కంపెనీల బలగాలు త్వరలోనే వస్తాయని చెప్పారు. శుక్రవారం కర్నూలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐజీ ఇక్బాల్, డీఐజీ శ్రీనివాస్, ఎస్పీ గోపినాథ్ జెట్టిలతో ఉప ఎన్నికపై సమీక్షించారు.

కంటైనర్‌పై కలకలం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఎన్నికల అధికారులు, డీఎస్పీలు గోపాలకృష్ణ, వినోద్‌కుమార్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. తక్షణం కంటైనర్‌ను తెరవాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. అందులో ముఖ్యమంత్రికి ఆహారం తయారుచేసే సామగ్రి, ఆహార పదార్థాలు మాత్రమే ఉన్నాయని డ్రైవర్ చెప్పినా పట్టు వీడలేదు. అధికారులు అందుకు అంగీకరించి... రిటర్నింగ్ ఆఫీసర్ సమక్షంలోనే తెరుద్దామంటూ వాహనాన్ని ఆర్డీవో కార్యాలయానికి తరలించారు. వైసీపీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతోపాటు ఆ పార్టీ నాయకులు, పెద్దఎత్తున మీడియా ప్రతినిధులు అక్కడికి చేరుకున్నారు. అందరి సమక్షంలో స్థానిక పోలీసులు కంటైనర్ తాళం పగలగొట్టారు. అందులో వంట సామగ్రి, డ్రైఫ్రూట్స్, ఆహార పదార్థాలు... డీప్ ఫ్రీజర్‌లో పండ్లు, కూరగాయల వంటివి మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. 'మీరు చెప్పినట్లుగా డబ్బులేమీ లేవు' అని చెప్పినా వైసీపీ నేతలు సంతృప్తి చెందలేదు. మేం కూడా లోపలికి వెళ్లి చూస్తాం అని పట్టుపట్టారు. చివరికి... డబ్బులు లేవని నిర్ధారించుకున్న తర్వాతే వారు వెనుదిరిగారు. 'అరెరే, తప్పులో కాలేశామే' అనుకుంటూనే... పోలీసులపై ఆరోపణలు చేశారు. కంటైనర్‌తోపాటు మహారాష్ట్ర రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఓ బస్సు, ప్రైవేటు వ్యక్తులు ఉన్న స్కార్పియోను ఆపిన పోలీసులు... వాటిని వదిలేశారని తెలిపారు. దీనిని డీఎస్పీ గోపాలకృష్ణ ఖండించారు. తాము కంటైనర్‌ను మాత్రమే నిలిపామని చెప్పారు.


కంటైనర్ వద్ద మంత్రులు శిద్దా, సోమిరెడ్డి, కాల్వ

టీడీపీ నాయకుల ఆందోళన

వైసీపీ నేతలు సీఎం భద్రతకు ముప్పు కలిగించేలా వ్యవహరించారంటూ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, ఆదినారాయణ రెడ్డి, శిద్దా రాఘవరావు, ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూఖ్, నాయకులు సజ్జల శ్రీధర్ రెడ్డి తదితరులు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. జగన్ డౌన్ డౌన్.. అని నినదించారు. ఎన్నికల సంఘం జగన్‌పై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. పోలీసులు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. "నంద్యాలలో శుక్రవారం ఉదయం కడప, అనంతపురం, ప్రకాశం, చిత్తూరు జిల్లాకు చెందిన వైసీపీ కార్యకర్తలు డబ్బులు పంపిణీ చేస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. వారి నుంచి పోలీసులు రూ.12.81 లక్షలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. నంద్యాల ప్రాంతమంతా ఇది దుమారం రేపింది. దీని నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం చంద్రబాబు పర్యటనలో భాగంగా ఆయనకు ఆహారం అందించేందుకు వస్తున్న కంటైనర్‌లో డబ్బులు వస్తున్నాయని వైసీపీ నాయకులు హైడ్రామాకు తెరతీసి బోల్తా పడ్డారు" అని టీడీపీ నేతలు ఆరోపించారు.

సీఎం భద్రతతో ఆటలా?

దేశంలోనే అత్యంత భద్రత ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. జడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న ఆయన భద్రతను నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ (ఎన్ఎస్‌జీ) చూసుకుంటుంది. ఇక... సీఎం పర్యటనల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ (ఐఎస్‌డబ్ల్యూ) స్వయంగా పర్యవేక్షిస్తుంది. సీఎం కోసం ఉపయోగించే ప్యాంట్రీ కార్ నిర్వహణ బాధ్యత కూడా ఈ విభాగానిదే. సీఎం జిల్లాల పర్యటనలో ఉన్నప్పుడు... ఒకరోజుకంటే ఎక్కువగా ఇతర చోట్ల బస చేయాల్సి వస్తే ఆయనకు అవసరమయ్యే ఆహార పదార్థాలను, ఇతర సామగ్రిని ఇందులో తరలిస్తారు. జడ్ ప్లస్ ఉన్న నాయకుడు కావడంతో... ప్యాంట్రీ కారు కదలికలను కూడా రహస్యంగా ఉంచుతారు. బయలుదేరేటప్పుడు ఐఎస్‌డబ్ల్యూ సిబ్బంది ఈ వాహనం తలుపులకు తాళం వేస్తారు. గమ్య స్థానం చేరిన తర్వాతే ఈ తాళాన్ని తీయాల్సి ఉంది. అంతేకాదు... ఈ వాహనంపై 'పోలీస్ - ప్రభుత్వ వాహనం' అని రాసి ఉంటుంది. 'సెక్యూరిటీ కవర్' ఉన్న నేత భద్రత దృష్ట్యా ఇన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటారు. కానీ... తనిఖీల సందర్భంగా ఈ తాళాన్ని స్థానిక అధికారులు పగలగొట్టారు. లోపలికి వెళ్లి అన్నీ తనిఖీలు చేశారు. నిజానికి... ఈ వాహనం కదలికలు కూడా రహస్యమే! అలాంటిది... సరిగ్గా దానిని గుర్తించి, అందులో డబ్బు తరలిస్తున్నట్లు ఫిర్యాదు చేయడం ఎలా సాధ్యపడింది? ఈ సమాచారం ఎలా లీక్ అయ్యింది? అనే విషయాన్ని ఐఎస్ డబ్ల్యూ సీరియస్‌గా తీసుకుంది. శనివారం డీజీపీకి ఫిర్యాదు చేయాలని నిర్ణయించింది.

నంద్యాలలో ఓటుకు నోటు!

- డబ్బు పంపిణీచేసేవారిపై దాడులు
- 47 మంది వైసీపీ కార్యకర్తల అరెస్టు
- ఐదుగురు టీడీపీ కార్యకర్తలూ..

కర్నూలు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): నంద్యాల ఉప ఎన్నికలో ఓటుకు నోట్ల పంపిణీపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే భారీగా డబ్బు పంపిణీ చేస్తున్నట్లు పక్కా సమాచారం అందడంతో డీఎస్పీ గోపాలకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు నంద్యాల పట్టణంలోని నడిగడ్డ, దళితవాడ, రెవెన్యూ క్వార్టర్స్, నూనెలపల్లె, తాలుకా స్టేషన్ పరిధిలోని నందమూరినగర్, అయ్యలూరు, చాపిరేవుల గ్రామాల్లో దాడులు చేశారు. రూ.12.81 లక్షల నగదు స్వాధీనం చేసుకుని 52 మందిని అరెస్టు చేశారు. వీరిలో 47 మంది వైసీపీ కార్యకర్తలే కావడం గమనార్హం. మిగతా ఐదుగురు టీడీపీ కార్యకర్తలు. వైసీపీ నాయకులు కడప, అనంతపురం, గుంటూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాల నుంచి కార్యకర్తలను రప్పించి డబ్బులు పంపిణీ చేయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఎక్కడ డబ్బులు పంపిణీ చేసినా ప్రత్యేక నిఘా ఉంచి అరికడతామని, కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ గోపాలకృష్ణ తెలిపారు.

నంద్యాలలో గెలుపు ఖాయం

- కాకినాడలోనూ ఏకపక్షమే కావాలి: సీఎం

అమరావతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): 'నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపు ఇప్పటికే ఖాయమైంది. కాకినాడ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా ఫలితాలు ఏకపక్షం కావాలి. అన్ని వార్డుల్లో పార్టీ గెలవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తన పార్టీ శ్రేణులకు పిలుపిచ్చారు. శుక్రవారం తిరుపతి వెళ్లిన ఆయన.. రాత్రి బాగా పొద్దుపోయాక అక్కడి నుంచే తూర్పు గోదావరి పార్టీ నేతలు, కాకినాడ కార్పొరేషన్‌లో అభ్యర్థులతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఎన్నికల విషయంలో అలసత్వం కూడదని హితవు పలికారు. కాకినాడలో టీడీపీ, మిత్రపక్షం బీజేపీ అభ్యర్థులంతా గెలిచేలా ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పని చేయాలని సూచించారు. కాకినాడను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తున్నామని గుర్తుచేశారు.

ఏడాది చివరికి 50 కాల్‌హెల్త్ సెంటర్లు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): వచ్చే మార్చి చివరి నాటికి దేశంలోని వివిధ పాఠశాలలు, కార్పొరేట్ కార్యాలయాల్లో 50 కాల్‌హెల్త్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నది లక్ష్యమని కంపెనీ సిఇఒ హరి తాళ్లపల్లి తెలిపారు. హైదరాబాద్ లోని ఫినిక్స్ సెజ్‌లో కాల్‌హెల్త్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా మాట్లాడుతూ వివిధ కార్యాలయాల్లో పని చేసే సిబ్బంది నిరంతర వత్తిడికి లోనవుతూ ఉంటారని, వారికి సరైన సమయంలో సరైన ఆరోగ్య సూత్రాలు పాటించేలా చైతన్యవంతులను చేయడం ఈ సెంటర్ ఏర్పాటు లక్ష్యమని ఆయన అన్నారు. కాల్‌హెల్త్ సంస్థ ఆరోగ్య పరీక్షల నుంచి నిపుణుల వైద్య సేవల వరకు 16 రకాల ఆరోగ్య సేవలందిస్తున్న దని ఆయన చెప్పారు. ప్రస్తుతం తాము 10 సెంటర్ల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, వీటిలో హైదరాబాద్, ఢిల్లీ హబ్‌లుగా పని చేస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం తాము 3.5 కోట్ల డాలర్లు సమీకరించామని, భవిష్యత్ విస్తరణకోసం అంతే మొత్తంలో అదనపు నిధులు సమీకరించుకునే అవకాశం ఉన్నదని ఆయన చెప్పారు.

మరో 6 సెజ్‌లు


హైదరాబాద్‌లో మరో ఆరు సెజ్‌లు ఏర్పాటు చేయనున్నామని ఫినిక్స్ గ్రూప్ చైర్మన్ సురేష్ చుక్కపల్లి చెప్పారు. ప్రస్తుత సెజ్‌లో 22 వేల మంది పని చేస్తున్నారని ఆరు సెజ్‌లు పూర్తయ్యే నాటికి 1.2 లక్షల నుంచి 1.5 లక్షల మంది ఉద్యోగులు పని చేసే వసతులు నిర్మించగలుగుతామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో ఉపాధి రంగానికి ఢోకా లేదని, నగరంపై తాము బుల్లిష్‌గా ఉన్నామని ఆయన చెప్పారు.



ఫినిక్స్ సెజ్‌లో కాల్‌హెల్త్ సెంటర్‌ను ప్రారంభించిన నాగార్జున, అమలతో హరి తాళ్లపల్లి

ఔషధ ధరల కట్టడికి కొత్త విధానం

• **ముసాయిదాను చర్చకు పెట్టిన ప్రభుత్వం**



న్యూఢిల్లీ : ఔషధ ధరల కట్టడి ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం రూపొందిస్తున్న ఫార్మా పాలసీ - 2017 ముసాయిదా సిద్ధమైంది. ఔషధ ఉత్పత్తుల రంగంలో వ్యయాలను తగ్గించి, సమానస్థాయి పోటీకి వెసులుబాటు కల్పించేందుకు వ్యాపార మార్జిన్లను నియంత్రించాలని ప్రభుత్వం కొత్త పాలసీలో ప్రతిపాదించింది. డాక్టర్లను ప్రలోభపెట్టి ఔషధాలను మార్కెట్ చేసుకునే అనైతిక విధానాలను అంతం చేయాలని కూడా కొత్త విధానం ప్రతిపాదించింది. పలు ఔషధ సంస్థలు తమ బ్రాండ్ ఔషధాలనే సిఫారసు చేసేందుకు వీలుగా, ఖరీదైన బహుమతులతో డాక్టర్లను లోబరుచుకునేందుకు ప్రయత్నిస్తుంటాయి. పెద్ద కంపెనీలైతే, విదేశాల్లో జరిగే సదస్సులకు హాజరయ్యే డాక్టర్లకు పూర్తి ఖర్చులు భరిస్తుంటాయి. ఈ పద్ధతులే వారి వ్యయాన్ని పెంచి వినియోగదారుల నెత్తిన అదనపు భారాన్ని వేస్తున్నాయి. కొత్త విధానంలోని ప్రతిపాదనలతో విడుదల చేసిన ముసాయిదాపై ఔషధ సంస్థలు, వ్యాపారవర్గాలు, వినియోగదారుల నుంచి అభిప్రాయాలను ప్రభుత్వం స్వీకరించనుంది. అత్యవసర ఔషధాలను సామాన్య ప్రజల అందుబాటులో ఉంచడం, ఫార్మా రంగానికి దీర్ఘకాలిక విధానసుస్థిరత కల్పించడం కొత్త పాలసీ లక్ష్యాలుగా ప్రభుత్వం తెలిపింది. అసంబద్ధమైన వ్యాపారమార్జిన్లను నియంత్రించడం అవసరమని పేర్కొంది. డాక్టర్లపై వెచ్చించే మొత్తాలతోపాటు స్టాకిస్టులు, డిస్ట్రిబ్యూటర్స్, రిటైలర్స్ ప్రకటించే బోనస్ ఆఫర్లు కూడా పరిశ్రమను, వినియోగదారుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయని ముసాయిదాల పేర్కొన్నారు.

ఫార్మా బిజినెస్‌తో సంబంధం ఉన్న అన్ని వర్గాల అభిప్రాయాలను తీసుకున్న తర్వాత, పోటీ స్ఫూర్తికి అనుగుణంగా ఒకరికి లాభం, మరొకరికి నష్టం లేనివిధంగా, వ్యాపార మార్జిన్లు ఎలా ఉండాలనే అంశంపై నిర్ణయం తీసుకోనున్నట్టు ముసాయిదా పేర్కొంది. వ్యాపార మార్జిన్ల సంస్కరణ పరిధిలోకి ఉత్పత్తిదారులు, డిస్ట్రిబ్యూటర్లు లేదా రిటైలర్ల నుంచి ఔషధ సప్లయ్‌లు పొందే ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలను కూడా చేరుస్తారు. మార్కెటింగ్ వ్యూహాల్లో నైతికంగా ఉండాలనే నిబంధనలు ఇప్పుడు కూడా ఉన్నా, ఆచరణను కంపెనీల స్వేచ్ఛకు వదిలేశారు. కొత్త పాలసీ ప్రకారం, దీనిపై కట్టడి ఉంటుంది. పర్యవేక్షణకు ప్రత్యేక వ్యవస్థ కూడా ఏర్పాటవుతుంది. ప్రస్తుతం జాతీయ అత్యవసర ఔషధాల జాబితాలోని ఔషధాల గరిష్ఠ ధరలను ప్రభుత్వం నిర్ణయిస్తుంది. దీనికి అనుగుణంగా విక్రయ ధరలను జాతీయ ఫార్మా ధరల నిర్ణయ సంస్థ (ఎన్‌పిపిఎ) ప్రకటిస్తుంది.



శుక్రవారం హైదరాబాద్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్‌ను హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఎ) ప్రెసిడెంట్ కె హరిశ్చంద్రప్రసాద్, కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎ చేపడుతున్న కార్యకలాపాలను గవర్నర్‌కు హరిశ్చంద్ర ప్రసాద్ వివరించారు.

రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఎఎంసి పబ్లిక్ ఇష్యూ

న్యూఢిల్లీ : రిలయన్స్ గ్రూప్ అసెట్ మేనేజ్‌మెంట్ అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ నిప్పాన్ లైఫ్ ఎఎంసి (ఆర్ఎన్ఎఎం) తొలి పబ్లిక్ ఇష్యూకు రానుంది. ఇందుకు సంబంధించిన ముసాయిదా పత్రాలను క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబికి సమర్పించింది. కంపెనీ విలువను 18,000 కోట్ల రూపాయలుగా లెక్కకట్టినట్టు మర్చంట్ బ్యాంకర్లు చెబుతున్నారు. ఇష్యూలో భాగంగా 2,44,80,000 ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనున్నారు. రిలయన్స్ క్యాపిటల్ 1,12,30,200 షేర్లను, 2,54,89,800 షేర్లను నిప్పాన్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయిస్తాయి.

28,29 తేదీల్లో నరెడ్కో జాతీయ సదస్సు

• **అందరికీ అందుబాటులో గృహాలపై దృష్టి**



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): జిఎస్‌టి, రెరా అమలు తర్వాత రియల్ ఎస్టేట్ రంగంలో వచ్చిన మార్పులపై చర్చించేందుకు నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (నరెడ్కో) ఈ నెల 28, 29 తేదీల్లో 14వ జాతీయ కన్వెన్షన్‌ను నిర్వహిస్తోంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో అందరికీ అందుబాటు ధరల్లో గృహాలకు సంబంధించి ప్రణాళికలపై ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు నరెడ్కో సౌత్ వైస్ ప్రెసిడెంట్ చలపతి రావు, తెలంగాణ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రవీందర్ రావు, నరెడ్కో ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్ హరిబాబు చెప్పారు. శుక్రవారం నాడిక్కడ సదస్సు వివరాలను వెల్లడించిన సందర్భంగా మాట్లాడుతూ.. ఇండియన్ రియల్ ఎస్టేట్-అన్‌ఫోల్డింగ్ ది న్యూ ఎరా ఆఫ్ గ్రోత్ అనే అంశంపై ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగంలోని అవకాశాలను అందుకోవటంతో పాటు 2025 నాటికి ఈ రంగానికి ఒక రూపు కల్పించటంపై ప్రధానంగా దృష్టిని సారించనుందని తెలిపారు. రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్ చట్టం (రెరా)-2016ను ఇప్పటికే వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఆమోదించాయని, అందుకు తగ్గట్టుగా ఈ రంగం మారనుందని చెప్పారు. తొలుత కొన్ని అవాంతరాలు ఎదురైనా రానున్నకాలంలో అన్నీ సర్దుకుంటాయని పేర్కొన్నారు. జిఎస్‌టితో తొలుత కొంత స్తబ్దత నెలకొన్నప్పటికీ ప్రస్తుతం యథాతథ స్థితికి చేరుకున్నాయన్నారు.

భెల్‌కు రామగుండం ఆర్డర్

హైదరాబాద్ : రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) నుంచి బిహెచ్ఇఎల్ (భెల్) రామచంద్రాపురం యూనిట్ 233 కోట్ల ఆర్డర్‌ను చేజిక్కించుకుంది. ఈ మేరకు ఆర్ఎఫ్‌సిఎల్ సిఇఒ వివేక్ మల్హోత్రా, భెల్ డైరెక్టర్ అమితాబ్ మాథూర్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసుకున్నారు. ప్రైవేట్ సంస్థల నుంచి గట్టిపోటీ ఎదురైనప్పటికీ భెల్ ఈ కాంట్రాక్టు దక్కించుకోవటం విశేషం.

పబ్లిక్ ఇష్యూకు అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్

ఈ నెల 22న ఇష్యూ ప్రారంభం, 24న ముగింపు.. రూ.152 కోట్ల సమీకరణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న ఆక్వాకల్చర్ కంపెనీ అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్.. తొలి పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. ఈ ఇష్యూ ఈ నెల 22న ప్రారంభమై 24వ తేదీన ముగుస్తుంది. ఒక్కో షేరు కనిష్ఠ ధరను 171 రూపాయలు, గరిష్ఠ ధరను 175 రూపాయలుగా నిర్ణయించారు. ఈ ధరల వద్ద కనిష్ఠంగా 148.77 కోట్ల రూపాయలు, గరిష్ఠంగా 152.25 కోట్ల రూపాయలు సమీకరించడానికి అవకాశం ఉంటుంది. ఇష్యూలో భాగంగా 10 రూపాయల ముఖ విలువతో 87 లక్షల వరకు ఈక్విటీ షేర్లను జారీ చేయనున్నారు. ఇందులో 72.50 లక్షల తాజా ఈక్విటీ షేర్లు ఉండగా.. ప్రమోటర్, ప్రమోటర్ గ్రూప్ సభ్యులు 14.50 లక్షల షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద విక్రయించనున్నారు. ఇష్యూ తర్వాత కంపెనీలో ప్రమోటర్ల వాటా 72 శాతానికి చేరనుంది. ఇష్యూ తర్వాత బిఎస్ఇ, ఎన్ఎస్ఇలో షేర్లను నమోదు చేయనున్నారు. పబ్లిక్ ఇష్యూ సందర్భంగా శుక్రవారంనాడిక్కడ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కరుటూరి సత్యనారాయణ మూర్తి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కరుటూరి సుబ్రమణ్య చౌదరి విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఆ వివరాలు...



సమావేశంలో మాట్లాడుతున్న కంపెనీ ఇడి సుబ్రమణ్య చౌదరి. చిత్రంలో కంపెనీ చైర్మన్ కె సత్యనారాయణ మూర్తి

కొత్తగా మరో ప్రాసెసింగ్ యూనిట్

పబ్లిక్ ఇష్యూలో భాగంగా తాజాగా జారీ చేసే షేర్లతో వచ్చే సొమ్మును తూర్పు గోదావరి జిల్లాలో కొత్తగా రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కంపెనీ ప్రతిపాదించింది. దీని వార్షిక సామర్థ్యం 20 వేల మెట్రిక్ టన్నులు ఉంటుంది. ఇందులో 15 వేల మెట్రిక్ టన్నులను ఫ్రోజెన్ రొయ్యల కోసం, 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని వాల్యూ యాడెడ్ ఉత్పత్తుల కోసం వినియోగించనున్నారు. ఈ ప్లాంట్‌కు అవసరమైన స్థలాన్ని కంపెనీ కొనుగోలు చేసింది. 90 కోట్ల రూపాయలతో దీన్ని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం కంపెనీకి కాకినాడలో వార్షికంగా 9,240 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ప్రాసెసింగ్ యూనిట్ ఉంది. బాపట్లలో వార్షికంగా 6,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన లీజ్డ్ ప్రీప్రాసెసింగ్, ప్రాసెసింగ్ యూనిట్ ఉంది.

లాభాల్లో మెరుగైన వృద్ధి

2013 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రాబడి 255.48 కోట్ల రూపాయలుండగా.. 2017 ఆర్థిక సంవత్సరంలో 709.8 కోట్ల రూపాయలకు (సగటు వృద్ధి 29.10 శాతం) పెరిగింది. ఇదే కాలంలో కంపెనీ లాభం 9.41 కోట్ల రూపాయల నుంచి రూ.24.4 కోట్లకు పెరిగింది.

ఎగుమతుల్లో అమెరికా వాటాయే 82 శాతం

కంపెనీ సొంతంగా రొయ్యలను ఉత్పత్తి చేయడం తోపాటు వాటిని ప్రాసెస్ చేసి అమెరికా, యుకె, పలు యూరోపియన్ దేశాలకు ఎగుమతి చేస్తోంది. కంపెనీ అమ్మకాల్లో అమెరికా వాటాయే 82 శాతంగా ఉంది. యుకె, యూరోపియన్ దేశాల వాటా 17.8 శాతంగా ఉంది. ఇయు మార్కెట్లలో మరింతగా విస్తరించడం తోపాటు పశ్చిమాసియా, ఆఫ్రికా, రష్యా దేశాలకు ఎగుమతులను విస్తరించాలని కంపెనీ భావిస్తోంది.

టెల్కోలకు చుక్కలే..

కాల్‌డ్రాప్స్‌కు రూ.10 లక్షల వరకు జరిమానా

న్యూఢిల్లీ: కాల్ డ్రాప్స్‌తో మొబైల్ కస్టమర్లను ముప్పుతిప్పలు పెడుతున్న టెలికాం కంపెనీలకు పట్టపగలే చుక్కలు కనిపించనున్నాయి. కాల్ డ్రాప్స్ జరిగితే గరిష్ఠంగా కంపెనీలకు 10 లక్షల రూపాయల వరకు జరిమానా పడనుంది. టెలికాం సర్కిల్ కాకుండా మొబైల్ టవర్ ఉన్న స్థాయిలోనే కాల్ డ్రాప్స్‌ను పరిగణనలోకి తీసుకోనున్నట్టు టెలికాం రంగ నియంత్రణ సంస్థ ట్రాయ్ వెల్లడించింది. ఈ మేరకు నాణ్యత సర్వీసులకు సంబంధించిన సరికొత్త నిబంధనలను శుక్రవారంనాడు జారీ చేసింది. ఈ నిబంధనలు వచ్చే అక్టోబర్ ఒకటో తేదీ నుంచి అమల్లోకిరానున్నాయి.

"మేము 1-5 లక్షల రూపాయల జరిమానాను ప్రతిపాదించాం. నెట్‌వర్క్ పనితీరును బట్టి ఈ జరిమానా ఉంటుంది" అని ట్రాయ్ చైర్మన్ ఆర్ఎస్ శర్మ శుక్రవారంనాడిక్కడ విలేకరులతో అన్నారు.

వరుస త్రైమాసికాల్లో కాల్ డ్రాప్ బెంచ్‌మార్క్‌ను చేరుకోవడంలో టెలికాం కంపెనీలు విఫలమైతే జరిమానాను 1.5 రెట్లు పెంచుతామని, మూడో వరుస త్రైమాసికంలో ఇది రెండింతలు అవుతుందని ట్రాయ్ సెక్రటరీ ఇన్‌చార్జ్ ఎస్‌కె గుప్తా పేర్కొన్నారు. గరిష్ఠంగా జరిమానా 10 లక్షల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	30,080	30,100	29,950	29,285	--
క్రితం ముగింపు	30,120	30,100	29,850	29,110	--
22 క్యారెట్లు	29,480	27,900	27,790	29,135	27,950
క్రితం ముగింపు	29,520	28,000	27,730	28,960	27,760
వెండి (కిలో)	40,000	40,300	40,000	39,300	--
క్రితం ముగింపు	40,250	40,500	40,300	39,000	--

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.15 — నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	355.00	వరంగల్	357.00
విజయవాడ	359.00	చెన్నై	397.00
గోదావరి	359.00	నమక్కల్	384.00
బెంగళూరు	380.00	చిత్తూరు	390.00
విశాఖపట్నం	362.00	ముంబై	400.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	82.00	గోదావరి	84.00
కరీంనగర్	83.00	విజయవాడ	84.00
వరంగల్	82.00	గుంటూరు	84.00
మహబూబ్‌నగర్	82.00	ఒంగోలు	86.00
కర్నూలు	82.00	చిత్తూరు	86.00
విశాఖపట్నం	75.00	నెల్లూరు	86.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.38	67.69
పౌండ్	75.21	87.27
యూరో	68.49	79.43
ఆస్ట్రేలియా డాలర్	46.10	53.33
బహ్రెయిన్ దినార్	158.19	181.18
కువైట్ దినార్	175.72	218.82
ఒమని రియాల్	154.79	177.13
సౌదీ రియాల్	15.52	18.40
సింగపూర్ డాలర్	42.77	50.65
యుఎఇ దిరమ్	15.89	18.57


ఎన్ఎస్ఇ-500 షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా.. NSE

AARTIDRUGS 509.5(504.8)23388
AARTIIND 862.7(858.15)14991
ABAN 177.1(185.3)1969541
ABB 1372.5(1365.6)47472
ABFRL 170.9(170.25)202471
ABGSHIP 12.05(12.1)4383
ACC 1794.3(1780.1)274644
ADANIENT 112.25(113.4)3078656
ADANIPORTS 386.2(389.3)2554849
ADANIPOWER 28.8(28.7)8035722
ADANITRANS 110.3(111.45)246279
AEGISCHEM 188.1(189.2)48571
AHLUCONT 277.2(278.75)3935
AIAENG 1414.9(1400.3)33738
AJANTPHARM 1205.6(1215.45)146362
AKZOINDIA 1767.1(1785.55)4780
ALBK 66.15(67.25)3897970
ALLCARGO 165.2(164.5)166283
ALOKTEXT 3.25(3.15)6757881
AMARAJABAT 796.55(806)207648
AMBUJACEM 274.95(270.9)2173179
AMTEKAUTO 26(26.85)660428
ANANTRAJ 54.9(55.75)649880
ANDHRABANK 50.9(51.25)1960704
APARINDS 765.6(771.75)20305
APLLTD 517.95(515.55)120086
APOLLOHOSP 1068.25(1101.45)1455258
APOLLOTYRE 270.15(269.25)2175670
ARVIND 370(370.6)1155509
ASHIANA 170.9(175.05)20811
ASHOKA 189.95(190)93309
ASHOKLEY 103.65(105.3)6181540
ASIANPAINT 1140(1134.95)357491
ASTRAL 660.3(662.15)12814
ASTRAZEN 910.35(928.25)13170
ATUL 2070.65(2099.6)33022
AUROPHARMA 704.75(703.5)1514532
AVANTIFEED 1920.75(1906.1)196467
AXISBANK 490.4(497.15)4166976
BAJAJ-AUTO 2811.35(2825.85)128913
BAJAJCORP 397.35(405.35)10036
BAJAJELEC 329.6(328.9)77872
BAJAJFINSV 5309.5(5304.45)151327
BAJAJHIND 14.8(15.15)2918167
BAJAJHLDNG 2636.35(2583.85)19137
BALKRISIND 1488.8(1524.05)96735
BALLARPUR 14.2(14.4)668871
BALMLAWRIE 238.45(244.95)85298
BALRAMCHIN 166.95(165.7)1125770
BANKBARODA 147.2(148.25)13628146
BANKINDIA 143.35(145.75)4729302
BASF 1458(1443.45)7473
BATAINDIA 679.65(676)1148229
BBTC 895.75(906.6)39020
BEML 1884.65(1858.85)3505128
BERGEPAINT 240.55(242.1)514291
BFUTILITIE 331.65(339.5)108126
BGRENERGY 131.35(133.7)51905
BHARATFIN 876.6(847.7)3001510
BHARATFORG 1169.95(1185.85)399176
BHARTIARTL 421(416.35)2759975
BHEL 129.9(129.25)3900490
BHUSANSTL 68.4(71.15)629639
BIOCON 328.95(328.4)2231028
BIRLACORPN 944.4(955.15)24355
BLISSGVS 166.55(166.7)105111
BLUEDART 4070.5(4000.25)1659
BLUESTARCO 712.75(739.15)139702
BOMDYEING 77.85(78.8)1530307
BOSCHLTD 22034(22037.95)8709
BPCL 503.3(493.7)5973154
BRFL 139.75(131.35)237305
BRIGADE 263.9(264.05)14459
BRITANNIA 4251.45(4250.5)80306
CADILAHC 473.4(481.6)953394
CANBK 332.7(335.1)1622068
CANFINHOME 2898.1(2959.6)51603
CAPF 729.95(731.85)218006
CARERATING 1575(1590.35)13637
CASTEXTECH 6.1(6.25)222739
CASTROLIND 387.65(383)610925
CCL 276.7(280.1)39668
CEATLTD 1704.2(1731.3)458031
CENTRALBK 74.45(72.05)1619285
CENTURYPLY 248.9(250.9)454988
CENTURYTEX 1189.85(1205.8)707310
CERA 2831.4(2803)15335
CESC 940.9(954)376211
CHAMBLFERT 140.3(141.25)714529
CHENNPETRO 398.75(392.6)2080069
CHOLAFIN 1157.4(1155.4)68496
CIPLA 565.3(573.2)1680225
CLNINDIA 584.9(587.85)8395
COALINDIA 243.35(246.95)3442524
COLPAL 1074.2(1059.65)1041386
CONCOR 1254.15(1241.75)489938
COROMANDEL 442.8(445.1)114554
CORPBANK 45.55(46.4)133815
COX&KINGS 273.4(267.25)394105
CRISIL 1829.75(1823.15)7760
CUB 154.1(159.8)1317818
CUMMINSIND 899(901.5)138896
CYIENT 510(507.05)16013
DABUR 310.05(307.95)585195
DALMIABHA 2606.65(2618.6)52042
DBCORP 376.5(371.9)15190
DBREALTY 36.7(37.35)327945
DCBBANK 183.1(184.35)1220780
DCMSHRIRAM 388.75(381.3)103837
DEEPAKFERT 388.05(372.4)1070159
DELTACORP 169.9(170.4)1351707
DEN 83.45(82.9)50598
DENABANK 31.45(31.35)400156
DHANUKA 733.6(744.7)17449
DHFL 450.35(448.45)2096498
DISHTV 78.15(74)14185432
DIVISLAB 635.2(645.7)325046
DLF 183.45(185.2)10993991
DREDGECORP 609.95(605.85)155358
DRREDDY 1982(2011.25)349297
DYNAMATECH 2111.8(2151.65)3977
ECLERX 1275.15(1278.6)4794
EDELWEISS 252.25(254.9)2503056
EICHERMOT 31511.45(30928)39089
EIDPARRY 324.85(336.65)152494
EIHOTEL 135.2(131.6)103864
ELECTCAST 29.15(28.85)415676
ELGIEQUIP 216.5(220)7085
EMAMILTD 1101.65(1090.7)37265
ENGINERSIN 153.1(151.85)2013877
EROSMEDIA 191.35(195)472504
ESCORTS 626.8(629.35)1046962
ESSDEE 33.8(34.25)34211
ESSELPACK 259.8(264.45)578369
EVEREADY 304.65(301)30737
EXIDEIND 208.95(213.3)2071209
FCONSUMER 42.45(42.75)3265627
FDC 173.15(171)37498
FEDERALBNK 108.55(110.05)4152170
FINCABLES 524.9(530.05)35973
FINPIPE 590(599)49685
FLFL 358.95(345.4)624884
FORTIS 145.15(151.45)4571826
FSL 34.1(34.5)972830
GAIL 381.25(376.2)2516673
GATI 109.9(112.45)302221
GDL 243.7(245.65)32580
GEPIL 662(665.4)10074
GESHIP 385.85(389.85)44263
GET&D 380.05(373.6)121439
GILLETTE 5345.3(5346.5)8870
GLAXO 2395.8(2392.55)6629
GLENMARK 610.9(619.4)680436
GLOBOFFS 35.75(37.45)79272
GMDCLTD 138.2(141.15)424688
GMRINFRA 18.25(18.55)50471064
GODFRYPHLP 1086.65(1076.85)663725
GODREJCP 918.4(919.6)302275
GODREJIND 598(605.25)190964
GODREJPROP 510.7(510.5)95640
GPPL 138.4(137.95)152666
GRANULES 126.95(126.8)1387856
GREAVESCOT 144.35(150.1)366399
GREENPLY 274(278)564346
GRINDWELL 394.65(392)6900
GRUH 483.55(483.1)303237
GSFC 137.95(137)5242065
GSKCONS 5357(5296)2809
GSPL 184.35(183.3)794379
GUJFLUORO 747.55(746.7)60339
GUJGASLTD 770(772.35)62702
GULFOILLUB 814.45(816.35)15695
GVKPIL 13.5(13.25)24368139
HATHWAY 32.3(32.2)43486
HAVELLS 478.25(472.85)1315769
HCC 34.95(35.9)4772034
HCL-INSYS 43.7(45)742941
HCLTECH 876.25(871.4)1064955
HDFC 1735.05(1759.25)1897962
HDFCBANK 1752.15(1765.4)926866
HDIL 59.7(61.4)19459061
HEIDELBERG 121(121.75)78342
HEROMOTOCO 3986.7(3997.85)209351
HEXAWARE 273.75(278.25)1650198
HFCL 16.45(16.55)6187054
HIMATSEIDE 327.15(335.45)83723
HINDALCO 230.05(230.3)10750779
HINDCOPPER 62.4(62.95)450381
HINDPETRO 442.4(433.95)6130479
HINDUNILVR 1202.2(1177.3)1407292
HINDZINC 294.5(294.8)2513455
HMT 33(31.75)6346
HMVL 269.35(269.85)14638
HONAUT 12975.6(12921.65)128
HOTELEELA 20.75(21.15)163139
HSIL 353(350.65)38131
HTMEDIA 87.05(86.9)91285
IBREALEST 229.55(237)8106242
IBULHSGFIN 1202.4(1200.45)887796
ICICIBANK 293.15(293.15)6700778
ICRA 3871.2(3925.6)1731
IDBI 54.3(53.8)4292358
IDEA 90.3(89.35)8984832
IDFC 55.85(56.45)2839275
IFBIND 677.25(661.4)122110
IFCI 23.1(22.95)5337337
IGARASHI 994.8(1006.9)12347
IGL 1277.5(1274.35)318892
IIFL 584.95(596.45)127080
IL&FSTRANS 78(79.55)148510
INDHOTEL 123.95(126.5)155747
INDIACEM 182.75(184.8)4332965
INDIANB 304.1(304.65)1330340
INDOCO 194.85(195)26274
INDUSINDBK 1621.05(1628.5)620278
INEOSSTYRO 877.85(865.4)5994
INFRATEL 395.3(379.35)4427161
INFY 923.25(1020.85)82202480
INGERRAND 805.45(810.05)3811
INOXLEISUR 239.65(245.45)61019
INOXWIND 128.6(107.3)1800949
INTELLECT 111.85(112.4)321736
IOB 22.6(22.75)489850
IOC 427.35(426.3)5647900
IPAPPM 294.25(295.8)11820
IPCALAB 416.65(415.95)477545
IRB 213.4(211.05)1273065
ITC 281.85(280)14869905
J&KBANK 81.8(80.7)235346
JAGRAN 172.6(176.65)68371
JAICORPLTD 81.5(79.5)3117459
JBCHEPHARM 289.35(289.6)31761
JBFIND 160(162.7)89368
JCHAC 2036.35(2038.7)2976
JETAIRWAYS 580.25(591.2)1397501
JINDALPOLY 365.3(375.8)76442
JINDALSTEL 136.3(139.85)8894022
JISLJALEQS 98.05(97.95)2926835
JKCEMENT 999.35(1028.8)32623
JKIL 208.55(211.45)311725
JKLAKSHMI 416.85(418.65)29958
JKTYRE 151.7(153.95)724755
JMFINANCIL 125.7(126.6)340190
JPASSOCIAT 22.8(23.5)64390904
JPINFRATEC 16.25(17.1)6327843
JPPOWER 5.95(6.15)5749498
JSWENERGY 63.95(64.25)5139057
JSWHL 1752.25(1734.15)15484
JUBILANT 703.4(722.1)217079
JUBLFOOD 1394.55(1399.4)736471
JUSTDIAL 363.7(361.5)1660446
JYOTHYLAB 375.15(374)16222
KALPATPOWR 351.75(359.95)13433
KANSAINER 460.65(467)68138
KEC 294.65(302)401755
KESORAMIND 130(129.3)149131
KIRLOSENG 385.4(392.95)5532
KITEX 236.9(241.75)34661
KOLTEPATIL 165.5(165.6)92234
KOTAKBANK 983.55(989)956180
KPIT 113.45(115.1)664958
KRBL 467.95(474.75)41126
KSCL 560.4(548.45)1130128
KSK 7.35(7.4)204160
KTKBANK 146.3(148.5)2060945
KWALITY 135.6(136.15)682223
L&TFH 175.8(175.7)3489414
LAKSHVILAS 178.7(177.65)666576
LAOPALA 462.45(466.6)3668
LAXMIMACH 6129.5(6127.55)6211
LICHSGFIN 658.1(661.4)1317598
LITL .95(.95)13551145
LT 1130.6(1134)1230709
LUPIN 938.35(953.95)1834424
M&M 1370(1367)678855
M&MFIN 415.55(420.9)1648325
MAGMA 180(179.05)302205
MAHINDCIE 236.05(238.3)72945
MAHLIFE 404.3(411.85)22844
MANAPPURAM 84.8(87.8)8069430
MANPASAND 819.8(820.8)105787
MARICO 319.9(319.85)928269
MARKSANS 38(39.15)1320325
MARUTI 7598.8(7582.45)332924
MAYURUNIQ 350.85(348.35)127293
MCDOWELL-N 2601.9(2601.4)216099
MCLEODRUSS 175.2(176.65)88055
MERCK 1139.1(1128.55)12611
MHRIL 367.3(364.55)67216
MINDACORP 109.8(108)393824
MINDTREE 466.2(475.7)257169
MMTC 56.3(57.05)475642
MOIL 359.1(363.3)163759
MONSANTO 2444.8(2491.65)12526
MOTHERSUMI 325.5(323.75)3206654
MOTILALOFS 1180.4(1196)145168
MPHASIS 591.15(590.5)20261
MRF 63684.15(64484.5)12643
MRPL 124.55(121.15)3126706
MTNL 18.1(18.4)694347
MUTHOOTFIN 464(463.75)504493
NATCOPHARM 755.85(772.55)710884
NATIONALUM 69.95(70.35)2342933
NAUKRI 952.35(957.2)15546
NAVKARCORP 188.9(191.85)7980
NCC 87.15(87.8)1743717
NETWORK18 51.55(52.65)179119
NHPC 30.15(30.85)6888442
NIITTECH 496.65(499.1)218393
NITINFIRE 4.65(4.8)850156
NLCINDIA 95.55(97.85)143836
NMDC 120.75(122.9)2173627
NTPC 173.4(176.8)7572481
OBEROIRLTY 369.9(369.1)35690
OFSS 3432.5(3508.4)32910
OIL 286.45(282.75)293104
OMAXE 201.35(203.8)508186
ONGC 160.9(160.6)5559512
ORIENTBANK 123.1(125.4)2583780
ORIENTCEM 155.05(154.6)568678
ORISSAMINE 1705.45(1751.2)2584
PAGEIND 17110.2(16886.3)9161
PARSVNATH 22.35(21.75)505258
PCJEWELLER 372.65(356.5)3910934
PEL 2695(2713.85)130781
PERSISTENT 623.3(616.85)29770
PETRONET 228.55(228.15)5630397
PFC 123.1(125.6)6426342
PFIZER 1793.2(1789.15)5553
PFS 36.7(36.9)1136047
PGHH 8228.65(8198.35)1114
PHOENIXLTD 539.25(528.35)50646
PIDILITIND 821.55(818.2)235585
PIIND 763.9(739.6)111874
PNB 142.15(146.3)9195713
POLARIS 240.25(237.9)49515
POWERGRID 222.95(219.45)4343111
PRAJIND 68.5(70.25)175296
PRESTIGE 263.6(262.3)140444
PRISMCEM 112.25(112.45)54861
PTC 113.95(116.95)2350470
PUNJLLOYD 19.45(19.95)782351
PURVA 71.6(73.6)137790
PVR 1321.75(1301.25)114016
RADICO 166.55(168.7)976920
RAIN 138.15(129.8)2912699
RAJESHEXPO 719.45(719.8)534378
RALLIS 228.8(228.85)102537
RAMCOCEM 684.3(694.5)97357
RAMCOSYS 345.85(343.45)35862
RATNAMANI 831.15(842.3)4187
RAYMOND 774.35(746)2210990
RCF 97.25(98.35)6082315
RCOM 24.15(23.2)39115103
RDEL 52.9(53.25)1163143
RECLTD 166.9(169.1)6671716
REDINGTON 148.55(149)145100
RELAXO 490.25(491.4)7519
RELCAPITAL 783.55(783.25)3650158
RELIANCE 1575.4(1567.1)1814011
RELINFRA 487.8(491.4)1573202
RENUKA 16.9(17.15)1909724
REPCOHOME 662.65(681.9)99769
RIIL 422.6(425.6)308845
RKFORGE 541.9(540.7)9317
ROLTA 53.75(55.1)274308
RPOWER 40.35(40.65)3261985
RTNPOWER 5.9(5.9)1538493
RUCHISOYA 22.4(22.4)335431
SADBHAV 268.7(270.75)112303
SADBHIN 101.55(103.5)1755
SAIL 59.7(59.05)5890123
SANOFI 4028.25(4097.65)2830
SBIN 278.7(280.85)12653217
SCHAEFFLER 4355.7(4390.65)412
SCHNEIDER 118.95(120.35)39162
SCI 90.75(87.6)1314466
SHARDACROP 440.8(446)6522
SHILPAMED 560.85(571.5)12965
SHK 252.35(256.5)42049
SHOPERSTOP 331.25(335.8)49595
SHREECEM 17347.95(17296.45)15601
SHRIRAMCIT 2153.8(2176.15)23926
SIEMENS 1308.75(1322.9)70347
SIMPLEXINF 487.35(481.65)19408
SINTEX 33.3(34.7)23709060
SITINET 25.05(25.25)128588
SJVN 30.9(30.85)863781
SKFINDIA 1538.5(1552.25)1197
SMLISUZU 948.2(951.5)8418
SNOWMAN 49.75(50.85)252066
SOBHA 386.3(392.45)2070341
SOMANYCERA 789.5(798.9)75169
SONATSOFTW 157.55(161.95)133224
SOUTHBANK 27.9(27.85)6843554
SPARC 398.65(379.3)1240367
SREINFRA 119.8(120.6)1750821
SRF 1488.9(1490.65)171446
SRTRANSFIN 972.35(976.75)320871
STAR 906.6(916.35)174691
STCINDIA 155.15(157.7)109893
SUNDARMFIN 1642.1(1658.75)9003
SUNDRMFAST 390.5(390.35)64815
SUNPHARMA 470.15(488.25)4513543
SUNTV 742.4(752.8)684046
SUPREMEIND 1065.8(1072.3)25098
SUVEN 160.65(163.55)132810
SUZLON 16.95(17.2)48722614
SWANENERGY 118.5(120.55)58302
SYMPHONY 1218.25(1242.35)7070
SYNDIBANK 64.25(64.9)1333533
SYNGENE 452.85(449.5)47190
TAKE 135.25(138.75)134922
TATACHEM 592.7(591.35)465032
TATACOFFEE 135.1(133.85)645153
TATACOMM 641.95(641.2)641961
TATAELXSI 1680.9(1685.8)277429
TATAGLOBAL 194.4(190.6)10030010
TATAMOTORS 380.4(385.3)5856198
TATAMTRDVR 226.95(228.6)830778
TATAPOWER 80.3(81.65)2900287
TATASPONGE 825.05(823.8)109765
TATASTEEL 625.65(625.4)3386205
TBZ 103.2(105)202607
TCS 2513.8(2485.65)1418678
TECHM 428.85(424.4)3610728
TECHNO 366.9(374.15)19476
TEXRAIL 89.2(90.45)153525
THERMAX 898(875.2)13491
THOMASCOOK 219.15(219.8)134620
TIDEWATER 5702.85(5701.2)537
TIMKEN 712.3(722.7)11418
TITAN 623.5(621.5)1401428
TNPL 340.15(347.75)50721
TORNTPHARM 1270.65(1311.7)143343
TORNTPOWER 214.1(211.25)1736659
TREEHOUSE 15.05(15.35)50236
TRIDENT 81.55(81.55)394069
TRITURBINE 130.55(132.1)32548
TTKPRESTIG 6160.8(6234.35)2511
TTML 6.9(6.9)2689310
TUBEINVEST 826.1(821.85)101352
TV18BRDCST 36.4(36.45)1742885
TVSMOTOR 584.6(580.05)1496970
TVSSRICHAK 3392.55(3327.65)13815
TVTODAY 240.05(245.15)175014
UBL 802.4(805.9)159333
UCOBANK 30.9(30.8)553318
UFLEX 406.95(413.55)139250
ULTRACEMCO 4014.35(3932.9)276537
UNICHEMLAB 248.8(251.3)13873
UNIONBANK 132.05(133.4)2677422
UNITECH 7.55(7.7)28509792
UPL 844.95(855.25)604126
VAIBHAVGBL 518.9(513.1)5277
VAKRANGEE 449.6(449.95)3811702
VEDL 298.4(304.8)12780922
VIDEOIND 19.65(19.85)582042
VIJAYABANK 64.6(68.35)1212654
VINATIORGA 1022.5(1023.35)16930
VIPIND 195.05(195.45)210143
VOLTAS 537.7(543.35)675709
VRLLOG 332.45(330.75)56717
VSTIND 2808.5(2877.9)4745
VTL 1178.55(1141.4)58862
WABAG 630.1(628.45)93778
WABCOINDIA 5521.15(5558.4)2403
WELCORP 123.3(121.5)402919
WELSPUNIND 75.5(77.4)353005
WHIRLPOOL 1173.15(1175.85)11040
WIPRO 288.1(288.35)2980838
WOCKPHARMA 553.3(566.8)530452
WONDERLA 341.15(342.55)12977
YESBANK 1720.75(1738.1)1678905
ZEEL 511.6(526.75)3540595
ZEELEARN 42.6(43.1)163509
ZENSARTECH 795.65(795.45)17366
ZYDUSWELL 861.45(860.35)2082

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ACI INFOCOM 6.58(6.92)600
ADITYA SPIN. 8.51(8.95)1350
AGRO TECH FO 516.1(519.9)365
AISHWARYA TE 4.1(4.12)10400
ALPHAGEO (I) 788.05(815.25)3743
ALU FLUORIDE 55.75(54.45)15766
AMAR RAJA BA 796.5(807.45)39668
ANDHRA BANK 50.8(51.2)298766
ANDHRA CEMEN 8.96(8.91)15300
ANDHRA PETRO 27.05(27.6)34752
ANJANI PORTL 206.25(209)3313
ASTRA MICRO 122.8(124)17285
AUROB.PHARMA 704.5(703.5)170869
AVANTEL LTD 217.2(222.05)3247
AVANTI FEEDS 1922.15(1906.05)40890
B.N.RATHI SE 31.55(32.65)6439
BALAJI AMINE 314.25(312.05)802
BAMBINO AGRO 176.5(173.1)1944
BARTRONICSIN 14.05(14.1)3010
BHAGIRA.CHEM 199.35(195.05)18813
BHAGYA INL 23.1(23.45)659
BHARATFIN 876.2(847.45)319190
BNR UDYOG 41.1(42.4)15285
CAMBRIDGE 70.7(69.35)5881
CAT TECHN. .66(.63)200
CCHHL 13.23(13.69)17435
CCL PRODUCTS 276.15(280.2)1719
CELESTIAL 22.2(22.7)3771
CIL SECURITS 31.05(32.5)835
COROM INTER 444.7(443.9)19356
CUBEX TUBING 16.15(17)2332
CYIENT 510.7(507.4)1349
DANLAW TECH. 48.9(50.15)350
DECAN CEMENT 1142(1148.25)591
DHAN ROTO SP 21.05(22)300
DIAMONPOWER 22.9(23.3)6094
DIVI'S LAB. 634.1(645.5)43976
DIVYA.GRANIT 100.9(100)2754
DQ ENT 13.99(12.94)2367755
DR.REDDY'S 1982.9(2010)26360
EMPEE SUGARS 5.4(5.33)3101
EVEREST ORG. 96.5(94.3)570
FACOR ALLOYS 3.74(3.76)105934
FIRSTOBJ 14.6(15.9)2380
GATI LTD. 109.2(112.8)91792
GAYATRI BIO 10.29(10.83)409
GAYATRI PROJ 161.35(163.2)2035
GENNEX LAB 3.88(3.87)84178
GMR INFRASTR 18.3(18.6)4615246
GODAVARI DRU 36.4(39)10
GOLDST INFRA 130.35(124.15)183301
GOLDSTONE EN 12.05(11.48)45944
GRANULES (I) 126.75(126.8)113672
GVK POWERINF 13.48(13.24)4267942
HBL P SYS 44.5(45.6)45208
HERITGFOOD 1302.3(1294.7)1282
HINDUSTN BIO .86(.9)6857
I.C.S.A. IND 2.69(2.75)2245
INCAP LTD. 61(59)10970
IPAPPM 294.25(296.85)3083
IVRCL LTD 5.09(5.24)82352
KAKATIYA CEM 342.35(346.75)4785
KALLAM SPG. 33.5(28.15)469526
KAVERI SEED 560.8(548.6)75975
KCP LTD 102.9(105.15)12725
KERNEX MICRO 32.65(33.2)2716
KNR CONST 218.4(220.1)6993
KREBS BIOCHM 92.35(96)582
LANCO INFRA .94(.91)11385404
LOKESH MACH 79.65(80.55)6664
MADHUCON PRJ 29.5(30.2)31255
MOLD-TEK TEC 49.35(49.25)160
MOSCHIP SEMI 45.7(44.35)41813
MSR INDIA 35.05(33.4)4741
N C L IND. 221.3(221.2)54639
NAGAR.AGRICH 35.9(37.05)52265
NATCO PHARM 752.8(772.6)57225
NCC 87.3(87.7)244295
NEHA INTER. 4.99(4.98)346023
NETTLINX LTD 98(97.6)15241
NEULAND LAB. 1279(1299)1944
NIHAR INFO 16.5(15.05)610
NILE LTD. 616.6(621.85)7606
NTL 4.38(4.15)3450
OIL COUNTRY 42.6(43.45)2050
PADMALAYA TE 7.85(7.48)26455
PALRED 85.35(89)591
PANYAM CEMEN 59.1(60.6)3937
PENNAR STEEL 59.6(58.7)477784
PFL INFOTECH 5.76(5.75)180
PHYTOCHEM I. 47.15(46.7)244
PITTI LAMIN. 64.25(53.6)361574
POKARNA LTD 1207.55(1227.5)825
PRAJAY ENGS. 7.71(7.94)29030
PREMIER EXPL 481.35(481.45)1645
PRISM CEMENT 111.85(111.9)14840
RAIN 138(130)446608
RAJ PACKAGIN 55.15(57.55)1341
RAJVIR IND 40.45(42.55)500
REG.CERAMIC 5.4(5.5)300
RESTILE CER. 4.73(4.72)700
SAGAR CEM. 810.7(825)496
SAMKRG PIST. 257.95(263.2)13295
SAMPRE NUTRI 41(41)1466
SANGHI IND. 81.6(82.8)97151
SATVAH.ISPAT 38(39.35)5752
SAVEN TECHNO 22.4(22.35)1012
SMPL 1.65(1.66)13630
SMS PHARMACE 73.6(75.7)6619
SREE RAYALA 125.3(124.95)2092
STEEL EXCH 83.7(84.15)234827
SUJANA INDUS .95(.98)124420
SURANATP 4.65(4.66)4900
SURYACHAKRA 1.2(1.26)95965
SURYAMBA SP 59.65(61.8)13
SURYAVA SPIN 9.24(8.98)10
SURYLAK.COTT 98.7(100.25)11679
SUVEN LIFE S 160.85(163.8)37512
TAJ GVK HOTL 160.95(162.7)5517
TANLA 33.6(31.5)151898
TRANSCORP IN 19.1(18.6)34958
TRANSGENE BI 2.31(2.22)10256
TRANSPORT CO 276.95(285.95)6374
USHER AGRO 6.76(6.75)7593
VICEROY HOTE 16.8(17.05)55251
VIJAY TEXTIL 59(59.85)36269
VIMTA LABS 130(131)9351
VIRAT CRANE 38.1(38.35)1611
VIRINCHI 77.85(80.15)49289
VISAKA IND. 496.55(506)9832
VISTA PHARMA 31.25(29.8)8348
VIVIMED LABS 106(106.5)376502
VST INDUS. 2835.8(2888.35)225
WATERBASE 118.25(108.65)628965
XLENERGY 1.85(1.66)305
YBRANTDIGI 6.65(6.82)59783
ZEN TECH 51.05(52.45)9444
ZENOTECH 46(46.05)805

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం (ముంబై)	వెండి	రూపాయి Vs డాలర్	ముడి చమురు
▼ 270.78	▼ 66.75	▲ 175	▲ 300	▲	▲
31795.46	9837.40	29,285	39,300	64.15	51.17
		10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	కిలో (రూపాయల్లో)		బ్యారెల్ ధర (డాలర్లలో..)





ఇన్ఫీలో ముసలం

వైదొలగిన సిక్కా

- వ్యవస్థాపకుల వైఖరి బాధించిందని లేఖ
- నారాయణ మూర్తే బాధ్యుడన్న బోర్డు
- సరైన సమయంలో సమాధానం ఇస్తానన్న మూర్తి
- ప్రవీణ్ రావుకు తాత్కాలిక సిఇఒ బాధ్యతలు

ఇన్ఫోసిస్‌లో ఏడాది కాలంగా ప్రమోటర్లకు, డైరెక్టర్ల బోర్డుకు మధ్యన జరుగుతున్న పోరాటం పతాక స్థాయికి చేరింది. ఇది చిలికి చిలికి గాలివానగా మారి చివరికి సిఇఒ పదవికి విశాల్ సిక్కా రాజీనామాకు దారి తీసింది. ఈ వ్యవహారం చివరికి కంపెనీ యాజమాన్యానికి, ప్రమోటర్లకు మధ్య పోరాటంగా మలుపు తీసుకునే పరిస్థితి ఏర్పడింది. సిక్కా రాజీనామాకు వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణమూర్తే బాధ్యుడని డైరెక్టర్ల బోర్డు నేరుగా ధ్వజం ఎత్తగా ఇలాంటి మాటలకు సమాధానం చెప్పడం తన హోదాకు సరితూగదని, వారికి సరైన సమయంలోనే సమాధానమిస్తానని మూర్తి అన్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో స్టాక్‌మార్కెట్లో ఇన్ఫోసిస్ షేరు 52 వారాల కనిష్ఠ స్థాయికి పడిపోయి కంపెనీ మార్కెట్ విలువ 30 వేల కోట్ల రూపాయల మేరకు దిగజారింది.

బైబ్యాక్ ఆగదు

సిక్కా రాజీనామా వల్ల షేర్ హోల్డర్ల నుంచి వాటాలు తిరిగి కొనుగోలు చేసే (బైబ్యాక్) ప్రయత్నం ఆగబోదని కంపెనీ యాజమాన్యం ప్రకటించింది. షేర్ హోల్డర్ల పెట్టుబడికి విలువను నగదు రూపంలో వారికి తిరిగి అందించే లక్ష్యంతో 13 వేల కోట్ల రూపాయల బైబ్యాక్ ప్రణాళికను కంపెనీ ఆవిష్కరించిన విషయం విదితమే. ఈ అంశంపై పరిశీలించేందుకు డైరెక్టర్ల బోర్డు శనివారం సమావేశం కాబోతోంది. కంపెనీ వద్ద ఉన్న మిగులు నిధులను షేర్ హోల్డర్లకు నజరానాగా ఇవ్వాలన్నది తమ లక్ష్యమని, బైబ్యాక్ నుంచి వెనక్కి మళ్లేది లేదని బోర్డు చైర్మన్ శేషసాయి తెలిపారు.

సరైన సమయంలో సమాధానం చెబుతా...

నా సంతానానికి కంపెనీలో ఉన్నత పదవులు కావాలని నేను కోరలేదు. కంపెనీ నుంచి సొమ్ము లేదా అధికారం కోరుకోవడంలేదు. సిక్కా రాజీనామా అనంతరం బోర్డు చేసిన ప్రకటనల్లోని పదజాలం, స్వర తీవ్రత నాకు చాలా ఆగ్రహం కలిగించాయి. వాటన్నింటికీ సరైన సమయంలో, సరైన వేదికపైనే సమాధానం ఇస్తాను. కంపెనీ వ్యవహారాలపై ఒక న్యాయ సంస్థ నిర్వహించిన దర్యాప్తు నిష్పాక్షికంగా జరగలేదన్న విషయం చాలా మంది వాటాదారులు నా దృష్టికి తెచ్చారు. ఆ వ్యవహారంలో దోషులుగా ఉన్నవారు నియమించిన సంస్థే ఏ తప్పూ చేయలేదంటూ క్లీన్‌చిట్ ఇవ్వడం, ఆ క్లీన్‌చిట్ తమకు ఎలా లభించిందో వెల్లడించేందుకు దోషులు నిరాకరించడంలో అంతరార్థం ఏమిటి...? అందుకే దర్యాప్తు నిష్పాక్షికంగాను, హేతుబద్ధంగాను జరగలేదని వారంటున్నారు.



న్యూఢిల్లీ/బెంగళూరు: దేశంలోని రెండో పెద్ద ఐటి దిగ్గజం, రెండు లక్షలకుపైబడిన ఉద్యోగులు, 1,000 కోట్ల డాలర్ల (రూ.64000 కోట్లు) విలువ గల ఇన్ఫోసిస్‌లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. మూడేళ్ల క్రితం ఇన్ఫీ పగ్గాలు చేపట్టి కంపెనీ ఆదాయాలు 25 శాతం పెరగడంలో కీలక సూత్రధారి విశాల్ సిక్కా సిఇఒ పదవికి రాజీనామా చేశారు. వ్యవస్థాపకుల నుంచి అవిశ్రాంతంగా వస్తున్న మాటల తూణీరాలు ఎదుర్కొంటూ పని చేయడం కష్టంగా భావించి తాను వైదొలగ వలసివస్తున్నట్టు ఆయన ఘాటుగా రాసిన లేఖలో తెలిపారు. దీర్ఘకాలంగా కంపెనీ పాలనా వ్యవహారాలపై తీవ్ర అసంతృప్తి ప్రకటిస్తున్న ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నారాయణ మూర్తి పేరును మాత్రం ఆయన ఆ లేఖలో ప్రస్తావించలేదు. జర్మనీకి చెందిన ఐటి దిగ్గజం శాప్ ఎగ్జిక్యూటివ్‌గా ఉన్న సిక్కాను ఇన్ఫోసిస్ సిఇఒగా మూడు సంవత్సరాల క్రితం నియమించారు. మొదట్లో అంతా సాఫీగానే ఉన్నట్టు కనిపించినా సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల వేతనాలు, కార్పొరేట్ పాలనలో లోపాలు, ఇజ్రాయెల్‌కు చెందిన పనాయా కొనుగోలులో అవకతవకలు జరిగాయన్న అనుమానాల నేపథ్యంలో ప్రమోటర్లకు, కంపెనీ యాజమాన్యానికి మధ్యన చెలరేగిన వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. తాజాగా నారాయణ మూర్తి ఒక ఇ-మెయిల్ సందేశంలో సిక్కా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా కన్నా చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ పదవికి సరిగ్గా సరి పోతారంటూ ఇండిపెండెంట్ డైరెక్టర్లు తనతో అన్నారని పేర్కొనడంతో ఈ వివాదం పతాక స్థాయికి చేరింది.

ఇది సిక్కా రాజీనామాకు దారి తీసింది. తనపై నిరాధారమైన, అప్రతిష్ఠాకరమైన, తప్పుడు ప్రచారం జరిగిందని, తనపై వ్యక్తిగత దూషణలు కూడా వెల్లువెత్తాయని సిక్కా తన లేఖలో పేర్కొన్నారు. కంపెనీలో వ్యవస్థాపకులకు ఇప్పటికీ 12.75 శాతం వాటాలున్నాయి. కొత్త సిఇఒ ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రస్తుత చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ రావుకు తాత్కాలిక సిఇఒగా బాధ్యతలు అప్పగించారు. కొత్త సిఇఒ ఎంపిక వచ్చే ఏడాది మార్చి 31వ తేదీలోగా పూర్తి చేయనున్నారు. సిఇఒ ఎంపికలో సహకరించేందుకు సిక్కా ఏడాదికి ఒక డాలర్ పారితోషికంతో ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా కొనసాగుతారని కంపెనీ ప్రకటించింది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు కూడా ఘాటైన మాటలతో ఒక ప్రకటన చేస్తూ సిక్కా పనితీరును సమర్థించింది. 13 వేల కోట్ల రూపాయల షేర్ల బైబ్యాక్ ప్రతిపాదనను పరిశీలించి నిర్ణయం తీసుకునేందుకు డైరెక్టర్ల బోర్డు శనివారం సమావేశం కానుండగా ఈ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది.

ఉద్యోగులకు సిక్కా ఇ- మెయిల్

ఎలాంటి ఆధారాలు లేకుండా వ్యక్తిగత దూషణ భూషణలతో అవిశ్రాంతంగా తనపై జరుగుతున్న దాడులను ఎదుర్కొంటూ, తనను తాను కాపాడుకుంటూ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడం, కంపెనీకి విలువ జోడించడం సాధ్యం కాదని భావించి తాను సిఇఒ పదవి నుంచి వైదొలగుతున్నట్టు సిక్కా కంపెనీ ఉద్యోగులకు పంపి ఇ-మెయిల్ సందేశంలో తెలిపారు. అన్ని కోణాల నుంచి ఎంతగానో ఆలోచించి, ఎంతో మధనపడిన అనంతరమే ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు. నిరంతరం తమపై సంధిస్తున్న వాగ్బాణాల వల్ల పని చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. చెవులు పగిలిపోయే స్థాయిలో జరుగుతున్న ఇలాంటి మాటల దాడులు అవిశ్రాంతంగా ఎదుర్కొనాల్సి రావడం వల్ల వ్యాపారంపై దృష్టి సారించలేని స్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి రణగొణ ధ్వనులు, తప్పుదారి పట్టించే ప్రకటనలకు అతీతంగా కంపెనీ పని చేసేలా చూడాలని తాను భావించినట్టు సిక్కా తెలిపారు. వ్యాపారంలో ఎదురయ్యే సరికొత్త సవాళ్లను దీటుగా ఎదుర్కొనేందుకు కంపెనీలో గౌరవడం, విశ్వాసం, సాధికారత పునరుద్ధరించాల్సిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు. గత మూడేళ్లుగా ఇన్ఫోసిస్‌తో అనుబంధం విషయంలో తనకు ఎలాంటి ఫిర్యాదులు లేవని ఆయన స్పష్టం చేశారు. మాజీ సిఎఫ్ఒ రాజీవ్ బన్సాల్ వేతన ప్యాకేజీ, పనాయా డీల్‌పై నాలుగైదు త్రైమాసికాలుగా జరుగుతున్న దాడి విసుగు పుట్టించేదిగా ఉన్నదని ఇన్వెస్టర్ కాల్‌లో సిక్కా విచారం వ్యక్తం చేశారు.

సమర్థుడిని తరిమేశారు...



విశాల్ సిక్కా వంటి సమర్థుడైన సిఇఒ రాజీనామా చేసే పరిస్థితి ఏర్పడడం విచారకరమని నాస్కామ్ మాజీ చైర్మన్, సైయెంట్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బివిఆర్ మోహన్‌రెడ్డి అన్నారు. ఒక కంపెనీని వదిలిపెట్టిన తర్వాత ప్రమోటర్లకు దాని వ్యవహారాల్లో మాట్లాడే హక్కు ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. ఇలాంటి సంఘటన ఏదైనా పాశ్చాత్య దేశాల్లో జరిగి ఉంటే షేర్‌హోల్డర్లు దావాలతో కంపెనీని ఉక్కిరిబిక్కిరి చేసి ఊపిరాడని పరిస్థితి కల్పించే వారని ఆయన అన్నారు. కేవలం 12.5 శాతం వాటాలున్న వారే ఇంత గందరగోళం సృష్టిస్తే 87.5 శాతం వాటాదారుల పరిస్థితి మిటని ఆయన ప్రశ్నించారు.



షేరు 10 శాతం పతనం కావడం ద్వారా ఇన్ఫీ పరిణామాలపై మార్కెట్ తీవ్ర అసంతృప్తి ప్రకటించిందని అర్థం అవుతోంది. ఇప్పటికైనా ప్రమోటర్లతో పెద్దగా విభేదించని కొత్త సిఇఒని ఎంపిక చేసి పగ్గాలు అప్పగించాలి.
- వికె విజయకుమార్, జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్



ఇన్ఫీ చరిత్రలో ఇదొక హీనస్థితి. డైరెక్టర్ల బోర్డు, షేర్ హోల్డర్లు నియమించిన వృత్తినిపుణుడైన సిఇఒ రాజీనామా చేసే వరకు వెంటాడడం జీర్ణించుకోలేనిదిగా ఉంది.
- రాజీవ్ చంద్రశేఖర్



ఒక సంస్థను సమర్థవంతగా నడపాలంటే అధికార కేంద్రంలో ఉన్న వారి మనోభావాలు అర్థం చేసుకుని మసలడం అవసరం. సైరస్, సిక్కా ఈ పని చేయలేకపోయారు.
- హర్ష గోయెంకా

విలువల కోసం పోరాటమేనా?

సిక్కా రాజీనామా దేశంలోని కార్పొరేట్ బ్లూచిప్ కంపెనీల్లో ప్రమోటర్లు, వెలుపలి వ్యక్తుల నిర్వహణలోని కంపెనీ యాజమాన్యం మధ్య వైరుధ్యాల అంశాన్ని మరోసారి వెలుగులోకి తెచ్చింది. 2014 సంవత్సరంలో సిక్కా ఇన్ఫోసిస్ పగ్గాలు చేపట్టే వరకు ప్రమోటర్లలో ఎవరో ఒకరు కంపెనీ సారథ్య బాధ్యతల్లో ఉన్నారు. దీని వల్ల ప్రయోజనాలు, విలువల వైరుధ్యం ఏర్పడలేదు. కాని సిక్కా రాకతో ప్రమోటర్లు, వెలుపలి వ్యక్తి మధ్య ఏర్పడిన విభేదాలే ఈ స్థితికి దారి తీసిందని విశ్లేషకులంటున్నారు. ఇటీవల కాలంలో ఇలాంటి రెండో పెద్ద సంఘటన ఇది. ఇన్ఫోసిస్‌లో నారాయణమూర్తి కుమారుడు రోహన్‌మూర్తి స్వల్పకాలం పాటు సారథ్య బాధ్యతలు నిర్వహించినా వృత్తినిపుణునికి సారథ్యం అప్పగించే లక్ష్యంతో సిక్కాను సిఇఒగా ఎంపిక చేశారు. తాను ఇప్పటికీ అదే వైఖరికి కట్టుబడుతున్నానని, తన సంతానానికి సంస్థలో ఉన్నత పదవులేవీ ఆశించడంలేదని, కంపెనీలో నానాటికీ దిగజారుతున్న కార్పొరేట్ పాలనా ప్రమాణాలే తనను ఆందోళనకు గురి చేస్తున్నాయని నారాయణ మూర్తి తాజాగా చేసిన ప్రకటన వెనుక ఉన్నది విలువల వైరుధ్యమేనని పలువురి అభిప్రాయం.

బోర్డు ఏమంది...?

ఎంతో సమర్థుడైన సిఇఒ వైదొలగడానికి కంపెనీ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి అవిశ్రాంతంగా సాగించిన మాటల దాడే కారణమని డైరెక్టర్ల బోర్డు ఆరోపించింది. సిక్కా సారథ్యంలో సంస్థ ఎంతో సమర్థవంతంగా పని చేసిందని, కంపెనీ ఆదాయాలు లాభదాయకంగా పెరిగాయని సమర్థించింది. కంపెనీలో కార్పొరేట్ పాలనా ప్రమాణాలు దిగజారి పోయాయంటూ నారాయణ మూర్తి స్వయంగా రాసి పత్రికలకు విడుదల చేసిన లేఖ బోర్డు, యాజమాన్యం సమగ్రతను ప్రశ్నించేదిగా ఉన్నదని విమర్శించింది. కంపెనీలో కార్పొరేట్ పాలనా ప్రమాణాలు శక్తివంతంగా ఉండాలన్న తన ఆకాంక్షకు ఏ మాత్రం సరిపోని డిమాండ్లు తరచుగా మూర్తి చేశారని, కంపెనీలో ఎలాంటి తప్పిదాలు జరగలేదని పదేపదే చెబుతున్నా అలాంటి వదంతులనే తరచు ప్రస్తావిస్తూ మూర్తి ప్రచారాన్ని ఉధృతం చేశారని పేర్కొంది. వ్యవస్థాపకులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించేందుకు తాము చేసిన ప్రయత్నాలు ఫలించలేదని బోర్డు తెలిపింది. తన స్వతంత్రాన్ని కాపాడుకుంటూ చట్టం పరిధిలోనే సామరస్యపూర్వక పరిష్కారం సాధించేందుకు బోర్డు ఎంతో నిజాయతీతో కృషి చేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొంది. మూర్తి చర్యలు, డిమాండ్లు కంపెనీకి నష్టం కలిగించేవిగా ఉన్నట్టు బోర్డు హెచ్చరించింది. ఇలాంటి తప్పుడు ప్రచారానికి తాము లొంగేది లేదని, అత్యున్నత అంతర్జాతీయ కార్పొరేట్ పాలనా ప్రమాణాలకు దీటుగానే తాము పని చేస్తామని షేర్ హోల్డర్లు, ఉద్యోగులు, కస్టమర్లకు బోర్డు హామీ ఇచ్చింది. సిక్కా మీద, బోర్డు సభ్యుల మీద నిరంతం వస్తున్న ఆరోపణలు చాలా బాధాకరంగా ఉన్నాయని, కంపెనీ ప్రతిష్ఠను, ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేవిగా ఉన్నాయని కో చైర్మన్ రవి వెంకటేశన్ వ్యాఖ్యానించారు. బోర్డుతో కుమ్మక్కైన న్యాయ సంస్థ ఇన్ఫోసిస్ వ్యవహారాల పైన, సిఇఒ తప్పిదాలపైన క్లీన్ చిట్ ఇచ్చిందన్న నారాయణ మూర్తి వ్యాఖ్యలను శేషసాయి ఖండించారు. అయినప్పటికీ మూర్తిపై తాము చట్టపరమైన చర్య ఏదీ తీసుకోబోమని వారు వెల్లడించారు.



కాలిఫోర్నియా నుంచి వీడియో లింక్‌లో మాట్లాడుతున్న సిక్కా



స్టాక్ మార్కెట్‌కు సిక్కా సెగ

271 పాయింట్లు జారిన సెన్సెక్స్

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్‌కు ఊహించని సెగ తగిలింది. ఇన్ఫోసిస్ సిఇఒ పదవికి విశాల్ సిక్కా ఉన్నట్టుండి రాజీనామా చేయడంతో మార్కెట్లు ఒక్కసారిగా దారితప్పాయి. శుక్రవారం ఆరంభం నుంచే నష్టాల బాట పట్టిన బిఎస్ఇ సూచీ సెన్సెక్స్ సిక్కా రాజీనామాతో మరింత దిగువకు జారిపోయింది. సెన్సెక్స్ నికరంగా 271 పాయింట్ల నష్టాన్ని మూటగట్టుకుని 31524.68 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ సూచీ నిఫ్టీ 66.75 పాయింట్ల నష్టంతో 9837.40 పాయింట్ల వద్ద క్లోజైంది. దేశంలో రెండో అతిపెద్ద ఐటి కంపెనీ అయిన ఇన్ఫోసిస్‌లో శుక్రవారం ఉదయం నుంచి ఒక్కొక్కటిగా చోటు చేసుకున్న పరిణామాలు మార్కెట్‌ను తీవ్రంగానే ప్రభావితం చేసినట్టు విశ్లేషకులు చెబుతున్నారు.

ఇన్ఫీ మార్కెట్ క్యాప్ 22,519 కోట్లు డౌన్

సిక్కా వైదొలగడంతో ఇన్ఫోసిస్ షేరు 9.60 శాతం నష్టంతో 923.10 రూపాయలకు చేరింది. ఈ ధర ఈ ఏడాది మే 2వ తేదీన నమోదైంది. ఒక దశలో ఇన్ఫోసిస్ షేరు 52 వారాల కనిష్ఠ స్థాయికి క్షీణించినప్పటికీ తర్వాత కాస్త పుంజుకుంది. శుక్రవారం నాటి షేరు పతనంతో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ 22,518.98 కోట్ల రూపాయలు తగ్గి 2,12,033 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇంట్రాడేతో ఈ షేరు 13 శాతం నష్టాన్ని చవిచూసింది. అప్పుడు కంపెనీ మార్కెట్ విలువ 24,839 కోట్ల రూపాయలు తుడిచిపెట్టుకుపోయింది.

- అంతర్జాతీయ పరిణామాల విషయానికొస్తే.. స్పెయిన్‌లో దాడి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆర్థిక అజెండా వంటి అంశాలు దేశీయ మార్కెట్‌ను ప్రభావితం చేసినట్టు విశ్లేషకులు చెబుతున్నారు.
- గత మూడు రోజుల్లో సెన్సెక్స్ 581.87 పాయింట్లు పెరిగింది. కానీ నాలుగో రోజు 271 పాయింట్లు కుంగిపోయింది. ఇక మొత్తం వారంలో సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు వరుసగా 311.09, 126.60 పాయింట్లు లాభపడ్డాయి.
- "ఇన్ఫోసిస్ సిఇఒ పదవి నుంచి విశాల్ సిక్కా హఠాత్తుగా వైదొలగడంతో ఇన్వెస్టర్లు, వాటాదారులను గందరగోళంలోకి నెట్టాయి. అంతర్జాతీయంగా చూస్తే యూరప్‌లో ఉగ్రవాదుల దాడి ఇన్వెస్టర్లను భయాందోళనలకు గురి చేసింది. ఫలితంగా మార్కెట్ సెంటిమెంట్‌పై దెబ్బ పడింది" అని జియోజిత్ ఫైనాన్షియల్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ వ్యాఖ్యానించారు.
- విదేశీ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు వరుసగా ఆరు రోజుల నుంచి అమ్మకాలకు దిగారు. కార్పొరేట్ సంస్థల త్రైమాసిక ఫలితాల వెల్లడి సీజన్ ముగిసింది. ప్రతికూల తప్ప సానుకూల అంశలేవీ లేకపోవడంతో మార్కెట్ వెనకడుగు వేసే పరిస్థితులే నెలకొన్నట్టు మార్కెట్ వర్గాలు తెలిపాయి. బిఎస్ఇలోని స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలూ నష్టాలతోనే ముగిశాయి.
- సెన్సెక్స్ సూచీలోని సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి, కోల్ ఇండియాల షేర్లు 3.81 శాతం వరకు నష్టాన్ని నమోదు చేశాయి.
- హిందుస్తాన్ యూనిలీవర్, పవర్ గ్రిడ్, టిసిఎస్, భారతి ఎయిర్‌టెల్, ఐటిసి, ఆర్ఐఎల్, ఎం అండ్ ఎం షేర్లలో కొనుగోళ్లు జోరుగా సాగినందు వల్ల మార్కెట్ నష్టాలకు కొంత మేర అడ్డుకట్ట పడింది.
- గురువారంనాడు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు 981 కోట్ల రూపాయల షేర్లను విక్రయించగా.. దేశీయ ఇన్వెస్టర్లు 828.59 కోట్ల రూపాయల షేర్లను కొనుగోలు చేశారు.

రుణం కోసం ఎడిబితో పవర్ గ్రిడ్ ఒప్పందం

వివిధ ప్రాజెక్టుల కోసం ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) నుంచి 50 కోట్ల డాలర్ల రుణాన్ని పొందనున్నట్టు పవర్ ట్రాన్స్‌మిషన్ కంపెనీ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ తెలిపింది. ఈ మేరకు ఒప్పందం కుదిరినట్టు పేర్కొంది.

అర్చకుల వేతనాలు తగ్గించం



- అర్చక ప్రతినిధులకు చంద్రబాబు స్పష్టం

అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): అర్చకుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇందులో ఎలాంటి అపార్థాలు, అపోహలు అవసరం లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అర్చకుల వేతనాలు తగ్గించే ప్రశ్నే లేదని చెప్పారు. అపోహలు సృష్టించే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. రూ.10 వేలు వేతనం పొందుతున్న ధార్మిక సిబ్బందికి వేతనాలు తగ్గించాలన్న ఆలోచన తమకు లేదని వివరించారు. శుక్రవారం ఆయన్ను కలిసి అర్చక ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడారు. పారితోషిక నిధిపై వస్తున్న వడ్డీతో అర్చకులు, ధార్మిక ఉద్యోగులకు వేతనాలు ఇచ్చామని, తర్వాత గతేడాది జనవరి నుంచి వేతనాలను రూ.10 వేలకు పెంచామని వివరించారు. తమకు ఆరోగ్య కార్డులు జారీచేయాలని అర్చకులు కోరగా.. వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అత్తలూరి అక్షయలింగ శర్మ, వైఎస్ఆర్కే ప్రసాద్, అంగర రాంబాబు తదితరులు సీఎంను కలిశారు.

హాఫ్ పే లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్!

- 'స్థానిక' టీచర్లకు తీపి కబురు... సీఎం ఆమోదం

అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు.. తాజాగా స్థానిక సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హాఫ్ పే లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ సదుపాయాన్ని వర్తింపజేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. సుదీర్ఘ కాలంగా స్థానిక సంస్థల టీచర్లు చేస్తున్న ఈ విన్నపానికి సీఎం సానుకూలంగా స్పందించారు. దీంతో.. రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలన్నిటిలోని టీచర్లకు ఈ సౌలభ్యం వర్తిస్తుంది. సీఎం తాజా నిర్ణయంతో ఇకపై ఏడాదికి 20 చొప్పున లీవులను ఎన్‌క్యాష్ చేసుకునే అవకాశం లభించింది. సోమవారం ఉత్తర్వులు వెలువడే అవకాశముంది.

28నుంచి పీజీఈసెట్ కౌన్సెలింగ్

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పలు కోర్సుల్లో ప్రవేశాలకు షెడ్యూల్ విడుదలైంది. ఉమ్మడి ప్రవేశ పరీక్ష(సెట్స్)లు నిర్వహించినా వాటి అడ్మిషన్లకు కౌన్సెలింగ్ నిర్వహించక పోవడంపై 'ఆంధ్రజ్యోతి'లో శుక్రవారం ప్రచురితమైన 'కాలేజీల్లో 'సెట్' అయ్యేదెప్పుడు?' కథనానికి ప్రభుత్వం స్పందించింది. ఆయా కోర్సులకు త్వరితగతిన కౌన్సెలింగ్ షెడ్యూల్ ప్రకటించి, విద్యార్థులకు ప్రవేశాలు కల్పించాలని మంత్రి గంటా శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు షెడ్యూల్ విడుదల చేయకపోవడంపై ఉన్నత విద్యా మండలి చైర్మన్, వైస్ చైర్మన్లను ప్రశ్నించారు. దీంతో ఈనెల 28 నుంచి పీజీఈసెట్, సెప్టెంబర్ 2 నుంచి పీఈసెట్, 4 నుంచి ఎడ్‌సెట్ కౌన్సెలింగ్‌లు నిర్వహించేలా విద్యా మండలి షెడ్యూల్ విడుదల చేసింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(బీసీఐ) నుంచి అఫిలియేటెడ్ కాలేజీల జాబితా రాగానే లాసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేస్తామని తెలిపింది. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జీపాట్ అభ్యర్థుల రివైజ్డ్ లిస్టును ఏఐసీటీఈ ప్రకటించాల్సి ఉన్నందున పీజీఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదల చేయలేదని శుక్రవారం మండలి సెక్రెటరీ ఎస్.వరదరాజన్ ఓ ప్రకటనలో వివరణ ఇచ్చారు.

ఏఎస్‌వో స్క్రీనింగ్ ఫలితాలు విడుదల

అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ జూలై 9న నిర్వహించిన అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్(ఏఎస్‌వో) స్క్రీనింగ్ టెస్ట్ ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మొత్తం 95 పోస్టుల భర్తీ కోసం పరీక్ష నిర్వహించగా, ఒక్కో పోస్టుకు 50 మంది చొప్పున 4,750 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. క్వాలిఫై అయిన అభ్యర్థుల అత్యధిక మార్కులు 84.13, కనిష్ట మార్కులు 29.31గా ఏపీపీఎస్సీ పేర్కొంది. అక్టోబర్ 13న మెయిన్స్ నిర్వహించనున్నట్లు తెలిపింది.



ఐదేళ్లలోపు పిల్లలకు అంగన్‌వాడీల్లో ఆధార్

గుంటూరు, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల లోపు పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ఆధార్ కార్డులు ఇస్తారని మహిళ, శిశుసంక్షేమ శాఖ రాష్ట్ర కమిషనర్ హెచ్.అరుణ్ కుమార్ తెలిపారు. గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఐదేళ్ల లోపు పిల్లలకు ఆధార్ కార్డుల నమోదుపై జరిగిన శిక్షణ తరగతుల్లో ఆయన ప్రసంగించారు. శిశు ఆధార్ పేరుతో ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఐదేళ్ల లోపు పిల్లలు సుమారు 48 లక్షల మంది ఉన్నారని, వీరిలో ఇప్పటివరకు 17 లక్షల మందికి ఆధార్ కార్డులు ఇచ్చినట్లు చెప్పారు. కామన్ సర్వీస్ సెంటర్స్(సీఎస్‌సీ) నిర్వాహకులకు ఈ ప్రక్రియను అప్పగించామని, సెప్టెంబర్ చివరినాటికి దీన్ని పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

పదోన్నతి కావాలా.. మాకేంటి?

- 50 వేలు సమర్పిస్తేనే ఫైలు కదిలేది
- ఎయిడెడ్ టీచర్ల నుంచి బలవంతపు వసూళ్లు
- విద్యాశాఖ సిబ్బంది చేతివాటం
- డీవైఈవో, డీఈవో, ఆర్‌జేడీ కార్యాలయాల్లో బాగోతం

అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): పదోన్నతి ఫైలు జిల్లా ఉప విద్యాధికారి (డీవైఈవో) కార్యాలయానికి చేరాలంటే రూ.5 వేలు. అక్కడి నుంచి ఆ ఫైలు జిల్లా విద్యాధికారి (డీఈఓ), ఆర్‌జేడీ కార్యాలయాలకు వెళ్లాలంటే రూ.20వేలు. ఆ ఫైలుపై ఆర్‌జేడీ కార్యాలయంలో ఆమోదముద్ర పడాలంటే మరో రూ.25వేలు. మొత్తమ్మీద పదోన్నతి కావాలంటే రూ.50వేలు సమర్పించుకోవాలి. ఎయిడెడ్ పాఠశాలల సిబ్బంది పదోన్నతుల ప్రక్రియలో సాగుతున్న ముడుపుల బాగోతమిది. మార్గదర్శకాల ప్రకారం తప్పనిసరిగా పదోన్నతి కల్పించాల్సిన సందర్భంలోనూ విద్యాశాఖ సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని ఎయిడెడ్ పాఠశాలల మేనేజ్‌మెంట్ల ద్వారా టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందికి సంబంధించిన పదోన్నతుల ప్రతిపాదనలను పైసలు ఇచ్చేవరకు ఆమోదించటం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 13ఏళ్ల తర్వాత పదోన్నతులకు అవకాశం వచ్చిందని ఎయిడెడ్ ఉపాధ్యాయులు సంతోషపడుతున్న సమయంలో ఈ ముడుపుల వ్యవహారం.. వారి ఉత్సాహంపై నీళ్లు చల్లుతోంది. 'పదోన్నతులు ఊరికే రావు. ఫైలు కదలాలంటే మాకేంటి?' అంటున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. ఎంతో కొంత సమర్పించుకోకపోతే పదోన్నతి పొందటం కష్టమని మామూళ్లు ఇవ్వడానికి సిద్ధపడుతున్న ఉపాధ్యాయులు.. ఆయా కార్యాలయాల సిబ్బందితో బేరసారాలకు దిగుతున్నట్లు తెలుస్తోంది.



ముగిసిన గడువు!

ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులపై 2004లో విద్యాశాఖ విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తూ గత నెల 30న జీవో 40ని ప్రభుత్వం విడుదల చేసింది. దీనిప్రకారం ఈనెల 3 నుంచి 7లోపు పదోన్నతుల ప్రక్రియ పూర్తిచేయాలి. పదోన్నతులు పొందిన వారు 14 లోపు కొత్త పోస్టుల్లో చేరాలి. అయితే ఈనెల మొదటి వారం వరకు ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ వ్యవహారంలో తలమునకలై ఉన్నతాధికారులు ఈ విషయమై ఇప్పుడిప్పుడే దృష్టి సారించారని చెబుతున్నారు.

అవకాశం కొందరికే...

ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో సీనియారిటీ ఉన్నవారికే పదోన్నతి పొందే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఎస్‌జీటీలు స్కూల్ అసిస్టెట్లుగాను, స్కూల్ అసిస్టెంట్లు హెడ్మాస్టర్లుగాను పదోన్నతి పొందడానికి అవకాశం ఉంది. అన్ని రకాల ఎయిడెడ్ పాఠశాలల్లోనూ బోధనేతర సిబ్బందికి అందుబాటులో ఉన్న ఖాళీలను బట్టి పదోన్నతి లభించనుంది. అలాగే బోధనేతర సిబ్బందిలో తగిన విద్యార్హతలు ఉంటే.. టీచింగ్ పోస్టుల్లోకి పదోన్నతి పొందే అవకాశమూ ఉంది. ఈ పదోన్నతులన్నీ కూడా ఒక్కసారికి మాత్రమేనని ఉత్తర్వుల్లో పేర్కొనడంతో ఎయిడెడ్ పాఠశాలల్లో అలజడి మొదలైంది.

బేరం కుదిరితే.. జాబొచ్చినట్టే!

(మొదటి పేజీ తరువాయి)

అడ్వాన్స్‌గా చెల్లించాలన్న కరస్పాండెంట్ల మాటను ఆశావహులు పక్కాగా పాటిస్తున్నట్లు సమాచారం. ఎయిడెడ్ ఉద్యోగ నియామకాల వ్యవహారం కరస్పాండెంట్లు, విద్యాశాఖ అధికారులకు పండగలా మారిందనే చెప్పాలి. 2004 తర్వాత ఇన్నాళ్లకు ఉపాధ్యాయుల భర్తీకి అవకాశం రావడంతో డీఎస్సీ ద్వారా ఉద్యోగం రాని నిరుద్యోగులు ఈ పోస్టుల కోసం ఎగబడుతున్నారు. ఉద్యోగం రాగానే జీతం వస్తుందన్న ధీమాతో కరస్పాండెంట్ల చుట్టూ అభ్యర్థులు ప్రదక్షిణలు చేస్తున్నారు.

పోస్టుల సంఖ్యలోనూ మాయే!

రాష్ట్ర వ్యాప్తంగా 275 ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టులను భర్తీ చేసుకునేందుకు కోర్టు అనుమతించింది. అయితే ఇందులో ఎన్ని ఖాళీలు భర్తీ చేసుకోవాలన్న విషయమై ఇప్పటి వరకు స్పష్టత లేదు. పాఠశాల విద్యాశాఖ కూడా ఆయా ఖాళీ పోస్టులు ఎన్ని అన్నది బహిరంగ పరచలేదు. దీంతో కరస్పాండెంట్లు పంపిన ప్రతిపాదనలే కీలకంగా మారుతున్నాయని చెబుతున్నారు. విద్యాశాఖ అధికారులు, విద్యార్థుల సంఖ్య , టీచర్ల అవసరాలను ప్రాతిపదికగా తీసుకోకుండా ఇష్టారాజ్యంగా ఖాళీలను చూపుతున్నారని, ఈ విషయంలో విద్యాధికారులు కూడా వారికి పూర్తిగా సహకరిస్తున్నారని ఆరోపణలున్నాయి. గతంలో మంజూరు చేసిన పోస్టులను ప్రాతిపదికగా తీసుకొని విద్యార్థుల సంఖ్యను చూడకుండా ఖాళీలకు ప్రతిపాదనలు పంపుతున్నారు. ఖాళీ పోస్టులను నోటిఫై చేసి, డీఈవో నియమించిన సెలెక్షన్ కమిటీ ద్వారా నియామకాల ప్రక్రియను పూర్తిచేయాల్సి ఉంది. అయితే ఈ కమిటీలు, రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు అన్నీ కూడా ఓ ప్రహసనంగా మారాయి. ఎంపిక ప్రక్రియ యావత్తూ ముందుగా నిర్దేశించిన స్కెచ్ ప్రకారమే జరుపుతున్నారు. మేనేజ్‌మెంట్లతో బేరం కుదుర్చుకుంటే ఉద్యోగం వచ్చినట్లేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పాఠశాల విద్యా కమిషనరేట్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఈనెల 20లోపు ఎయిడెడ్ పోస్టుల నియామకాలు పూర్తి చేయాల్సి ఉన్నా అదీ అమలు కావడం లేదు. ఎయిడెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియలో అమ్మకాల పర్వం జోరుగా సాగుతున్నా పాఠశాల విద్యాశాఖ చోద్యం చూస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు.



సదస్సులో మాట్లాడుతున్న అజయ్ జైన్

ఏడాదిలో రాష్ట్రమంతటా ఎల్‌ఈడీ వెలుగులు

- 40 లక్షల వీధి దీపాలు లక్ష్యం
- ఏపీ ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్

విశాఖపట్నం, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): ఏడాదికాలంలో రాష్ట్రమంతటా ఎల్‌ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని ఏపీ ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ పేర్కొన్నారు. 'ఇంధన పొదుపు, సంరక్షణ' అంశంపై శుక్రవారం విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల జాతీయ సదస్సులో జైన్ మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 13 వేల గ్రామాల్లో 40 లక్షల ఎల్‌ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. వీటివల్ల 444 మిలియన్ యూనిట్ల విద్యుత్ పొదుపు చేయగలుగుతామని, తద్వారా గ్రామ పంచాయతీలు పదేళ్లలో రూ.669 కోట్లు ఆదా చేస్తాయని వివరించారు. విశాఖలో 2014లో వచ్చిన హుద్‌హుద్ తుపాను వల్ల మొత్తం విద్యుత్ వ్యవస్థ నాశనమైందన్నారు. కొద్దిరోజుల్లోనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించి, సోడియం వీధి దీపాల స్థానంలో 90 వేల ఎల్‌ఈడీ దీపాలు అమర్చడంతో 40% విద్యుత్ ఆదా ద్వారా జీవీఎంసీకి రూ.4.23 కోట్ల విద్యుత్ భారం తగ్గిందని పేర్కొన్నారు. నగరం అంతా ఎల్‌ఈడీ వీధి దీపాలు వేసిన ఘనత ప్రపంచంలో ఒక్క విశాఖపట్నానికే దక్కిందని కితాబిచ్చారు. రైతులకు తొలుత రూ.3,700 కోట్ల విలువైన పంపుసెట్లు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారని, వీటివల్ల 30% విద్యుత్ ఆదా అవుతుందని, ప్రయోగాత్మకంగా తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలో ఇప్పటికే 2 వేల పంపుసెట్లు ఇచ్చామని చెప్పారు. గృహాల్లో విద్యుత్‌ను ఆదా చేసేందుకు ఎల్‌ఈడీ బల్బులతో పాటు ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భవనాలను 'స్టార్ బిల్డింగ్స్'గా మారుస్తామని ప్రకటించారు. ఇంధన పొదుపులో రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. ఈ సదస్సులో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ డైరెక్టర్ జనరల్ అభయ బాక్రే, ఏపీ ఈఆర్సీ చైర్మన్ జస్టిస్ భవానీప్రసాద్, ఈపీడీసీఎల్ సీఎండీ ఎం.ఎం.నాయక్, ఏపీ సలహాదారు రంగనాథన్, బీఈఈ సెక్రటరీ పంకజ్ కుమార్, మేఘాలయ పీఎస్ ఎం.ఎస్.రావు తదితరులు ప్రసంగించారు.

11 మంది ఏపీ అధికారుల రిలీవింగ్‌కు ఓకే

- బేవరేజెస్ కార్పొరేషన్‌లో తుది నిర్ణయం
- 21 లోపు రిలీవ్ ఉత్తర్వుల జారీ

హైదరాబాద్, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్(టీఎస్‌బీసీఎల్) నుంచి ఏపీకి పంపించే అధికారుల విషయంలో స్పష్టత వచ్చింది. 11 మంది అధికారులను తెలంగాణ నుంచి పంపించాలని తుది నిర్ణయం తీసుకున్నారు. ఉన్నతాధికారుల చేతివాటానికి చెక్ పెట్టారు. డబ్బులు ఇచ్చినవారినే పంపించడం, మిగతావారిని పంపించకపోవడం వంటి అసంబద్ధ నిర్ణయాలు తీసుకుంటే కుదరదని ఏపీ అధికారులు తేల్చి చెప్పారు. ఆంధ్ర స్థానికత ఉండి, ఏపీకి కేటాయించిన అధికారులందరినీ ఒకేసారి పంపిస్తేనే.. తీసుకుంటామని చెప్పారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం తెలంగాణ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న 14 మంది ఏపీ స్థానికత ఉన్న అధికారులను ఏపీకి తాత్కాలికంగా కేటాయించారు. కానీ... వీరిని ఇప్పటివరకు ఏపీకి పంపించలేదు. సెప్టెంబరులో రిటైర్డ్ కాబోతున్న తెలంగాణ కార్పొరేషన్‌లోని ఓ ఉన్నతాధికారి, ఎక్సైజ్ శాఖలోని మరో ఉన్నతాధికారి కలిసి వీరి వద్ద నుంచి నెల నెలా మామూళ్లు తీసుకుంటూ ఏపీకి రిలీవ్ చేయకుండా ఇక్కడే ఉంచుతున్నారు. ఇక, ఏపీలో రిటైర్మెంట్ వయసును 60 ఏళ్లకు పెంచడంతో కొంత మంది ఈ ఇద్దరు ఉన్నతాధికారులను కలిసి తమను రిలీవ్ చేయాలంటూ కోరారు. అయితే, వీరు ఒక్కొక్కరి నుంచి రూ.రెండు లక్షల చొప్పున వసూలు చేసి రిలీవ్ చేయడానికి అంగీకరించారు. 14 మందిలో ఆరుగురిని రిలీవ్ చేయాలని నిర్ణయించారు. బుధ, గురువారాల్లో రిలీవ్ ఆర్డర్లు కూడా ఇచ్చారు. ఇంతలో ఈ విషయాన్ని 'ముడుపులు ఇచ్చిన వారికే రిలీవ్ ఆర్డర్లు' శీర్షికన ఆంధ్రజ్యోతి కథనాన్ని ప్రచురించింది. దీంతో ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ, అక్కడి ఉద్యోగ సంఘాల నేతలు అప్రమత్తమయ్యారు. తమ రాష్ట్రానికి రావాల్సిన అధికారులందరినీ పంపించాలని, ఎవరి వద్ద ముడుపులు తీసుకున్నా ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వెంకటేశ్వరరావు, తెలంగాణ కార్పొరేషన్ ఇన్‌చార్జి ఎండీ ఆర్వీ చంద్రవదన్ శుక్రవారం నాంపల్లిలోని అబ్కారీ భవన్‌లో భేటీ అయ్యారు. ఏపీకి అధికారుల రిలీవింగ్‌పై చర్చించారు. ఒక దశలో ముడుపులు తీసుకున్న తెలంగాణ అధికారులు తీవ్రంగా విభేదించినట్లు సమాచారం. తాము ఇష్టమున్నవారినే రిలీవ్ చేస్తామని, ఎవరు ఏం చేస్తారో చేసుకోండంటూ ఓ ఉన్నతాధికారి హూంకరించారు. దీంతో ఏపీ ఎండీ వెంకటేశ్వరరావు తీవ్ర అభ్యంతరం చెప్పారు. ఇష్టానుసారంగా రిలీవ్ చేస్తామంటే కుదరదని, ఇది పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జరుగుతున్న ప్రక్రియ అని స్పష్టం చేశారు. దీంతో తెలంగాణ అధికారులు వెనక్కి తగ్గారు. దరఖాస్తు చేసుకుని, ఏపీ స్థానికత ఉన్న 14 మందిలో 11 మంది అధికారులను రిలీవ్ చేయడానికి అంగీకరించారు. వీరికి ఈ నెల 21(సోమవారం) లోపు రిలీవ్ ఆర్డర్లు ఇస్తామని స్పష్టం చేశారు. అయితే... మిగతా ముగ్గురు అధికారులు శరణ్ కుమార్(కరీంనగర్ మద్యం డిపో మేనేజర్), బి. శ్రీనివాస్(అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్), మాలతి(అసిస్టెంట్ మేనేజర్)ల విషయంలో మాత్రం ఎలాంటి నిర్ణయాన్నీ తీసుకోలేదు.

ఏపీకి రిలీవ్ చేసిన 11 మంది అధికారులు వీరే

సీహెచ్ వెంకటేశ్వరరావు(చీఫ్ మేనేజర్), ఆర్ఎస్‌వీ బద్రినాథ్(చీఫ్ మేనేజర్), పి. వెంకటేశ్వరరావు(చీఫ్ మేనేజర్), డి. ఆనంద్(అసిస్టెంట్ మేనేజర్), ఎం. శ్రీనివాసులురెడ్డి(అసిస్టెంట్ మేనేజర్), ఏవీకే ప్రసాద్(అసిస్టెంట్ మేనేజర్), ఎం. శ్రీనివాసరావు(అకౌంట్ ఆఫీసర్), ఎస్. తిలక్ శ్రీనివాసరావు(అకౌంట్ ఆఫీసర్), బి. శ్రీనివాస్(స్టోర్స్ ఆఫీసర్), జె. సుబ్బారావు(అసిస్టెంట్ స్టోర్స్ ఆఫీసర్), పద్మిని(డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్).

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

ఏపీలో స్వచ్ఛ పాలన

- అవినీతికి అడ్డుకట్ట వేశాం
- ఎన్‌సీఏఈఆర్-2017 సర్వేలో 19వ ర్యాంకు
- కొత్త మద్యం, ఇసుక పాలసీలపై ప్రజల్లో సంతృప్తి
- ఉద్యోగాల కల్పనలో ముందడుగు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వెల్లడి
- అభివృద్ధి నిరోధకుడని జగన్‌పై విమర్శ



అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్వచ్ఛ పాలనకు బాటలు వేశామని, అవినీతి గణనీయంగా తగ్గిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చెరుకూరి కుటుంబరావు అన్నారు. ఎన్‌సీఏఈఆర్-2017 సర్వేలో దేశంలో ఏపీ 19వ స్థానంలో నిలవడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. శుక్రవారం ఆయన సచివాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక '1100'(టోల్‌ఫ్రీ నంబర్) ద్వారా ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో రాష్ట్రంలో అవినీతికి అడ్డుకట్ట పడిందన్నారు. వచ్చే ఏడాది ఆ ర్యాంకు మరింత తగ్గి 24వ స్థానానికి ఏపీ వచ్చే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తులో 1100కు వచ్చే ఫిర్యాదుల సమస్యల పరిష్కారానికి గడువు విధిస్తామని, పరిష్కరించని అధికారులకు జరిమానా విధిస్తామని ఆయన చెప్పారు. 2016లో వెల్లడించిన సర్వేలో రాష్ట్రం 3వ స్థానంలో నిలిచిందన్నారు. అది కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోని 12 నెలలు, టీడీపీ ప్రభుత్వ పాలనలోని 4-5 నెలల కాలానికి వచ్చిన ర్యాంకు అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవినీతి కారణంగానే మూడో స్థానం వచ్చిందని చెప్పారు. ఈ విషయం పట్టించుకోకుండా కేవలం అవినీతిలో ఏపీకి 3వ స్థానం వచ్చిందంటూ ప్రతిపక్షనేత జగన్, పీఏసీ చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రభుత్వంపై ఆరోపణలు చేశారన్నారు. మరి ఈ ఏడాది రాష్ట్రానికి 19వ స్థానం వస్తే వైసీపీ నేతలు ఎందుకు స్పందించడంలేదని ఆయన ప్రశ్నించారు. అవినీతిలో ఆయా రాష్ట్రాల నేతలపై ఉన్న కేసులు, పాలనలో అవినీతి తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ర్యాంకులు కేటాయిస్తారని కుటుంబరావు వివరించారు. 2017లో 19వ స్థానం కన్నా ఏపీకి తక్కువ స్థానం వచ్చి ఉండేదని, అయితే జగన్‌పై ఉన్న కేసులతో పాటు రాష్ట్రంలో అమలవుతున్న పలు ప్రాజెక్టులపై వైసీపీ నేతలు లేఖలు రాయడం, కేసులు వేయడం వల్లే స్థానం పెరిగిందన్నారు. ఆర్థిక ఉగ్రవాదానికి అంబాసిడర్‌గా జగన్ ఉంటే.. అభివృద్ధికి అంబాసిడర్‌గా సీఎం చంద్రబాబునాయుడు ఉన్నారని, ఈ విషయం జాతీయ మీడియాతోపాటు కేంద్రం కూడా గ్రహించినట్లు ఆయన వ్యాఖ్యానించారు. చిత్తూరు జిల్లాలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ పరిశ్రమల ద్వారా ఎంతో మంది ఉపాధి, ఉద్యోగాలు పొందారన్నారు. చిత్తూరు జిల్లాల్లోని మొబైల్ కంపెనీల్లో రోజా, చెవిరెడ్డి భాస్కరరెడ్డి సిఫారసు చేసిన వాళ్లకు ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చిన మాట వాస్తవమా.. కాదా? అన్నారు.


మద్యం విధానంపై..

మద్యం పాలసీపై 1100 ద్వారా ప్రజాభిప్రాయం సేకరించామని కుటుంబరావు తెలిపారు. 4,76,569 మందికి ఫోన్ చేయగా 2,78,122 మందిని సంప్రదించామన్నారు. వీరిలో 89.4% మంది మద్యం పాలసీపై తీసుకుంటున్న చర్యలపట్ల సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. కడప, కర్నూలు, తూర్పుగోదావరి, అనంతపురం, గుంటూరు జిల్లాల్లో మద్యం పాలసీపై పూర్తి స్థాయి చర్యలు తీసుకుని ఉంటే ప్రజల సంతృప్తి శాతం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. వచ్చే వారం ఈ శాతం మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. మద్యం నూతన విధానం బాగుందని 49%, పర్వాలేదని 11% ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారన్నారు. బెల్ట్‌షాపుల నియంత్రణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని 36%, పర్వాలేదని 8%, ఇంకా గట్టిగా చర్యలు తీసుకోవాలని 52% మంది అభిప్రాయపడ్డారన్నారు. మద్యపానంపై ఏవైనా సూచనలు చేస్తారా?.. అని అంటే ఢిల్లీలో మాదిరిగా ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేయాలని 21%, బెల్ట్ షాపులు ఎత్తివేయాలని 54%, మద్యం దుకాణాల సంఖ్య తగ్గించాలని 14 శాతం మంది తెలిపారన్నారు.

ఇసుకపాలసీపై..

ప్రభుత్వం అమలు చేస్తున్న ఇసుక పాలసీపై 81% ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు కుటుంబరావు తెలిపారు. గతవారం ఇది 58 శాతంగానే ఉన్నట్లు గుర్తు చేశారు. ఇసుక పాలసీపై 6,61,325 మందికి ఫోన్ చేయగా, 2,58,474 మంది స్పందించినట్లు కుటుంబరావు వివరించారు. ఇసుక ధర అందుబాటులో ఉందని 53%, అందుబాటులో లేదని 43% మంది అభిప్రాయపడ్డారని ఆయన చెప్పారు. ఇసుక ధరల నియంత్రణకు జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయడంపై 84% మంది సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. ఇసుకధరలు తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై 73% మంది సంతృప్తి వ్యక్తం చేసినట్లు వివరించారు.

ఎయిమ్స్ టెండర్లు ఖరారు



- 600కోట్లతో భవనాల నిర్మాణం: కామినేని

మంగళగిరి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎయిమ్స్ ఆస్పత్రి నిర్మాణానికి సంబంధించి రెండు విభాగాలకు కేంద్ర ప్రభుత్వం టెండర్లను ఖరారు చేసిందని మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. మరో పది, పదిహేను రోజుల్లో ఈ పనులు ప్రారంభమవుతాయన్నారు. మంగళగిరి ఐటీ పార్కులోని ఏపీఎంఎస్ఐడీసీ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. రూ.1680కోట్ల వ్యయంతో మంగళగిరి వద్ద చేపట్టనున్న ఈ ఆస్పత్రి పనులకు సంబంధించి ప్రహరీ నిర్మాణం పూర్తయిందన్నారు.

'సమైక్య' లీవుకు సర్కారు పచ్చజెండా


- ఆర్టీసీ కార్మికులకు సీఎం మరో వరం

అమరావతి/విజయవాడ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): సమైక్యాంధ్ర ఉద్యమానికి ఊపిరులూదిన ఆర్టీసీ కార్మికులకు సీఎం చంద్రబాబు తీపి కబురు అందించారు. పది రోజుల క్రితమే 60 ఏళ్ల పదవీ విరమణకు సమ్మతించి జీవో ఇచ్చిన ప్రభుత్వం, సమైక్యాంధ్ర ఉద్యమం సందర్భంగా ఆర్టీసీ కార్మికులు పాల్గొన్న 60 రోజుల సమ్మె కాలాన్ని స్పెషల్ క్యాజువల్ లీవ్‌గా ప్రకటిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజను నిరసిస్తూ 2013 ఆగస్టులో ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగారు. 60 రోజుల పాటు జరిగిన ఈ సమ్మె కాలాన్ని స్పెషల్ లీవ్‌గా పరిగణిస్తూ ప్రభుత్వ ఉద్యోగులకు అనుమతిచ్చినట్లుగానే తమకూ ఇవ్వాలని ఎన్ఎంయూ సీఎం చంద్రబాబును కోరింది.

కారుణ్య నియామకాలపై ఉత్తర్వులు

అమరావతి/కాకినాడ, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): కారుణ్య నియామకాల్లో ఉద్యోగం పొందడానికి ఇంటర్ విద్యార్హత ఉన్నా సరిపోతుందని పేర్కొంటూ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఇప్పటి వరకూ డిగ్రీ చదవనిదే కారుణ్య నియామకానికి అర్హులయ్యేవారు కాదు. దీంతో ఆధారం కోల్పోయిన పలు కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిలో ఉండేవి. అయితే సీఎం చంద్రబాబుదీనిపై సానుకూల నిర్ణయం తీసుకున్నారు.

సీఎంకి రుణపడి ఉంటారు: బొప్పరాజు



రాష్ట్రంలో లక్ష మంది ఉద్యోగులు సీఎం చంద్రబాబుకు జీవితకాలం రుణపడి ఉంటారని ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు అన్నారు. కాకినాడలో శుక్రవారం మీడియాతో మాట్లాడారు. కారుణ్య నియామకాలకు సంబంధించిన ఫైలుపై సంతకం చేసిన చంద్రబాబు కు రాష్ట్రంలోని ఉద్యోగ సంఘాలు కృతజ్ఞతలు తెలుపుతాయని చెప్పారు. విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు చెందిన పిల్లలకు ఇంటర్ అర్హతతో కారుణ్య నియామకం కింద ఖాళీలు భర్తీ చేసే ఫైలుపై సీఎం సంతకం చేయడంపై ఆయా కుటుంబాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకూ 1నే జీతాలు

అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): శాశ్వత ఉద్యోగుల తరహాలోనే అవుట్ సోర్సింగ్ సిబ్బందికీ 1వ తేదీనే జీత, భత్యాలు చెల్లించాలని ఏపీ ట్రాన్స్‌కో నిర్ణయించింది. ఈ మేరకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అవుట్ సోర్సింగ్ సిబ్బంది హాజరుపట్టీని ప్రతినెలా 21 నాటికే కాంట్రాక్టు సంస్థ పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

కాంట్రాక్టు సేవల పొడిగింపు

అమరావతి, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను మరో ఏడాది పాటు పొడిగిస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గత నెలాఖరుతో సర్వీసు ఒప్పందాలు పూర్తయిన కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను... ఈనెల 1 నుంచి 2018 జూలై 31 వరకు కొనసాగిస్తారు.

గుంటూరులో.. కల్తీ పచ్చళ్ల కంపెనీపై దాడులు



పచ్చళ్లు పరిశీలిస్తున్న విజిలెన్స్ ఎస్పీ

- బూజుపట్టిన 50 టన్నుల పచ్చళ్లు సీజ్

గుంటూరు, ఆగస్టు 18(ఆంధ్రజ్యోతి): గుంటూరు కేంద్రంగా పెద్ద ఎత్తున కల్తీ పచ్చళ్లు, శీతల పానీయాలు తయారు చేస్తున్న కంపెనీని విజిలెన్స్ అధికారులు గుర్తించారు. 'ఆంధ్రజ్యోతి' గురువారం 'పచ్చడి నిగ-దగా' శీర్షికతో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీంతో కల్తీ పచ్చళ్ల కేంద్రాలపై విజిలెన్స్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ క్రమంలో గుంటూరు-మంగళగిరి రోడ్డులోని ఆటోనగర్‌లో శ్రీనివాస కాలనీలో కేదార్ పచ్చళ్లు, శీతల పానీయాల తయారీ కేంద్రం నిర్వాహకుడు ఆటోనగర్‌లో రోడ్డు పక్కన 9 డ్రమ్ముల్లోని సుమారు 2 వేల కిలోల కల్తీ పచ్చళ్లను పారపోశారు. ప్రత్యేక ఆటోలో డ్రమ్ముల్లో వీటిని తరలించారు. ఈ విషయంపై ఉప్పందిన విజిలెన్స్ అధికారులు ఆ ఆటోను అనుసరించి కేదార్ పచ్చళ్ల కేంద్రంపై ఎస్పీ శోభా మంజరి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి దాడులు చేశారు. కేంద్రంలో గోంగూర, నిమ్మ, దబ్బ, మామిడి, క్యాబేజీ, క్యారెట్, మునగ ఇతర అన్ని రకాల పచ్చళ్లను ఆమె పరిశీలించారు. నాణ్యత లోపించిన, బూజుపట్టిన 50 టన్నుల పచ్చళ్లను స్వాధీనం చేసుకున్నారు.


ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

టైటాన్స్ X యూ ముంబా రాత్రి 8.గం

యోధా X హరియాణా రాత్రి 9.గం

ఇంగ్లండ్ X వెస్టిండీస్
తొలి టెస్ట్ (డే/ నైట్)
మూడో రోజు
సా.6.30 నుంచి

బాలీవుడ్‌లోకి యువీ?


షారుక్


యువరాజ్

ముంబై: స్టైలిష్ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పనున్నాడా? ఇటీవల శ్రీలంకతో వన్డే సిరీస్‌కు టీమిండియాకు ఎంపికకాని యువీ ఆ దిశగా ఆలోచిస్తున్నాడా? రిటైర్మెంట్ అనంతరం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వాలనుకుంటున్నాడా..? అన్న సందేహాలకు ఓ సంఘటన బలం చేకూరుస్తోంది. ఈ మధ్య యువీ బంద్రా సబర్బ్‌లో కనిపించాడు. అదీ.. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుక్ ఖాన్ ఇల్లు 'మన్నత్'లోకి వెళుతూ! దాంతో అనేక సందేహాలు నెలకొన్నాయి. యువరాజ్‌తోపాటు సురేశ్ రైనా ఫిట్‌నెస్ టెస్ట్‌లో విఫలం కావడంతో లంకతో వన్డే సిరీస్‌కు భారత్ జట్టుకు ఎంపిక కాలేదు. ఈ నేపథ్యంలో ఇక క్రికెట్‌కు బై చెప్పేసి.. బాలీవుడ్‌లో ప్రవేశిస్తే ఎలా ఉంటుందని యువరాజ్ ఆలోచిస్తున్నాడని, దానిపై చర్చించేందుకే షారుక్‌ను కలిశాడన్న వార్తలు వెల్లువెత్తుతున్నాయి.



వన్డేలకు రెడీ..!

● నెట్స్‌లో చెమటోడ్చిన కోహ్లీసేన ● శ్రీలంకతో రేపు తొలి వన్డే

దంబుల్లా: శ్రీలంకపై టెస్టు సిరీస్ విజయం అనంతరం లభించిన కాస్త విరామంతో రిఫ్రెష్ అయిన టీమిండియా మళ్లీ ఆటపై దృష్టిపెట్టింది. మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తర్వాత భారత ఆటగాళ్లు లంకలోని బీచ్‌ల్లో, రిసార్టుల్లో సేదదీరారు. ఇప్పుడు మళ్లీ వన్డే సమరానికి సమయం ఆసన్నమవడంతో ప్రాక్టీస్ మొదలుపెట్టారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగే తొలి వన్డే కోసం కోహ్లీసేన గురువారమే దంబుల్లా చేరుకుంది. టెస్టు సిరీస్‌ను 3-0తో గెలిచి జోరుమీదున్న భారత్ వన్డేల్లోనూ అదరిపోయే ప్రదర్శన చేయాలని పట్టుదలగా ఉంది. శుక్రవారం జరిగిన నెట్ ప్రాక్టీస్ సెషన్‌లో టీమిండియా క్రికెటర్లు చెమటోడ్చారు. తొలుత వామప్స్, కొద్దిసేపు ఫుట్‌బాల్ ప్రాక్టీస్ చేశారు. ఆ తర్వాత నెట్స్‌లో సాధన చేశారు. ఓపెనర్లు శిఖర్ ధవన్, రోహిత్


ప్రాక్టీస్‌లో భారత ఆటగాళ్లు

శర్మ చాలాసేపు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశారు. టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు చేసి ధవన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. మరోవైపు టెస్టుల్లో బెంచ్‌కే పరిమితమైన రోహిత్.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో సత్తా చాటేందుకు రెడీ అవుతున్నాడు. కెప్టెన్ కోహ్లీ కూడా నెట్స్‌లో తీవ్రంగా శ్రమించాడు. లోకల్ నెట్ బౌలర్లు, భారత బౌలర్ల బౌలింగ్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఇక వన్డేల్లో మాత్రమే కొనసాగుతున్న మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ కూడా జట్టుతో కలిశాడు. శుక్రవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లోనూ పాల్గొన్నాడు. 2019 వన్డే వరల్డ్‌కప్‌ను దృష్టిలో ఉంచుకొని ధోనీపై ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలనే డిమాండ్లు ఎక్కువైన నేపథ్యంలో అతడు తనను తాను నిరూపించుకోవాల్సిన సమయమిది. ఈ నేపథ్యంలో మహీ చాలాసేపు బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. పేసర్లు జస్‌ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా కోచ్ రవిశాస్త్రి పర్యవేక్షణలో ప్రత్యేకంగా సాధన చేశారు. ఈ సమయంలో రవి వారికి సలహాలు ఇస్తూ కనిపించాడు. బౌలింగ్ ప్రాక్టీస్ అనంతరం హార్దిక్ బ్యాటింగ్‌పై దృష్టి సారించాడు. కేఎల్ రాహుల్, రహానె కూడా నెట్స్‌లో చెమటోడ్చారు. బ్యాటింగ్ సెషన్ అనంతరం కోహ్లీ, ధోనీ సరదాగా మాట్లాడుకుంటూ కనిపించారు.

జోరుమీదున్న భారత్: ఇటీవల అన్ని విభాగాల్లోనూ అదరగొడుతున్న టీమిండియాకు వన్డేల్లోనూ మెరుగైన రికార్డు ఉంది. కొద్దిరోజుల క్రితం వెస్టిండీస్‌లో పర్యటించిన కోహ్లీసేన ఐదు వన్డేల సిరీస్‌ను 3-1తో దక్కించుకుంది. వర్షం కారణంగా ఒక మ్యాచ్ రద్దయింది. చాంపియన్స్ ట్రోఫీలోనూ రన్నరప్‌గా నిలిచింది. కాగా.. భారత్ వరుస విజయాలతో జోరుమీదుంటే.. ఆతిథ్య శ్రీలంక మాత్రం తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటోంది. టెస్టు సిరీస్‌లో భారత్ చేతిలో క్లీన్ స్వీప్‌నకు గురైన ఆ జట్టు ఆత్మవిశ్వాసం కోల్పోయింది. అలాగే అంతకు ముందు స్వదేశంలో పసికూన జింబాబ్వేతో ఐదు వన్డేల సిరీస్‌ను 2-3తో కోల్పోయి విమర్శల పాలైంది. ఈ నేపథ్యంలో వన్డే సిరీస్‌లో పటిష్ట భారత్‌కు ఏ మేరకు పోటీ ఇస్తుందో వేచిచూడాలి.

గత మూడు సిరీస్‌లూ భారత్‌వే..

దశాబ్దం క్రితం శ్రీలంకలో భారత వన్డే రికార్డు గొప్పగా ఏమీ లేదు. కానీ.. ధోనీ కెప్టెన్సీ చేపట్టిన తర్వాత లంకలో మూడు వన్డే సిరీస్‌లు ఆడిన భారత్ మూడింట్లోనూ విజయాలు సాధించింది. మొత్తంగా 1985 నుంచి ఇప్పటివరకూ భారత్-శ్రీలంక జట్ల మధ్య 26 ద్వైపాక్షిక వన్డేలు జరిగాయి. అందులో భారత్ 13 మ్యాచ్‌ల్లో విజయం సాధించగా శ్రీలంక 10 వన్డేలు నెగ్గింది. మూడు మ్యాచ్‌ల్లో ఫలితం తేలలేదు. ఇరు జట్ల మధ్య శ్రీలంకలో ఏడు సిరీస్‌లు జరిగితే మూడింట్లో భారత్ గెలిచింది. రెండు సిరీస్‌లు శ్రీలంక సొంతమయ్యాయి. ఒకటి డ్రా కాగా.. ఒక సిరీస్ వర్షార్పణమైంది. చివరిసారిగా భారత్ 2012లో శ్రీలంకలో ద్వైపాక్షిక వన్డే సిరీస్ ఆడింది. ధోనీ కెప్టెన్సీలోని టీమిండియా ఐదు వన్డేల సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకుంది.

అదే కుర్చీ.. అదే వ్యక్తి..!



ముంబై: వైరు కుర్చీ అది..! అందులో విక్టరీ సింబల్ చూపుతూ టీమిండియా కెప్టెన్ కోహ్లీ..! పక్కనే అతడి క్రికెట్ కిట్..! ఇంతకీ ఈ ఫొటో ప్రత్యేకత ఏమిటనుకుంటున్నారా..? దీనిగురించి తెలుసుకోవాలంటే తొమ్మిదేళ్ల ఫ్లాష్‌బ్యాక్‌లోకెళ్లాలి. అది 2008 ఆగస్టు 18. దంబుల్లా స్టేడియం. శ్రీలంకతో మ్యాచ్‌తో కోహ్లీ వన్డే అరంగేట్రం చేశాడు. ఇకపోతే.. ఆదివారం ఇదే దంబుల్లా వేదికగా లంకతో టీమిండియా ఐదు వన్డేల సిరీస్‌ను ప్రారంభించనుంది. అప్పట్లో కూర్చున్న కుర్చీలోనే ఇప్పుడూ కోహ్లీ ఆసీనుడయ్యాడు. ఇదన్నమాట ఆ ఫొటో సంగతి! ఈ ఫొటోను బీసీసీఐ శుక్రవారం విడుదలజేసింది. 'కొన్ని సంఘటనలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. లెజెండ్స్ మాత్రమే పైపైకి ఎదుగుతారు. 2008లో సరిగ్గా ఇదే రోజు తన వన్డే కెరీర్ ప్రారంభం సమయంలో కోహ్లీ ఇదే చైర్‌లో కూర్చున్నాడ'ని బీసీసీఐ ట్వీట్ చేసింది.

ఆనంద్ పేలవ ప్రదర్శన



సెయింట్ లూయిస్: భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్ సెయింట్ లూయిస్ బ్లిట్జ్ టోర్నమెంట్‌లో పేలవ ప్రదర్శన చేస్తున్నాడు. ర్యాపిడ్ చెస్‌లో ఎనిమిదో స్థానంతో సరిపెట్టిన ఆనంద్.. బ్లిట్జ్‌లోనూ నిరాశపరిచాడు. 18 రౌండ్ల టోర్నీలో భాగంగా శుక్రవారం జరిగిన తొమ్మిది రౌండ్ల నుంచి అతను 3.5 పాయింట్లు మాత్రమే సాధించాడు. ఏడు గేమ్‌లను డ్రా చేసుకున్న భారత ప్లేయర్.. ఐదో రౌండ్‌లో లెవోన్ అరోనియన్, 9వ రౌండ్‌లో సెర్గీ కర్జాకిన్ చేతిలో ఓడిపోయాడు.

హారికకు తొలి ఓటమి



అబుదాబి: అబుదాబి అంతర్జాతీయ చెస్ ఫెస్టివల్లో భారత గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారికకు తొలి ఓటమి ఎదురైంది. శుక్రవారం జరిగిన నాలుగో రౌండ్‌లో నల్లపావులతో ఆడిన హారిక 69 ఎత్తుల్లో డ్యానియల్ డెక్ బోగా (రుమేనియా) చేతిలో పరాజయం పాలైంది. మరో ఐదు రౌండ్లు మిగిలున్న ఈ టోర్నీలో హారిక 2.5 పాయింట్లతో 3వ స్థానంలో కొనసాగుతోంది. తదుపరి ఐదో రౌండ్‌లో సహచర క్రీడాకారిణి ఇషా కర్వాడేతో హారిక తలపడనుంది.

సెమీస్‌లో సానియా జోడీ

కొలంబో: సిన్సినాటి మాస్టర్స్ టోర్నీ మహిళల డబుల్స్‌లో భారత ఏస్ క్రీడాకారిణి సానియా మీర్జా-షువాయ్ పెంగ్ (చైనా) జోడీ సెమీస్‌లో ప్రవేశించింది. క్వార్టర్స్‌లో నాలుగో సీడ్ సానియా-పెంగ్ జోడీ 6-3, 6-7 (1), 10-3తో కమెలియా బెగూ-రలూకా ఒలారు (రుమేనియా) ద్వయంపై నెగ్గింది. ఇక పురుషుల డబుల్స్ రెండో రౌండ్‌లో ఏడో సీడ్ రోహన్ బోపన్న-ఇవాన్ డోడిగ్ (క్రొయేషియా) జోడీ 5-7, 7-5, 10-8తో క్యాబెల్ (కొలంబియా)-ఫోగ్నిని (ఇటలీ) ద్వయంపై గెలిచి.. క్వార్టర్స్‌కు చేరింది.

తిమ్మప్ప ట్రోఫీ విజేత ఆంధ్ర



హైదరాబాద్, ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి : డా.కె.తిమ్మప్ప ట్రోఫీని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జట్టు గెలుచుకుం ది. బెంగళూరులో శుక్రవారం ముగిసిన ఫైనల్లో ఏసీఏ తొలి ఇన్నింగ్స్ ఆధారంగా ట్రోఫీ చేజిక్కించుకుంది. ఫైనల్లో ప్రత్యర్థి గుజరాత్‌ను మొదటి ఇన్నింగ్స్‌లో 365 పరుగులకే ఆంధ్ర పరిమితం చేసింది. జవాబుగా తొలి ఇన్నింగ్స్‌లో 526/8 స్కోరు సాధించింది. ట్రోఫీతోపాటు లక్ష ప్రైజ్‌మనీగా అందుకుంది. తమ ఏసీఏ చరిత్రలో తొలిసారి ఆలిండియా టైటిల్ సాధించిన జట్టును అసోసియేషన్ అధ్యక్షుడు గోకరాజు రంగరాజు, గౌరవ ప్రధానకార్యదర్శి సీహెచ్. అనిల్‌కుమార్ అభినందించారు.

లంక క్రికెటర్లకు బిస్కెట్లు నిషేధం !

కొలంబో: శ్రీలంక క్రికెటర్లు డ్రెస్సింగ్‌రూమ్‌లో బిస్కెట్లు తినడాన్ని నిషేధించారు. ఈ విషయాన్ని జట్టు మేనేజర్ అసాంక గురుసిన్హా వెల్లడించాడు. ఈ నిషేధంపై గుర్రుగా ఉన్న లంక ఆటగాళ్లు గురుసిన్హాతో వాగ్వాదానికి దిగారని, దాంతో కినుక వహించిన అతడు తన పదవికి రాజీనామా చేశాడని వార్తలు వెలువడ్డాయి. ఈనేపథ్యంలో గురుసిన్హా స్పందించాడు. 'మ్యాచ్ రోజుల్లో క్రికెటర్లు ఎలాంటి ఆహారం తీసుకోవాలో మా ఫిజియో, ట్రైనర్ నిర్ణయిస్తారు. వారి సూచన మేరకు డ్రెస్సింగ్‌రూమ్‌లో బిస్కెట్లను నిషేధించారు. ఇటీవల డ్రెస్సింగ్ రూమ్‌లో బిస్కెట్లను గమనించి వాటిని తీసివేయాలని కేటరింగ్ సిబ్బందికి చెప్పాను. ఈ విషయంలో ఏ ఒక్క ఆటగాడు లేదా సహాయ సిబ్బందితో వాగ్వాదం జరగలేదు. నిజం చెప్పాలంటే డ్రెస్సింగ్‌రూమ్‌లో బిస్కెట్లు ఉన్న విషయం క్రికెటర్లకు తెలియదు' అని గురుసిన్హా వివరించాడు. తాను రాజీనామా చేశానని వచ్చిన వార్తలనూ ఖండించాడు.

కోహ్లీ 'టాప్' పదిలం

● ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్

దుబాయ్: ఐసీసీ వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ విరాట్ కోహ్లీ హవా కొనసాగుతోంది. శుక్రవారం ప్రకటించిన తాజా ర్యాంకింగ్స్‌లో కోహ్లీ 873 రేటింగ్ పాయింట్లతో నెంబర్‌వన్ ర్యాంక్ పదిలం చేసుకున్నాడు. ఇక టీమ్ ర్యాంకింగ్స్‌లో భారత్ మూడో స్థానంలో ఉంది. కాగా, ఎనిమిదో ర్యాంక్‌లో ఉన్న శ్రీలంక 2019 వరల్డ్ కప్‌కు నేరుగా అర్హత సాధించాలంటే భారత్‌తో సిరీస్‌లో కనీసం మూడు వన్డేలు గెలిస్తేనే ఆ స్థానం పదిలంగా ఉంటుంది. టాప్-8 దేశాలకు ప్రపంచ కప్‌లో డైరెక్ట్ ఎంట్రీ లభిస్తుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 30ని ఐసీసీ కటాఫ్ తేదీగా నిర్ణయించింది.

ఫాల్క్‌నర్‌కు పిలుపు

భారత టూర్‌కు ఆసీస్ జట్టు ఎంపిక


జేమ్స్ ఫాల్క్‌నర్

మెల్‌బోర్న్: పేస్ ద్వయం జేమ్స్ ఫాల్క్‌నర్, నాథన్ కల్టర్‌నైల్ ఆస్ట్రేలియా జట్టులో రీ ఎంట్రీ ఇచ్చారు. భారత్‌తో ఐదు వన్డేల సిరీస్‌కు ఈ ఇద్దరూ ఎంపికయ్యారు. పాదం గాయం కారణంగా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ ఈ టూర్ నుంచి వైదొలిగాడు. వచ్చే నెలలో భారత పర్యటనలో భాగంగా ఆసీస్ ఐదు వన్డేలు, మూడు టీ-20లు ఆడనుంది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 13 వరకు జరిగే ఈ టూర్ కోసం ఆసీస్ శుక్రవారం తమ జట్లను ప్రకటించింది. 'ఫాల్క్‌నర్, కల్టర్‌నైల్‌లను వన్డే జట్టులోకి తీసుకున్నాం. ఆల్‌రౌండర్లు ఆస్టన్ అగర్, హిల్టన్ కార్ట్‌రైట్ కూడా జట్టుకు ఎంపికయ్యార'ని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రకటించింది. శ్రీలంకతో టీ-20 సిరీస్‌కు దూరమైన సారథి స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్ భారత్‌తో సిరీస్‌లో పొట్టి ఫార్మాట్‌లో బరిలోకి దిగనున్నారు. చెన్నై, బెంగళూరు, నాగ్‌పూర్, ఇండోర్, కోల్‌కతాలో ఐదు వన్డేలు, హైదరాబాద్, రాంచీ, గువహటిలో మూడు టీ-20లు జరగనున్నాయి.


సారథి స్టీవ్ స్మిత్

వన్డే జట్టు: స్టీవ్ స్మిత్ (కెప్టెన్), వార్నర్, అగర్, కార్ట్‌రైట్, కల్టర్‌నైల్, పాట్ కమ్మిన్స్, ఫాల్క్‌నర్, ఫించ్, హాజెల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాక్స్‌వెల్, స్టొయినిస్, వేడ్, ఆడమ్ జంపా.

టీ-20 జట్టు: స్మిత్ (కెప్టెన్), వార్నర్ (వైస్-కెప్టెన్), బెహ్రెండార్ఫ్, డాన్ క్రిస్టియన్, కల్టర్‌నైల్, కమ్మిన్స్, ఫించ్, హెడ్, హెన్రిక్స్, మాక్స్‌వెల్, టిమ్ పైన్, కేన్ రిచర్డ్‌సన్, ఆడమ్ జంపా.


ముంబై-యూపీ మ్యాచ్ దృశ్యం

యోధాకు ముంబా షాక్

● బుల్స్‌పై జైపూర్ గెలుపు

లఖ్‌నవ్: ప్రొ కబడ్డీ లీగ్ ఐదో సీజన్‌లో లఖ్‌నవ్ అంచెను ఆతిథ్య యూపీ యోధా ఓటమితో ఆరంభించింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో యూపీ 34-37తో యు ముంబా చేతిలో పరాజయం పాలైంది. ఫస్టాఫ్‌ను 15-13తో ముగించి ఓ దశలో 30-26తో స్పష్టమైన ఆధిక్యంలో నిలిచిన యూపీ చివర్లో తడబాటుకు గురైంది. ఒత్తిడిలో మెరుగైన ప్రదర్శన చేసిన ముంబా అద్భుత విజయాన్ని ఖాతాలో వేసుకుంది. షబ్బీర్ బాపు (13 పాయింట్లు), కెప్టెన్ అనూప్ కుమార్ ముంబా విజయంలో కీలక పాత్ర పోషించారు. రిషాంక్ 14 పాయింట్లతో సత్తా చాటినా యోధా గట్టెక్కలేకపోయింది. రిషాంక్ రెండో నిమిషంలో సూపర్ రైడ్ చేయడంతో 4-0తో యూపీ మ్యాచ్‌లో మెరుపు ఆరంభాన్ని దక్కించుకుంది. తొమ్మిదో నిమిషంలోనే ప్రత్యర్థిని ఆలౌట్ చేసి 12-4తో తిరుగులేని ఆధిక్యం సాధించింది. అయితే, సెకండాఫ్‌లో ముంబా అసాధారణ రీతిలో పుంజుకుంది. విరామం నుంచి రాగానే యోధాను ఆలౌట్ చేసి 16-16తో స్కోరు సమం చేసింది. అదే జోరుతో 19-17తో ముందంజ వేసింది. అయినా రిషాంక్ వెంటవెంటనే టచ్ పాయింట్లు తేవడంతో యూపీ 30వ నిమిషంలో 29-26తో మళ్లీ ఆధిక్యంలోకి వచ్చింది. షబ్బీర్, అనూప్ ధాటిగా ఆడడంతో ముంబా 34వ నిమిషంలో 31-31తో మరోసారి స్కోరు సమం చేసింది. ఈ దశలో తీవ్ర ఉత్కంఠ నెలకొనగా.. మరుసటి నిమిషంలోనే ప్రత్యర్థిని రెండోసారి ఆలౌట్ చేసిన పర్యాటక జట్టు 35-31తో నిలిచింది. ఆఖర్లో యూపీ పోరాడినా ఫలితం లేకపోయింది. కాగా, మరో మ్యాచ్‌లో జైపూర్ పింక్ పాంథర్స్ 30-28తో బెంగళూరు బుల్స్‌పై ఉత్కంఠ విజయం సాధించింది.

కుక్ డబుల్ సెంచరీ


● ఇంగ్లండ్ 514/8 డిక్లేర్డ్

బర్మింగ్‌హామ్: స్టార్ ఓపెనర్ అలిస్టర్ కుక్ (407 బంతుల్లో 33 ఫోర్లతో 243) డబుల్ సెంచరీతో చెలరేగడంతో వెస్టిండీస్‌తో తొలి, డే/నైట్ టెస్టులో ఇంగ్లండ్ భారీ స్కోరు చేసింది. మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు 514/8 స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. డేవిడ్ మలాన్ (65) హాఫ్ సెంచరీతో రాణించాడు. విండీస్ బౌలర్లలో రోస్టన్ ఛేజ్ నాలుగు వికెట్లతో సత్తా చాటాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ఆరంభించిన కరీబియన్ జట్టు ఖాతా తెరవకుండానే వికెట్ కోల్పోయింది. రెండో రోజైన శుక్రవారం కడపటి సమాచారం అందే సమయానికి విండీస్ 13/1 స్కోరుతో టీ బ్రేక్‌కు వెళ్లింది. ఓపెనర్ క్రెయిగ్ బ్రాత్‌వైట్ (0) డకౌటయ్యాడు. కీరన్ పావెల్ (5 బ్యాటింగ్), కైల్ హోప్ (7) క్రీజులో ఉన్నారు.



'డాలర్ల గల్లంతు' కేసు ఉపసంహరణ


• డాలర్ శేషాద్రి, వాసుదేవన్‌లకు ఊరట



తిరుపతి, ఆగస్టు 18 (ఆంధ్రజ్యోతి): తిరుమల తిరుపతి దేవస్థానం పరిధిలో పదేళ్ల కిందట గల్లంతయిన డాలర్ల కేసును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు శుక్రవారం జీవో విడుదల చేసింది. 2007లో డాలర్ల విక్రయ కౌంటర్‌లో 300 డాలర్లు (500 గ్రాములు) గల్లంతయ్యాయి. అప్పట్లో సంచలనం సృష్టించిన ఈ ఘటనలో పలువురిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. పలువురిపై శాఖాపరమైన చర్యలతో పాటు కొందరిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగించారు. ఇదే ఘటనపై కొన్నేళ్ల అనంతరం అప్పటి ఆలయ సూపరింటెండెంట్ వాసుదేవన్, బొక్కసం ఇన్‌చార్జి డాలర్ శేషాద్రిపై కేసులు నమోదు చేశారు. దీనిపై న్యాయస్థానంలో వాజ్యాలు నడిచాయి. అయితే ఈ ఇద్దరిపై దాఖలైన కేసులను ప్రభుత్వం తాజాగా ఉపసంహరించుకుంది. దీంతో ఈ కేసు నుంచి డాలర్ శేషాద్రితో పాటు విశ్రాంత ఉద్యోగి వాసుదేవన్‌కు కూడా ఊరట లభించినట్లయింది.


అమెరికాను నడిపే సత్తా ట్రంప్‌కు లేదు

• సొంత పార్టీ సెనేటర్ ధ్వజం



వాషింగ్టన్, ఆగస్టు 18: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై సొంత పార్టీ సీనియర్లు, విపక్ష డెమోక్రాట్ నేతలు భగ్గుమంటున్నారు. జాత్యహంకారులకు మద్దతుగా ఆయన మాట్లాడారని మండిపడుతున్నారు. అమెరికాను నడిపే సత్తా ఆయనకు లేదని రిపబ్లికన్ పార్టీ సెనేటర్, శక్తిమంతమైన సెనేట్ విదేశీ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ బాబ్ కార్కర్ స్పష్టం చేశారు. దేశాన్ని నడిపే సామర్థ్యం, స్థిరత్వం ఆయనలో లోపించాయని అన్నారు. వైట్‌హౌస్‌ను సమూలంగా ప్రక్షాళన చేయకుంటే దేశం నాశనమవుతుందని హెచ్చరించారు.

విద్వేషంపై పోరుకు యాపిల్ విరాళం



శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 18: వర్జీనియాలో జరిగిన హింసతో రాజుకున్న విద్వేషాన్ని చల్లార్చేందుకు పోరాడుతున్న రెండు మానవ హక్కుల సంస్థలకు యాపిల్ కంపెనీ భారీ విరాళం ప్రకటించింది. సదరన్ పావర్టీ లా సెంటర్, యాంటీ డిఫమేషన్ లీగ్ సంస్థలకు చెరో రూ.6.4 కోట్ల చొప్పున సాయం చేయనున్నట్లు కంపెనీ సీఈవో టిమ్ కుక్ వెల్లడించారు. దీనిపై కంపెనీ ఉద్యోగులకు ఓ అంతర్గత మెమో ద్వారా తెలియజేశారు. వర్జీనియాలో జరిగిన ఘటనలో రెండు వర్గాలను తప్పుపడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ఈ మెమోలో ఆయన ఖండించారు. వారిద్దరిని పోల్చడం అమెరికన్లుగా మన ఆదర్శాలకు ప్రతికూలమని అన్నారు.





వంతెన దాటుతుండగా అది కూలిపోవడంతో వరద నీటిలోకి జారిపోతున్న కుటుంబ సభ్యులు

బతుక్కి అడుగు దూరంలో..

లాగిపారేసిన మృత్యువు

బిహార్‌లో వంతెన కూలి వరదనీటిలో కొట్టుకుపోయిన కుటుంబం

న్యూఢిల్లీ, ఆగస్టు 18: ఒకే ఒక్క అడుగు! మనుగడ-మరణం మధ్య దూరమిది!! ఆ అడుగు దాటేస్తే ఆ కుటుంబం బతికి ఉండేది. కానీ రెప్పపాటు ఆలస్యం వల్ల అడుగు దూరంలోనే మృత్యువు వారిని లాగేసింది. వంతెన దాటే ప్రయత్నంలో అది కూలిపోవడంతో ముగ్గురు వరద ఉధృతికి కొట్టుకుపోయారు. బిహార్‌లోని అరారియా జిల్లాలో ఈ విషాదం చోటుచేసుకుంది. దక్షిణ భారతం వర్షాల కోసం అలమటిస్తుండగా.. ఉత్తరభారతాన్ని వరద పోటెత్తుతోంది. బిహార్‌తో పాటు ఉత్తరప్రదేశ్, అసోం, పశ్చిమబెంగాల్ రాష్ట్రాలను వరదనీరు ముంచెత్తింది. బిహార్ అరారియా జిల్లాలో రెండు గ్రామాలను కలిపే వంతెన కూలిపోయింది. వరదనీటి ఉధృతికి అప్పటికే అది సగం కోసుకుపోయింది. గ్రామస్తులంతా దానిని దాటేసి ఓ వైపునకు చేరారు. కానీ చివరగా.. ఓ కుటుంబంలోని ముగ్గురిని దురదృష్టం వెన్నాడింది. పరుగుపరుగున వారు వంతెనను దాటుతుండగానే రెప్పపాటులో కూలిపోయింది. వరద నీటిలో వారు కొట్టుకుపోయారు. ఈ వీడియో వైరల్ అయింది. దక్షిణ బిహార్‌లో మరో వారం రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బిహార్‌లో ఇప్పటివరకు 119 మంది చనిపోగా.. 16 జిల్లాల్లో 98 లక్షల మందిపై వరద ప్రభావం పడింది. అసోంలోని ప్రసిద్ధి చెందిన కజిరంగ జాతీయ పార్కు వరదనీటిలో మునిగింది. బ్రహ్మపుత్ర నది పొంగి.. 481 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కును నీట ముంచేసింది. దీంతో 140 జంతువులు చనిపోయాయి. వీటిలో ఖడ్గమృగాలు, జింకలు, ఏనుగులున్నాయి. రాష్ట్రంలో వరదల్లో శుక్రవారం మరో 11 మంది మరణించగా.. మృతుల సంఖ్య 144కి చేరింది. ఇక యూపీ-నేపాల్ సరిహద్దుల్లోని జిల్లాల్లో ఇంకా వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. గోరఖ్‌పూర్, బలరాంపూర్, బస్తి, సిద్ధార్థనగర్, బారబంకీ, అయోధ్య లఖింపూర్, మహరాజ్‌గంజ్, గోండా సహా 22 జిల్లాలు వరద బారిన పడ్డాయి. 2వేల గ్రామాల్లో 14.5 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. సైనిక సాయం కోసం యూపీ సర్కారు అర్థించింది. పశ్చిమబెంగాల్‌లో వరద ఉధృతి తగ్గుతోంది. శుక్రవారం మరణించిన మరో ముగ్గురి కలిపి మృతుల సంఖ్య 52కి చేరింది.

వరద బాధితులు 1.6 కోట్లు

• నేపాల్‌కు మోదీ ఆపన్నహస్తం

జెనీవా: మూడు దక్షిణాసియా దేశాలు ఉపద్రవంలో చిక్కుకున్నాయి. భారత్, నేపాల్, బంగ్లాదేశ్‌ల్లో వరదలు 400 మందిని బలి తీసుకున్నాయి. 1.6 కోట్ల మంది బాధితులుగా మిగిలారని రెడ్‌క్రాస్ తెలిపింది. భారత్‌లోనే 1.1 కోట్ల మంది ప్రభావితులయ్యారని పేర్కొంది. నేపాల్‌లో వరదలు, కొండచరియలు విరిగిపడి 128 మంది మృతి చెందగా.. 33 మంది గల్లంతయ్యారు. బంగ్లాదేశ్‌లో నదులు ఉప్పొంగి 39 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. కాగా నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేబాకు భారత ప్రధాని మోదీ ఫోన్ చేసి వరద పరిస్థితిపై ఆరాతీశారు. నేపాల్‌కు సాయమందిస్తామని హామీ ఇచ్చారు.

చైల్డ్ కేర్ భత్యం 3 వేలకు పెంపు

న్యూఢిల్లీ, ఆగస్టు 18: బిడ్డల సంరక్షణ (చైల్డ్ కేర్) కోసం దివ్యాంగ ఉద్యోగినులకు ఇచ్చే భత్యాన్ని కేంద్ర ప్రభుత్వం రెట్టింపు చేసింది. ఇప్పటి వరకూ నెలకు రూ.1500లుగా ఉన్న ఈ మొత్తాన్ని రూ.3వేలకు పెంచింది. బిడ్డ పుట్టినప్పటి నుంచి రెండేళ్ల వరకూ ఈ మొత్తాన్ని అందిస్తారు. అయితే బతికి ఉన్న తొలి ఇద్దరు బిడ్డలకు మాత్రమే ఈ భత్యం ఇస్తారు. కరువు భత్యం(డీఏ) 50 శాతం పెరిగితే చైల్డ్ కేర్ అలవెన్స్ కూడా 25 శాతం పెరుగుతుందని సిబ్బంది, శిక్షణా వ్యవహారాల శాఖ(డీవోపీటీ) పేర్కొంది. ఏడో వేతన సవరణ సంఘం సిఫారసుల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్, ఇతర ప్రధాన కేంద్రాల్లో పని చేస్తున్న డెస్క్ ఆఫీసర్లకు డెస్క్ అలవెన్స్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భార్యాభర్తలు కేంద్ర ఉద్యోగులైతే ఒకరు మాత్రమే పిల్లల విద్యాభత్యాన్ని పొందుతారని డీవోపీటీ పేర్కొంది. ఈ మొత్తం నెలకు రూ.2250గా ఉంటుంది.



డాక్టర్ డేవిడ్‌రాజ్

వైద్యుడి ఉన్మాదం

జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్‌పై ఎయిడ్స్ రక్త సిరంజీతో దాడి

ప్రొద్దుటూరు, ఆగస్టు 18: కడప జిల్లా ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రిలో ఓ డాక్టర్ ఉన్మాదిగా మారాడు. విధులు సక్రమంగా నిర్వహించాలని చెప్పినందుకు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై ఎయిడ్స్ రోగి నుంచి తీసిన రక్తపు సిరంజీతో ఆర్థో వైద్యుడు డాక్టర్ డేవిడ్‌రాజ్ దాడి చేశాడు. శుక్రవారం ఉదయం చోటుచేసుకున్న ఈ ఘటనతో ఆస్పత్రి సిబ్బంది భీతిల్లిపోయారు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళ్తే... డాక్టర్ డేవిడ్‌రాజ్ 2014 చివర్లో ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రికి ఆర్థో వైద్యునిగా వచ్చారు. ఆ విభాగంలో ఇద్దరు వైద్యులు ఉన్నారు. ఇటీవల ఓ రోగికి డేవిడ్‌రాజ్ ఆపరేషన్ చేశారు. ఆయనకు తెలియకుండానే ఆ రోగి ఆస్పత్రి నుంచి వెళ్లిపోయాడు. మరోవైపు... ఆర్థోకు సంబంధించి ఎవరినీ ఆస్పత్రిలో చేర్చుకోవద్దని చెప్పినా గురువారం రాత్రి డ్యూటీ డాక్టర్ ఒక రోగిని చేర్చుకోవడంపై డేవిడ్‌రాజ్ ఆగ్రహంతో ఊగిపోయాడు. శుక్రవారం ఉదయం ఆస్పత్రికి వచ్చిన ఆయన... ఆర్ఎంవో డాక్టర్ డేవిడ్ సెల్వరాజ్‌తో వాగ్వాదానికి దిగాడు. విచారణ జరిపిస్తానని ఆర్ఎంవో చెప్పడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ రోగి నుంచి సిరంజీలో డేవిడ్‌రాజ్ రక్తం తీసుకున్నాడు. డ్యూటీలో ఉన్న నర్సు ఆక్షేపణ తెలిపినా ఆయన పట్టించుకోలేదు. అదే సమయంలో వార్డుల తనిఖీలో ఉన్న మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్‌పై రక్తంతో ఉన్న సిరంజీతో డేవిడ్‌రాజ్ దాడికి పాల్పడ్డాడు. అదృష్టవశాత్తు సూది దిగలేదు. సిరంజీలో నుంచి రక్తం చింది లక్ష్మీప్రసాద్ చొక్కా, బనియన్‌పై పడింది. ఆ ఘటనతో అక్కడున్న సిబ్బంది నివ్వెరపోయారు. ప్రొద్దుటూరు డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు తమ సిబ్బందితో ఆస్పత్రికి చేరుకుని లక్ష్మీప్రసాద్, డేవిడ్‌రాజ్‌లను వేర్వేరుగా విచారించారు. కాగా ఘటనపై డీసీహెచ్ఎస్ డాక్టర్ జయరాజన్ ఆస్పత్రికి వచ్చి విచారించారు. దాడికి పాల్పడిన డాక్టర్ డేవిడ్‌రాజ్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేయాలని వైద్యాధికారులు భావిస్తున్నారు.

*Printed and Published by **Koganti Venkata Seshagiri Rao** on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107*
Editor : K. Srinivas,** RNI No:3470/1960, **Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.